సమావేశము – III
వాల్యూము – I
నెం. 4

వెల : రూ. 7–00
13 మార్చి, 2015
శుక్రవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం – 22)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు | … | 1 |
| 2. | ప్రత్యేక ప్రస్తావన | … | 17 |
| 3. | 2015–16 సంవత్సరపు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ | … | 18 |


J. 64

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

*****

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము - నాల్గవ రోజు)

## శుక్రవారము, మార్చి 13, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్నోత్తరాల సమయం, ప్రశ్న నెం.21ని తీసుకుందాము.

### రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

ప్రశ్న నెం.365(21). శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరచడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఆ) పాఠశాల విద్యను పంచాయతీరాజ్‌శాఖ నుండి తొలగించి విద్యాశాఖలో కలిపే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

( గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు).

అ) 73వ సవరణ ప్రకారం, 10 అంశాలను గ్రామ పంచాయతీలకు అప్పగించడమయింది, మిగిలినవి పరిశీలనలో వున్నాయి.

ఆ) 73వ సవరణ ప్రాథమిక, మాధ్యమిక విద్య 11వ అనుసూచిలో ఉన్నది. అయినప్పటికీ, ఈ పాఠశాలల పరిపాలక విషయాలు విద్యాశాఖ నియంత్రణలోనే వున్నాయి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి(ఉపాధ్యాయుల నియోజక వర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, ఇది మౌలికమైన అంశం. క్రింది స్థాయిలో 1,20,000 మంది ఉపాధ్యాయులున్నారు. వారిని పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన వారనే నెపంతోటి విద్యాశాఖలో ప్రమోషన్లు ఇవ్వకుండా నానా అవస్థలు పడుతున్న విషయం మంత్రి గారికి తెలుసు. కేవలం ప్రమోషన్లే కాకుండా సదుపాయాల విషయంలో లోకల్ బాడీలో పనిచేస్తున్నారన్న నెపంతో జిల్లా, మండల పరిషత్తు యాజమాన్యంలో పని చేసినప్పటికీ, వారియొక్క appointing authority జిల్లా విద్యాశాఖాధికారికి ఉన్నను కూడా ప్రస్తుతం 2013 నుంచి వారికి రావలసిన half pay leave encashment ఏదైతే ఉన్నదో, దానిని కూడా ఉపసంహరించుకున్నారు. విద్యాశాఖా ఆధీనంలో ఉన్నప్పటికీ కూడా నిధులు విద్యాశాఖ ఇస్తుంది, అపాయింట్‌మెంట్ విద్యాశాఖే చేస్తది, appointing authority and punishment విద్యాశాఖా ఇస్తుంది. కానీ, ఏదైనా సౌకర్యం వచ్చే వరకు మాత్రం లోకల్‌బాడీ ఉపాధ్యాయులనే నెపం ఉండడం వల్ల ఉపాధ్యాయులంతా ఆగమైపోతున్నారు. సమాధానం, సమాధానం కొరకు రావచ్చు, కానీ క్రింది లెవల్‌లో ఉపాధ్యాయులకు రావాల్సిన సదుపాయాల విషయంలో గానీ, ప్రమోషన్ల విషయంలో గానీ ఇటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి మరియు విద్యాశాఖా మంత్రి సమన్వయంతో ఈ సమస్యను పరిష్కారం చేసే విధంగా చొరవ తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అసలు జిల్లా, మండల పరిషత్ యాజమాన్యంలోని ఉపాధ్యాయులు విద్యాశాఖా పరిధిలోకి వస్తరా? లేకపోతే పంచాయతీరాజ్ శాఖ పరిధిలోకి వస్తరా? సదుపాయాల విషయంలో లోకల్ బాడీ టీచర్లు అనే నెపంతోని విద్యాశాఖ నుండి మాకు వచ్చే సదుపాయాలను తగ్గిస్తున్న మాట వాస్తవమా? కాదా?

శ్రీ కె. తారక రామారావు : (పంచాయతీ రాజ్‌శాఖా మాత్యులు) అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలో ఖచ్చితంగా కొంత వాస్తవం ఉంది. కాకపోతే, 73, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీ

రాజ్ వ్యవస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలోపేతం చేసే క్రమంలో 29 అంశాలకు సంబంధించిన అధికారాలను functional responsibility పంచాయతీలకు దఖలు పరిచే దిశగా ఆలోచన చేయడం జరిగింది. మన రాష్ట్రంలో 10 అంశాలను viz., agriculture and agriculture extension activity, animal husbandry, dairy and poultry, fisheries, rural development, drinking water and sanitation, primary and secondary education, health sanitation, public health care centers, dispensaries, social welfare, BC welfare, women and child development. ఈ పది అంశాలను ఇప్పటికే పంచాయతీలకు అధికారాలను కట్టబెడుతూ functional responsibilities పంచాయతీరాజ్ institutionsకి అప్పచెబుతూ, Administrative responsibility ఏదైతే ఉన్నదో విద్యా మరియు ఇతర సంబంధిత శాఖలకు అప్పజెబుతూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన సుమారు లక్షా ఇరవై వేల మంది ఉపాధ్యాయులు ఎవరైతే ఉన్నారో వారికి functional responsibilities పంచాయతీ రాజ్ వ్యవస్థ వద్ద ఉండడం వల్ల ఇబ్బంది కలుగుతుందని వారు ఏదైతే అంటున్నారో దానిమీద ఇక్కడ ప్రభుత్వం కూడా కొంత delicate balancing Act చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఒకవైపు పంచాయతీరాజ్ చట్టాన్ని గౌరవిస్తూ, పంచాయతీరాజ్ స్ఫూర్తిని గౌరవిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలంటే, గ్రామ సర్పంచ్‌లు గానీ, పంచాయతీరాజ్ వ్యవస్థలేమో 29 అధికారాలు కూడా మాకే బదలాయించండని వారు కోరుతున్నారు. గౌరవ సభ్యులేమో ఇలా అడుగుతున్నారు. అందుకని మా పరిస్థితి ఎటూ కాకుండా పోతున్నది. ఏకీకృతంగా మొత్తం విద్యా శాఖకే అప్పజెప్పినట్లయితే, మిగతా ఉపాధ్యాయులకు ఏదైతే వెసులుబాటు ఉన్నదో, ఈ ఉపాధ్యాయులకు కూడా అదే వెసులుబాటు ఉంటుందని వారు అడుగుతున్నారు. కాబట్టి ఇది కొంత delicate balancing Act. వారు టీచర్ ఎమ్మెల్సీగా ఈ ప్రశ్నను వేసినట్లుగా నేను భావిస్తున్నాను. ఏవైనా నిర్దిష్టమైన, అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలు ఏమైనా ఉంటే గౌరవ ఉప ముఖ్యమంత్రి గారితో నేను ఒకసమావేశం ఏర్పాటు చేసుకొని తప్పకుండా ఆ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. కాకపోతే గౌరవ సభ్యులను నేను అర్థం చేసుకోమని కోరేదేమంటే పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కూడా ప్రభుత్వం కొన్ని ఆలోచనలు చేస్తున్నది. అందులో ఉదాహరణకు కేరళ రాష్ట్రంలో ఉన్నటువంటి కార్యక్రమాలు తీసుకున్నట్లయితే మొత్తంగా అక్కడ ఉన్నటువంటి కార్యక్రమాలను నేరుగా గ్రామ పంచాయితీకే జవాబుదారి చేసి, పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీ ఆధీనంలోనే ఉపాధ్యాయుల వ్యవస్థ ఉన్నది.

మన రాష్ట్రంలో ఆ మాదిరిగా కాకుండా functional responsibilities వరకు గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థకు అప్పజెబుతూ, administrative responsibility వరకు మాత్రం సంబంధిత లైన్ డిపార్టుమెంటుకే అప్పజెప్పాం. నిర్దిష్టమైన, అపరిష్కృతంగా, దీర్ఘకాలికంగా ఉన్నటువంటి సమస్యలేవైనా పరిష్కరించకుండా ఉంటే తప్పకుండా నేను, గౌరవ సభ్యులు కలిసి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారితో కూర్చోని సమస్యలు పరిష్కారం చేస్తామని హామి ఇస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: (పట్టభద్రుల నియోజక వర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా, ఉపాధ్యాయుల విషయాన్ని గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు లేవనెత్తడం జరిగింది. కానీ, మొదటి ప్రశ్నకు సమాధానంగా Constitutional amendment 73 and 74 spirt ఏదైతే ఉందో, దానిని ఏ విజయవంతమైన ప్రభుత్వం కూడా దానిని implement చేయలేదు. మన దగ్గరున్నటువంటి పంచాయతీరాజ్ వ్యవస్థను బలహీన పరచడానికే ఆ విధానాలు తోడ్పడ్డాయి తప్ప, ఆ 29 అధికారాలను బదలాయించడానికి ఎప్పుడు కూడా చర్యలు తీసుకోలేదు. మన తెలంగాణ మనకు వచ్చింది. మన స్థానిక సంస్థలు బలపడితేనే వ్యవస్థ బలపడుతుందనే విషయం మనందరికి తెలుసు. కాబట్టి మంత్రి గారి ద్వారా నేను తెలుసుకోదలచుకున్నది ఏమంటే, 29 powers అనేటువంటి వాటిని delegate చేస్తారా? DRDA వ్యవస్థలో, DRDA Project అధికారులను మరియు ఇతర అధికారులను ఎవరినీ చూసినా అందరూ కూడా barrowed. ఎక్కడనుండో తీసుకువచ్చి ఇక్కడ పెట్టడం, వారిద్వారా రక, రకాల ప్రాజెక్టులను కొనసాగించే పరిస్థితి గతంలో కొనసాగింది. అసలు ఆ DRDAను రద్దు చేసే దిశగా, ఆ project activity మొత్తాన్ని స్థానిక సంస్థలకు బదలాయించే దిశగా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, 1998 నుండి ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఆ రోజు ఉండేటువంటి మంత్రివర్యులు వారు స్వయంగా ఇది dual policyగా ఉన్నది. ఇటు విద్యాశాఖ పరిశీలన జరగడం లేదు, అటు పంచాయతీ రాజ్ శాఖ పరిశీలన జరగడం లేదని, మొత్తానికి మొత్తం విద్యా శాఖకు అప్పగించినటువంటి ఉత్తర్వులున్నాయి. కాబట్టి ఆమేరకే జిల్లా,

మండల పరిషత్తు పాఠశాలలు గాని, ఉపాధ్యాయుల యొక్క సర్వీసు నిబంధనలు గానీ, వారికి రావాల్సినటువంటి సదుపాయాలు గానీ వారికి రావాల్సినటువంటి జీతభత్యాలు గాని విద్యాశాఖ పద్దునుండే చెల్లించబడుతున్నాయి. కానీ, తీరా మాకు మొన్న వచ్చిన అనుమానం ఏమంటే, 2013వ సంవత్సరంలో మాకు రావాల్సినటువంటి Half pay leave encashment ఏదైతే ఉన్నదో దానిని నీవు జిల్లా, మండల పరిషత్తులో పని చేస్తున్నావు కాబట్టి నీకు చెల్లదనే క్లారిఫికేషన్ విద్యాశాఖాధికారులు ఇచ్చారు. వారు వహాతో పని చేయించుకుంటారు, జీతభత్యాలు ఇస్తరు, జిల్లా విద్యాశాఖాధికారే మామీద పర్యవేక్షిస్తారు అంటారు. మాకు punishmen ఇవ్వాలంటే జిల్లా విద్యాధికారే ఇవ్వాలి. జీతమివ్వాలంటే డిఈఓనే ఇవ్వాలి, ఇంక్రిమెంట్ ఇవ్వాలంటే డిఈఓనే ఇవ్వాలి. కానీ, సదుపాయానికి వచ్చే వరకు మాత్రం నీవు జిల్లా, మండల పరిషత్తులో పనిచేస్తున్నావు కాబట్టి you are not eligible అనేది ఎంతవరకు ఔచిత్యం అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

73, 74 amendment ప్రకారంగానే రాజ్యాంగంలో పొందుపరచినట్లుగానే విద్యను స్థానిక సంస్థలకు అప్పజెప్పాలనే విషయాన్ని చెబుతూ వచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఏమన్నదంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యునిఫైడ్ సర్వీస్ రూల్స్ జారీ చేసింది కాబట్టి, మీరు విద్యాశాఖ పరిధిలోకి తీసుకువస్తరా? లేకపోతే స్థానిక సంస్థలకు అప్పజెబుతారా? అనేది స్పష్టంగా తెలియజేయాలనే క్లారిఫికేషన్ అడగడం జరిగింది. ఇంతవరకు దానిమీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్లారిఫికేషన్ ఇవ్వడం లేదు. ప్రస్తుత ప్రభుత్వమైతే దానిగురించి ఇంతవరకు ఆలోచించినటువంటి దాఖలాలు కనిపీయడం లేదు. మేము ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలము కాబట్టి, పాఠశాలలకు వెళితే అటు పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులమా? ఇటు విద్యా శాఖ ఉపాధ్యాయులమా? మేము అటుకాకుండా, ఇటు కాకుండా ఉన్నామని మమ్మల్ని నిలదీస్తున్నారు. గౌరవ మంత్రివర్యులు ఈ సమస్యమీద గౌరవ ఉప ముఖ్యమంత్రి గారితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామనే మాట చెప్పినందుకు చాలా సంతోషిస్తున్నాను. త్వరలోనే ఆ సమావేశం ఏర్పాటు చేసి దానిమీద వివరణ ఉత్తర్వులు వచ్చేవిధంగా చర్యలు చేపడుతారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు (పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు): అధ్యక్షా, పెద్దలు శ్రీ కె.దిలీప్ కుమార్ గారు అడిగిన దానికి 29 అధికారాల బదలాయింపు గురించి ఏదైతే రాజ్యాంగ సవరణ జరిగిందో, దేశంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే 29కి, 29 అధికారాలు బదలాయించిన విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు లేవనెత్తిన అంశానికి కూడా వారు వేసినటువంటి మొదటి, రెండవ ప్రశ్నలకు మధ్య చాలా వైరుధ్యం ఉంది. మొదటి ప్రశ్నలో పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యల గురించి అడిగారు. పంచాయతీరాజ్ వ్యవస్థలను బలోపేతం చేయాలంటే ఈ అధికారాల బదలాయింపు చేయాలి. రెండవ ప్రశ్నలో ఉపాధ్యాయులందరినీ తొలగించి విద్యా శాఖలో కలుపుతారా? అని వారే అడుగుతున్నారు. మొదటి ప్రశ్నకు, రెండవ ప్రశ్నకున్న వైరుధ్యమే ఈరోజు ప్రభుత్వం ఒక నిర్ణయం ఇతమిద్ధంగా తీసుకొని వెనువెంటనే ముందుకు దూసుకుపోలేకపోవడానికి కారణం. మాకు పంచాయతీ రాజ్ వ్యవస్థ నుండి మాకున్న డిమాండు ఏమంటే, కేరళ మరియు ఇతర రాష్ట్రాల తరహాలో మనం కూడా ఈ 29 అధికారాలను సంపూర్ణంగా పంచాయితీలకే బదలాయించాలి, ధఖలు చేయాలని మనమీద ఒత్తిడి ఉన్నది. కానీ, at the same time పంచాయతీలకు ప్రస్తుతమున్నటువంటి ఆర్థిక పరిపుష్టి, వారివద్ద ఉన్నటువంటి ఆదాయ వనరులు చూసినట్లయితే కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడినటువంటి రాష్ట్రం, ఇప్పటికీ కేవలం తొమ్మిది నెలలు గడిచింది. కానీ, ఈ తొమ్మిది మాసాలలోనే ఇప్పటికే రెండు రాష్ట్రాలను పర్యటించి అక్కడున్నటువంటి 73, 74వ రాజ్యాంగ సవరణ మరియు అధికారాల బదలాయింపుకు సంబంధించిన 29 అంశాలను, అక్కడున్నటువంటి చట్టాలు ఏవిధంగా అమలు చేస్తున్నారనే దానిమీద అధ్యయనం చేయడం జరిగింది. వాటిమీద విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఒక కొత్త పంచాయతీ రాజ్ చట్టాన్ని కూడా తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ఆ దిశగా కూడా కొంత బ్యాక్‌గ్రౌండు వర్క్ జరుగుతోంది. నిన్ననే గౌరవ ఎంపిటీసీలు, జెడ్‌పిటీసీలు, ఎంపిపీలు, జెడ్‌పి ఛైయిర్ పర్సన్స్ వారందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి అధికారాలతోపాటుగా బాధ్యతలను బదలాయించడానికి, వారి గౌరవ వేతనం గౌరవంగా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాకపోతే నేను ఇందాక చెప్పినట్లుగా కొంత సమయం మాత్రం మాకు అవసరం ఉంటుంది. ఇది చాలా ముఖ్యమైన విషయం.

రాష్ట్రంలో ఉండేటువంటి 8,685 గ్రామ పంచాయతీలకు సంబంధించినటువంటిది. తొమ్మిది జిల్లాలకు సంబంధించి కాబట్టి ఖచ్చితంగా కొంత సమయం అవసరం. అయితే నేను ఇందాక విజ్ఞప్తి

చేసినట్లుగా ఈ 29 అంశాలలో 10 ముఖ్యమైన అంశాలను మాత్రం పంచాయతీలకు functional responsibilities మాత్రం వారికి కట్టబెట్టడం జరిగింది. అలాగే వారు DRDA గురించి కూడా అడిగారు. ప్రస్తుతం DRDA ని చూసినట్లయితే, ఒక ప్రోగ్రాం క్రింద నడుస్తున్నటువంటి మాట, చాలా కీలకమైన కార్యక్రమాలు కూడా చేస్తున్నటువంటి మాట వాస్తవం. నేను గౌరవ సభ్యులు శ్రీ కె. దిలీప్ కుమార్ గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈమధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలు మనకు కొంత శరాఘాతంగా మారిన మాట వాస్తవం. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ఎన్‌డీఏ ప్రభుత్వంలోని నాలుగు ముఖ్యమైన కార్యక్రమాలను తొలగిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయం మన పాలిట కొంత శరాఘాతంగా కూడా మారింది. అందులో మొట్టమొదటిది BRGF, తెలంగాణాలో మొత్తం తొమ్మిది జిల్లాలు బిఆర్‌జిఫ్ నిధులు వస్తున్నటువంటి జిల్లాలుగా ఉన్నాయి. ఆ తొమ్మిది జిల్లాలకు ఇప్పుడు నిధులు ఆగిపోతాయి. దాంతోపాటుగా PMGSY వంటి కార్యక్రమాలకు కూడా పెద్దమొత్తంలో నిధులను కుదించడం జరిగింది. RGPSA పథకం క్రింద గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు గానీ, గ్రామ పంచాయతీ శిక్షణా సిబ్బంది తరగతులకు గాని, ఈ–పంచాయతీ వ్యవస్థకు గానీ నిధులు వచ్చేవి. అదేవిధంగా RGPSA పథకాన్ని, National Rural Drinking Water Projec పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తొలగించడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకిచ్చే devolution కొంత పెంచినటువంటి మాట వాస్తవం.

ఒకవైపేమో పంచాయతీలు బలోపేతం చేయాలని మనం ఆశిస్తున్నాము. కాబట్టి, మొత్తంగా అర్థం చేసుకొని, అలాగే ఏ రకంగా ముందుకు పోవాలనే దానిమీద కొంత ఇంటర్నల్‌గా ప్రభుత్వంలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది. తప్పకుండా గౌరవ సభ్యులిచ్చే సూచనలు అందులో స్వీకరిస్తాం. గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు లేవనెత్తినటువంటి అంశంలో కొంత ఔచిత్యం ఉంది. కాకపోతే ఇందాక తమరికి విజ్ఞప్తి చేసినట్లుగా జిల్లా, మండల పరిషత్తులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క ప్రత్యేకమైన పరిస్థితులు ఏవైతే ఉన్నాయో, వాటి పరిష్కారానికి మేము సానుకూలంగానే ఉన్నాము. కానీ, మేము ఒక delicate balancing Act చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, పంచాయతీ రాజ్‌లకు ఒకవైపు అధికారాలను కట్టబెడుతూ, ఇంకోవైపు మా ఉపాధ్యాయుల సమస్యలు మరియు అదే సమయంలో ఇతర ఉపాధ్యాయుల సమస్యలతోపాటుగా పరిష్కరించుకోవాల్సిన బాధ్యత కూడా ఉన్నది. నేను తప్పకుండా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి సమయం తీసుకొని ఆ సమయానికి ఇతర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలను ఆహ్వానించి తప్పకుండా వారు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగానే నిర్ణయం తీసుకుంటామని, ఒకవైపు పంచాయతీరాజ్ వ్యవస్థను కూడా బలోపేతం చేసే దిశగా నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్‌ః ప్రశ్న నెం.611 మరియు 603 సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమయింది.

## DISAFFILIATION OF ENGINEERING COLLEGES BY J.N.T.U

LCQ No. 691 Sri Syed Altaf Hyder Razvi, MLC
Sri Syed Aminul Hasan Jafri,MLC

Will the Deputy Chief Minister (Education) be pleased to state:

a. Whether it is a fact that the JNTU, Hyderabad has disaffiliated 174 Engineering Colleges in the State?

b. If so, the list of the Colleges and the reasons for their disaffiliation together with details of Minority-run Colleges?

c. The present strength of students admitted and studying in second, third and fourth year in these colleges?

d. The steps being contemplated to secure the future of these students enrolled in these colleges? Will the Government provide fees reimbursement to these students even though the college managements are being penalized?

## THE HONOURABLE DEPUTY CHIEF MINISTER (EDUCATION)

(SRI KADIYAM SRIHARI)

a) Yes Sir. After inspecting 163 colleges offering 846 UG courses (B.Tech/B.Pharm), JNTU Hyderabad has disaffiliated 814 UG Courses in these Colleges for the first year for the Academic Year 2014-15.

b) Details are appended.

c) The present strength of students admitted in 163 Colleges is as follows:

| Program | IV | III | II |
|---|---|---|---|
| B.Tech | 28246 | 28870 | 26375 |
| B.Pharm | 494 | 508 | 439 |

d) The students of 2nd, 3rd and 4th year in these colleges will be allowed to complete their courses in the same colleges keeping in view the interest of the students.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir it is a very important matter which relates to thousands of students who are studying in various engineering colleges and pharmacy colleges in the State, in these 174 colleges the affiliation has been struck down. But, during the month of May, 2014, the answer is being provided. This is how, it is now.

10.20 ఉ. SRI SYED ALTAF HYDER RAZVI (Assembly Constituency) (contd.): Anyhow, coming back to the subject what has happened in the month of May last year the first inspection was carried out and until August there were no deficiencies pointed out by the JNTU. Neither the College Managements were communicated about this nor were they told that these deficiencies are in deadlines and that these deficiencies should be overcome. Again just one week before the counseling another inspection took place. If the inspection has to be taken up in deficiencies then they must be informed about the deficiencies and they should be immediately complied and compliance report should be filed, but that was not. In spite of AICTE giving all these norms and the criteria, the university has intervened. I do not know for what reason this has happened because these colleges are running for last twenty years. They are not new colleges which have come up recently. For twenty years AICTE is continuously giving them the affiliation. The students who are studying and the major chunk of these colleges are Muslim minority colleges.

So, on one side the Government talks about 12% reservation to the Muslims and also wants to give their rightful share in the education, while on the other side, these things have happened. The managements of Colleges approached the Hon'ble High Court. Then, on the direction of the Hon'ble High Court, 'Fact Finding Committee' was appointed. The said Committee again inspected the colleges during the month of December, 2014. Only few examples I will give you Sir. In Rajendranagar, there is one college where the report has been given. I am reading this out of this report, the complaints which they have given out of the deficiencies which were pointed out. The built up area, the report says is adequate to run the programme. The Principal is qualified and verified by the University, Similarly the teaching staff. Presently 196 staff is there on the rolls 92 Members appointed before 31-03-2014 and 104 staff was appointed after 31-03-2015. Adequate computers are available, adequate labs are available with experiments and library facility is also good. The report of all these things was given by the Facts Finding Committee. In spite of this, the college also remains in the list of 174 colleges which have been de-affiliated.

Sir, I want to know from the Government through you, that you want to maintain the quality of education, we are with you on that. The students should come out with flying colors, they should get a good name for the State but at the same time, the colleges which are running for the last twenty years and they are being recognized, given affiliation from the AICTE which is the competent authority, University simply comes up and de-affiliates 174 colleges. It is not a joke. 52000 students are being suffered because of this. If the fees reimbursement is such a burden on the State, let the Government come out on this, but this is not the way. I request through you to the Government whether the Government is reconsidering the setting up of certain norms where the colleges already complied with all these requirements which are given by the University, those colleges at-least should continue. I want specific assurance and answers from the Government on this particular subject as it is very important.

Lastly, I want to say this, which has recently come in the newspaper.There are three Government J.N.T.U colleges. One is out of that, this information is taken out under RTI. This college intake the students who are studying there, 1104 students and the faculties who are teaching staff over there adjusted four. Isn't it shameful? On the one side the Government asks 60:1 ratio as far as the teaching faculty are concerned. On the other side for 1104 students, only four teaching staff is there, as it is to be same for both the things. The Government has not exempted, if the colleges are there and if the students are there. It is more or less the same thing, if the ratio is not maintained in the Government colleges, is the Government willing to close the Government colleges also.

Sir, this is the information I want to send to you. This should be put on record. I am leaving it to you and at the same time I am requesting the Government to re-look into this and give an assurance to this House that the colleges which are complying with all the requirements with the University prescribing only would be allowed to function and the students that were admitted into it, their future should be secured.

డా.కె. నాగేశ్వర్: (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్ కాలేజీలను శాసన సభా సంఘంగా వెళ్లి, పరిశీలించిన వారిలో నేను కూడా ఉన్నాను. మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రమాణాలు లేవు అన్న ప్రభుత్వ ఆవేదన నూటికి నూరు పాళ్లు నిజం. ఇక్కడ ముస్లిం, క్రిస్టియన్, హిందూతో సంబంధం లేదు. Standards are standards. అందులో uncompromised అయితే సమస్య ఏమిటంటే మీరు ఏ ప్రాతిపదికన disaffiliate చేస్తున్నారు. చెయ్యడం తప్పా, ఒప్పా అని నేను అనడం లేదు. సదుపాయాలు లేని చోట ఖచ్చితంగా చెయ్యాలి. మేము శాసన సభా సంఘంగా వెళ్లినప్పుడు JNTU Vice-Chancellor ని అడిగాం అయ్యా మీ యూనివర్సిటీ ఎన్ని కాలేజీలకు affiliation ఇచ్చింది అని. నాకు గుర్తు వారు 450 కాలేజీలకు affiliation ఇచ్చాము అని చెప్పారు. తప్పు అయినట్లయితే గౌరవ మంత్రిగారు కరెక్ట్ చెయ్యాలి. JNTU హైదరాబాద్‌లో Faculty strength ఎంత, మీరు 450 కాలేజీలు ఏ విధంగా inspection చేసి, పర్మిషన్ ఇస్తారు అని అడిగా. ఆయన మీకు తెలవదా సార్ అని చెప్పాడు. ఇది శ్రీ పాలడుగు వెంకట్రావు గారి శాసన సభా నాయకత్వంలో మేము వెళ్లినప్పుడు ఆ నాటి VC గారు అంగీకరించినటువంటి వాస్తవం. అంటే మీరు ఇప్పటికైనా చెప్పండి, JNTU హైదరాబాద్ ఎన్ని కాలేజీలకు affiliation ఇచ్చింది? affiliation ఇవ్వాలా, వద్దా అని inspection చేసే టీమ్‌లో ఎంతమంది Faculty ఉంటారు? ఒక టీము సంవత్సరంలో ఎన్ని కాలేజీలను ఇన్‌స్పెక్ట్ చెయ్యగలుగుతుంది? ఎందుకంటే వారు JNTU లో పిల్లలకు చదువు కూడా చెప్పాలి. ఆ చదువు మానేసి ఇనస్పెక్షన్ చేస్తూ కూర్చుంటారా? ఆ లెక్కన మీరు ఈ కాలేజీలన్నీ నిజంగానే ఇనస్పెక్షన్ చేసి, affiliation ఇస్తున్నారా, లేక పేపర్ మీద ఇచ్చేస్తున్నారా? వ్యవస్థలో ఇంత లోపము ఉన్నప్పుడు కాలేజీలలో ప్రమాణాలు ఎలా నిలబడతాయి? కాలేజీల ప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లయితే అభినందిస్తాను. కాని, ముందు ఈ సిస్టమ్‌ని సరిచేయకుండా, కొత్తగా కాలేజీలకు affiliation ఇస్తూ పోతుంటే సమస్య పరిష్కారం కాదు. అలాగే ఇష్టానుసరంగా affiliation ఇచ్చినటువంటి అధికారుల పైన ఏమి చర్య తీసుకుంటున్నారు? మీరు కాలేజీలు మూసివేసారు, సంతోషం. కాని మూసివేయడానికి కారణమైన affiliation ఇచ్చిన అధికారులపైన చర్యలు తీసుకున్నారా, లేదా?

శ్రీ టి.భాను ప్రసాదరావు(స్థానిక సంస్థలు–కరీంనగర్): అధ్యక్షా, 174 కాలేజీలకు సంబంధించి inspection చేసారు, దాని మీదరిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకోవడం జరిగింది అన్నారు. అయితే నేను దీనిని పూర్తిగా సమర్థించడం లేదు. ఏవయితే norms ప్రకారం లేవో వాటిపైన చర్యలు తీసుకోవడం అనేది వాస్తవం అయినప్పటికి కూడా, పర్మిషన్ ఇచ్చిన కాలేజీలు 130 ఏవయితే ఉన్నాయో, వాటిలో కూడా దాదాపు 25, 30 కాలేజీలకు ప్రమాణాలు లేవనేది బయట చెప్పుకుంటున్నటువంటి వాస్తవం. కాబట్టి నేను అడిగేది ఏమిటంటే పర్మిషన్లు ఇచ్చిన కాలేజీలను కూడా మరొకసారి ఇనస్పెక్షన్ చేసి, అక్కడ కూడా నిర్ణీత ప్రమాణాలు ఉన్నాయా, లేవా అనేది check చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు(స్థానిక సంస్థలు–హైదరాబాద్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 300 కి పైన ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. Qualaity education పేరు చెప్పి, Management ని వేధించడం ఎంతమాత్రము మంచిది కాదు. దాని వలన 30% Engineering Colleges మూసివేసే పరిస్థితి ఉంది. మన పిల్లలంతా పక్క రాష్ట్రాలకి migrate అయిపోతున్నారు. కొన్ని కాలేజీల పైన క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. ఏ basis పైన వారి మీద criminal cases పెట్టారు? ఒక కాలేజీ నడుస్తున్నప్పుడు, అక్కడక్కడా చిన్నచిన్న తప్పులు ఉండవచ్చు. ఎన్ని కాలేజీల పైన క్రిమినల్ కేసులు పెట్టారు, ఎందుకోసం పెట్టారు అనేది మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే Management Quotaలో పిల్లలు డబ్బులు చెల్లించి, అక్కడ ప్రవేశం పొందారు. ఇప్పుడు వారు చెల్లించిన డబ్బులు ఎవరు ఇస్తారు? ఒకవైపు disaffiliation చేస్తామంటున్నారు. మరొకవైపు వారిని అక్కడే చదువుకోమంటున్నారు. Fees reimbursement ద్వారా వారికి ఆ డబ్బులు ఇస్తారా? ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకుంటుందా? ఈ విషయంలో సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ కాలేజీలలో చదివేవారిలో ఎక్కువ శాతం SC, ST, మైనారిటి పిల్లలు. వారు బయట రాష్ట్రాలకు వెళ్లి, డొనేషన్లు కట్టి, చదివే అవకాశం లేదు. Fees rrimbursement ఇవ్వలేక, కాలేజీలు మూసివేయడం వల్ల, నూటికి తొంభై శాతం పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడిప్పుడే ఫారిన్ కంట్రీస్‌కి ఈ బడుగు, బలహీన వర్గాల పిల్లలు వెళ్లేటప్పుడే ఈ రకమైన దెబ్బ పడడం దురదృష్టం. ఈ విషయాన్ని మరల పరిశీలించమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సమాధానములు

శ్రీ కడియం శ్రీహరి(ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ) : అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలు, ప్రత్యేకించి Professional Colleges లో ఉన్న విద్యా ప్రమాణాలు పెంచాలనే ఒక ఆలోచనతోనే, 2014లో కాలేజీలను inspection చేసారు. ఆ కాలేజీలను తనిఖీ చేయడానికి 5 components ని criteriaగా తీసుకుని, ఈ ఐదు componentsని ఆ కాలేజీలు fulfill చేసినాయా, లేదా తెలుసుకోడానికి ఒక Two-Member Committee ప్రతి కాలేజీకి వెళ్లి, పరిశీలించడం జరిగింది. ఆ ఐదు componengts ఏమిటంటే, 1) Faculty available ఉందా లేదా, 2) Lab equipment, Lab facilities ఉన్నాయా లేదా, 3) built up area క్లాసెస్‌కి అనుగుణంగా ఉందా, లేదా, 4) Books and journals ఇంజనీరింగ్ విద్యార్థులకి అనువుగా ఉన్నాయా, లేవా, 5) ఆ కాలేజీలో విద్యార్థుల సంఖ్యకి అనువుగా కంప్యూటర్ లాబ్స్, కంప్యూటర్స్ ఉన్నాయా, లేవా? ఈ ఐదు componentsని criteria తీసుకుని, ఇద్దరు సభ్యుల కమిటి అన్ని కాలేజీలకు వెళ్లి, తనిఖీ చేయడం జరిగింది. మరల ఈ verification మీద అభ్యంతరాలు రావడంతో, secone round of inspection June, 2014 లో చేసిన తరువాత, JNTU వారు ఈ ఐదు guidelinesని గాని, criteriaలను గాని, ఏ కాలేజీలు పాటించలేదో, 20142015 అకడమిక్ సంవత్సరానికి సంబంధించి వీరికి కౌన్సిలింగ్‌కి అనుమతి ఇవ్వలేదు. వీటిని కౌన్సిలింగ్‌కి తీసుకోవద్దని కౌన్సిలింగ్ అధికారులకి లిస్టు పంపడం జరిగింది. ఇది జరిగిన తరువాత, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల వాళ్లు JNTU తీసుకున్న నిర్ణయంతో విభేదిస్తూ, సుప్రీం కోర్టుకి వెళ్లడం జరిగింది. సుప్రీం కోర్టు తన ఫైనల్ ఆర్డర్‌లో ఒక మాట చెప్పారు. మీరు వీరికి తాత్కాలికంగా పిల్లలను అడ్మిట్ చేసుకునే అవకాశం కల్పించండి. కల్పిస్తూ, ఒక Three-Men Committeeని constitute చెయ్యమని ఆదేశించారు. దీనిలో ఒక మెంబర్ JNTU నుండి, ఒక మెంబర్ AICT నుండి, ఒక మెంబర్ IIT నుండి, ఇలా ముగ్గురు సభ్యులతో కూడిన ఈ కమిటి మరల అన్ని కాలేజీలు తిరిగి, third round of inspection చేయమని చెప్పడం జరిగింది. ఈ 163 కాలేజీలకు third round of inspection is pending అని చెప్పి, అడ్మిషన్స్ ఇస్తున్నామో, this is at the risk of students అని చెప్పి, ఆ పిల్లలు కట్టే ఫీజును కూడా సెపరేట్‌గా బ్యాంకు ఖాతాలో జమచేసి ఉంచమన్నారు. ఒకవేళ judgment కనుక వ్యతిరేకంగా వచ్చినట్లయితే అది పిల్లల రిస్కే అవుతుందే తప్ప, ప్రభుత్వానికి సంబంధం లేదని సుప్రీం కోర్టు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం third round of inspection పూర్తయింది. ఆ third round of inspection జరిగిన తరువాత, 163 కాలేజీలలో దాదాపుగా 814 UGC Coursesని disaffiliate చేస్తూ, ఆయా కాలేజీలకు detailed information తో, నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ కాలేజీలు ఎందుకు disaffiliate కాబడ్డాయి, ఎందుకు disaffiliate కాబడ్డాయి అనేది కూడా JNTU Websiteలో ఉంది, ఆయా కాలేజీలకు పంపిన నోటీసులలో కూడా చాలా స్పష్టంగా తెలపడం జరిగింది. ఇంతకుముందు గౌరవ సభ్యులు అడిగారు ఎన్ని మైనారిటి కాలేజీలు disaffiliate చేసారు అని. 163 కాలేజీలలో 814 UGC Coursesని disaffiliate చేస్తే, దాంట్లో 29 మైనారిటి కాలేజీలు కూడా ఉన్నాయి అధ్యక్షా. అంటే ఇదేదో మైనారిటి కాలేజీలను disaffiliate చేయాలనో, ఇంకేదో ఇబ్బంది కలిగించాలనో కాదు. మొదట చెప్పినట్లు ఆ ఐదు criteriaలను ఎవరైతే పాటించలేదో, వారిని మైనారిటీయా, జనరలా అని చూడకుండా, అన్నిటిని disaffiliate చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్‌గారు చెప్పారు క్రిమినల్ కేసులు పెట్టారని. ఎన్ని కాలేజీలపైన పెట్టారు, ఎందు కొరకు పెట్టారని అడిగారు. 16 కాలేజీలపైన క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. అందుకు ప్రధానమైన కారణం ఏమిటంటే వారు total గా JNTUని గాని, ప్రభుత్వాన్ని గాని mislead చేసారు. కోర్టుని కూడా mislead చేసారు. తప్పుడు సమాచారం ఇచ్చారు. ఆ false information base చేసుకుని వారి మీద criminal cases పెట్టడం జరిగింది. ఒక్క Faculty Memberను తొమ్మిది ఇంజనీరింగ్ కాలేజీలలో చూపించారు. అలాగే built up area 50,000sft. ఉంటే, నాలుగు లక్షలుగా చూపించారు. Faculty నలుగురే ఉంటే, నలభైమంది ఉన్నట్లు చూపించారు. విద్యార్థులకు నష్టం జరుగుతున్నదని, ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చారని వారిమీద criminal cases పెట్టడం జరిగింది. అయితే ఈ 123 కాలేజీలలో 814 UGC Coursesని disaffiliate చేసిన తరువాత, వీళ్లందరూ మరల హైకోర్టుకి వెళ్లారు. వీరు ఏమని అడిగారంటే JNTU ఏవైతే 125 కాలేజీలకు affiliation ఇచ్చిందో ఆ కాలేజీలు కూడా సక్రమంగా లేవు, అక్కడ కూడా వసతులు లేవు, వాటిని కూడా inspection చెయ్యాలి అని కోరారు. అప్పుడు High Court ఒక direction ఇచ్చింది. ఆ 163 కాలేజీలను కూడా inspection చెయ్యమన్నారు. వాటిని కూడా మేము inspection చేయడం జరిగింది. ఆ రిపోర్టులని తయారు చేస్తున్నాం. అవి తయారైన

తరువాత, వాటిలో కూడా ప్రమాణాలు లేని చోట్ల JNTU ద్వారా చర్య తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను అధ్యక్షా.

ప్రధానంగా గౌరవ సభ్యులు డా.కె. నాగేశ్వర్ గారు ఒక ప్రశ్న అడిగారు. ఎన్ని కాలేజీలకు affiliation ఇచ్చింది అని. ఇప్పటివరకు 288 ప్రైవేట్ కాలేజీలకు JNTU affiliation ఇచ్చారు అధ్యక్షా. ఇవికాక, యూనివర్సిటి క్రింద ఒక 16 కాలేజీలు ఉన్నాయి. ఈ 288 కాలేజీలలో, 163 కాలేజీలలో 814 UGC Courses first year మాత్రమే disaffiliate చేసాము. Second, third and fourth year students as it isగా కంటిన్యూ అవుతున్నారు. ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెండు, మూడు, నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఆయా కాలేజీలలోనే చదువు పూర్తి చేయడానికి అనుమతించాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏ కాలేజీలైతే disaffiliate అయినాయో, అది కేవలం మొదటి సంవత్సరానికే పరిమితం చేసి, రెండు, మూడు, నాలుగు సంవత్సరాల విద్యార్థులు ఆ కాలేజీలలోనే continue అయ్యే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. JNTU పరీక్ష నిర్వహించే విధంగా, JNTUనే evaluation చేసే విధంగా ప్రభుత్వ పరంగా వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందులో fee reimbursement ద్వారా ప్రభుత్వం పైన భారం పడుతుందని, దానిని తగ్గించుకోడానికి చేస్తున్నారని, గౌరవ సభ్యులు చెప్పడం సరికాదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు పేద పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని. ఆ దిశగా మేము ముందడుగు వేస్తున్నాం. పేద విద్యార్థులకి ఎక్కడా కూడా అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఈ రోజు మనకు మూడు లక్షల పైచిలుకు ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. అందులో దాదాపు ఎనభై వేల సీట్లు భర్తీ కాకుండా మిగిలిఉన్నాయి.

**10.40 ఉ.**

جناب کڈیم سری ہری (Sri Kadiyam Srihari): آپ نے اردو میں سوال کیا، انگریزی میں مجھے clarity نہیں مل رہی ہے۔ آپ نے اردو میں سوال کیا، میں آپ کو انگریزی میں جواب دیتا ہوں۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): میں آپ سے یہ پوچھنا چاہ رہا ہوں کہ fees reimbursement اور Post Matric Scholarships جو issue ہے، اس میں 86,000 طلبہ ہیں، اس میں Convenor Quota کے 50,000-60,000 طلبہ ہوں گے۔ تو میں specific assurance منسٹر صاحب سے چاہتا ہوں کہ ان کا اسکالرشپس اور fees reimbursement اب ان کا renewal, second year, third year and fourth year جتنے بھی طلبہ ہیں، آپ ان کا renewal کیجئے، ان کو suffer ہونے نہ دیجئے۔ یہ اچھی بات ہے کہ آپ assurance دے رہے ہیں کہ second, third and fourth year in these colleges would be allowed to be completed. The courses in the same colleges in the interest of the students, تو یہ جو ہے یہ اچھی بات ہے، میں آپ سے assurance چاہ رہا ہوں۔

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! اگر مجھے پہلے معلوم ہوتا تو میں بھی صاحب سے اردو ہی میں سوال کرتا تھا۔ مجھے تلگو میں جواب مل رہا ہے۔ Anyway, صاحب، میں سپریم کورٹ کے آرڈر پر third inspection کی جو بات کی جا رہی ہے، اس میں سے میں نے پڑھا۔ اس فہرست میں جو کالجس ہیں، ان میں سے دو کی رپورٹس میرے پاس ہیں۔ اس میں compliance complete ہے، کوئی بھی deficiency باقی نہیں ہے۔ آپ یہ کالجس کے بارے میں کیا کر رہے ہیں؟ جیسا کہ صاحب نے کہا کہ سپریم کورٹ میں built up area بول رہے ہیں، these are all part of the norms which are to be complied. یعنی کہ sufficient for the approved programme, this is the built up area. Principal appointed as per norms, پرنسپل کے جو ہونے چاہئیں qualifications، Technical Staff, that is also there. یہ بھی جو ہے وہ مکمل ہے اور کہتے ہیں they say, sufficient for approved intake, labs, ok, satisfactory. Sir, all these things, these are complied. Minor deficiency still if the University says, give a deadline. ان کو آپ تھوڑا سا وقت دے دیجئے۔ آپ کو ایک چیز کا وقت دے رہے ہیں، آپ strictly پر کر undertaking لیجئے، اس کے بعد بھی اگر نہ ہو تو آپ de-affiliate کر دیں گے۔ یہ ایک چیز ہے صاحب۔ دوسری چیز میں آپ کو RTI سے information کی کاپی کر رہا ہوں۔ اس کالج میں پرنسپل ہے، in the College in Mandani, اس کے norms کے حساب سے the Principal should be from Engineering background لیکن یہاں پر جو پرنسپل ہے this is from the website of this College itself. He is from the Chemistry background, M.Sc. (Chemistry), Ph.D. (Chemistry), so this is the qualification. When the Government itself is not following norms, آپ کیا strictly عمل کر رہے ہیں صاحب، at least give some little concessions to the Colleges which are running for the last 20 years. اس کے بعد بھی یہ رپورٹس ہیں جو file ہوئے ہیں۔ The Fact Finding Committee consisted of one person, one gentleman, that Committee Member is from IIT, and another is from Government Polytechnic, یہ کوئی کالجس والے اپنے inspections نہیں کر رہے ہیں صاحب۔ This is being carried out by the University people as prescribed by the Supreme Court of India, تو اس کو بھی اگر ہم تھوڑا respect دے کر کریں گے---

These are all the part of norms to be complied. But, I request the Government through you, Sir, that let them take their own time, either it is one month or more, but please ensure that necessary technical staff should be appointed and all the required infrastructural facilities are provided. I have obtained a lot more information from the competent authorities through Right To Information Act. At least the Government should give some concession to these colleges which are running for the last twenty years or more. As directed by the Supreme Court of India, the Fact Finding Committee consisting of intellectuals, experts and eminent personalities from the relevant fields. Though certain colleges were initially approved by the AICTU with certain intake and even those colleges are now being denied permissions to run their colleges which

act of the Government is unwarranted and it is nothing but causing loss of academic years to the students who are pursuing the higher studies with different branches, but also causing serious disappointment to the management besides throwing them into financial problems. As observed by the Government, suppose if those colleges which are lacking the required infrastructural facilities as prescribed by the AICTE, come forward to provide all such facilities within a given period of time, they should be allowed to run their colleges and they should be permitted to take admission from the students. Therefore, I request the Government to kindly give reply.

AICTE کو آپ completely write off کیوں کر رہے ہیں؟ میری صاحب سے یہی گزارش ہے کہ جن کالجس کی compliance report آچکی ہے وہ لوگ deficiency کو fulfill کرچکے ہیں، ان کالجس کو intake کا permission دیا جانا چاہئے۔ I want a specific reply from the Government. Thank you.

Sri K. SRIHARI: Sir, the first inspection was held in May, 2014. The Second inspection was carried ou in July, 2014. అధ్యక్షా, దీంట్లో ప్రధానంగా మూడో ఇన్స్‌పెక్షన్‌లో బిట్స్(పిలాని), ఐఐటి, జెయన్‌టియు లకు చెందిన ఎక్స్‌పర్ట్స్‌ని పంపించాం. వాళు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఈ చర్య తీసుకోవడం జరిగింది. దీంట్లో ఏరకమైన పక్షపాతానికి అవకాశం లేదు. దానికి నేనొక ఉదాహరణ చెబుతాను. మా మంత్రివర్గ సహచరుడైన మహేందర్ రెడ్డి గారు వాళ్ల ట్రస్టు తరపున he is also running Engineering Colleges. వారికి చెందిన మూడు కాలేజీలు కూడా ఈ 163 కాలేజీల లిస్టులో ఉన్నాయి. టిఆర్‌యస్ పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేల కాలేజీలు కూడా disaffiliate అయిన కాలేజీల లిస్టులో ఉన్నాయి. ఎవరైతే గైడ్‌లైన్స్ fulfil చేయలేదో, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా , నాణ్యతా ప్రమాణాలు మాత్రమే దృష్టిలో పెట్టుకుని, అటువంటి కాలేజీలను disaffiliate చేయడం జరిగింది.

ప్రధానంగా గౌరవ సభ్యులు ఒక pertinent issueని రెయిజ్ చేశారు. రెండో సంవత్సరంలో disaffiliate కాబడిన కాలేజీలలో ఉన్న రెండో సంవత్సరం, మూడో సంవత్సరం, నాలుగో సంవత్సరం విద్యార్థులకు whether you are going to extend fees reimbursement అని స్పెసిఫిక్‌గా అడిగారు. The Government is sympathetic in their వాళ్లకు కూడా ఫీజు రీయింబర్స్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది unitl they complete their course. We have paid all the arrears also.

آپ کا جو information ہے، وہ مجھے دیجئے، I will definitely look into it. Thank you.

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులందరికీ ఒకసూచన. మంత్రిగారు ఇచ్చిన సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోతే మరొక ఫార్మ్‌లో వస్తే దాన్ని టేకప్ చేద్దాం . వేరే ప్రశ్నలున్నాయి కాబట్టి గౌరవ సభ్యులందరూ సభా సాంప్రదాయాలను పాటించి ఛైర్‌తో సహకరించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): شکریہ چیرمین صاحب! آپ کے ذریعہ میں منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ 163 کالج کے طلبہ ہو رہے ہیں Engineering کے 83,491 اور B.Pharmacy کے 1,431 طلبہ second, third and fourth year کا کر رہے ہیں، یعنی تقریباً 90,000 طلبہ کی زندگی کا سوال ہے اس کو منسٹر صاحب نے کہا کہ fees reimbursement کریں گے۔ بہت اچھی بات ہے۔ لیکن یہ کالج والوں کا recognition نے کے بعد مجھے کیا ضرورت ہے وہ کالج بند کر دیا اس کے اسٹاف کو نکال دیا ان بچوں کے اسٹاف کو کون فراہم کرے گا؟ کیا guarantee ہے Second, third and fourth year کے بچے لگانے کے لئے، کیونکہ پہلے سال کا داخلہ نہیں ہوا اس کے بعد بھی داخلہ نہیں ہوگا تو یہ تین سال بغیر آمدنی کے کیوں چلایا جائے گا؟ اسٹاف پورا نکل جائے گا اس کی ذمہ داری کون لیں گے؟

శ్రీ యం.రంగారెడ్డి: ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వవలసి వస్తుందని ఈవిధంగా చేస్తున్నారు. సార్, వేరే పార్టీకి చెందిన సభ్యుని బంధువులలో ఒక తండ్రి చనిపోతే ఆ పిల్లవానికి ఫ్రీగా సీటు ఇచ్చాం సార్ గతంలో. ఉన్న కాలేజీలలో చదువుతున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంటు చేయమని చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ – ఇన్స్‌పెక్షన్ రిపోర్టులను సభలో పెడతారా? అనే ప్రశ్న అడిగారు. ఏ కాలేజీకి సంబంధించిన సమాచారాన్ని దాచుకోవలసిన అవసరం మా ప్రభుత్వానికి లేదు. Disaffiliate అయిన 163 కాలేజీల సమాచారం, అదే విధంగా అఫిలియేషన్‌తో నడుస్తున్న 125 కాలేజీల సమాచారం మొత్తం 288 కాలేజీల సమాచారం జెయన్‌టియు పోర్టల్‌లో ఆన్‌లైనులో దొరుకుతుంది. మీరు వెరిఫై చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

ఆన్‌లైన్‌లో పెట్టడానికి, సభలో పెట్టడానికి తేడా ఏమీ లేదు, మీకేమి అభ్యంతరం?

శ్రీ డి. శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇది చాలా కీలకమైన అంశం. మీరు ఇష్యూని అర్థం చేసుకుని చాలా సమయం ఇచ్చారు. టిఆర్‌యస్ పార్టీ వాళ్లకి చెందిన కాలేజీలకు

సంబంధించి గతంలో మేము చేసిన మంచి పని గురించి మా డెప్యూటీ లీడర్ చెప్పారు. మీరు వెరిఫై చేశారు, ఎంక్వైరీ చేశారు, దాంట్లో ఏమో జరిగిందని మేము ఏమీ అనడం లేదు. అటువైపు, ఇటువైపున్న సభ్యులందరి ఆందోళన ఏమంటే – ఇది న్యాయంగా జరిగిందా లేదా? అని. ఇది విద్యార్థులకు సంబంధించిన విషయం. వాళ్లు కాలేజీలే మూసేసుకుంటే ఇక పిల్లలు ఎక్కడికి పోవాలని షబ్బీర్ అలీ గారు అడిగారు. వీటన్నింటికి బదులు మీరు ఒక హౌస్ కమిటీని వేయండి, మీరు కౌన్సిల్‌లోనే వేస్తారా, లేక జాయింట్‌గా వేస్తారో వేయండి. ఈ మొత్తం వ్యవహారాన్ని స్టడీ చేయడానికి హౌస్ కమిటీ వేస్తే అప్పుడు మనం ఓపెన్‌గా ప్రజల ముందుకి పోగలుగుతాం. It is in the interest of everybody. ఇది అన్ని రాజకీయ పార్టీల ఇంట్రెస్టులో ఉంది. డెప్యూటీ సియం గారి రిక్వెస్ట్ చేసేదేమంటే – ఒక హౌస్ కమిటీని వేయండి, వాళ్లంతా ఓపెన్‌గా స్టడీ చేసిన తర్వాత పేరెంట్స్ వచ్చి రెప్రజెంటేషన్ చేసుకోవాలంటే చేసుకుంటారు. ఆ తర్వాత క్లారిటీతో అన్ని విషయాలు ముందుకు వస్తాయి.

మిస్టర్ ఛైర్మన్‌: గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే – 45 నిముషాల సమయం ఒక్క ప్రశ్నకే పోయింది. ఇంకా మంత్రిగారి సమాధానంతో సంతృప్తి చెందనట్లయితే మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే దాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేద్దాం. అప్పుడు మీరంతా కూర్చొని ఏమి చేయాలో నిర్ణయం తీసుకోండి. మిగతా సభ్యుల ప్రశ్నలున్నాయి, వాటికోసం వాళ్లంతా ఎదురు చూస్తున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్‌: ఇప్పుడు సారాంశమంతా అర్థమైంది కాబట్టి నేను ఏమంటున్నానంటే – ఒక హౌస్ కమిటీ వేస్తే వాళ్లు స్టడీ చేస్తారు, సమాచారం ఇస్తారు, అందులో తప్పేమి ఉంది?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ప్రభుత్వం ఏ సమాచారాన్ని దాచుకోవడానికి సిద్ధంగా లేదు, దాచుకోవలసిన అవసరం మాకు లేదు. ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్లు పారదర్శకంగా ఉన్నాయి. మొత్తం 288 కాలేజీలకు సంబంధించిన సమాచారమంతా కూడా ఆన్‌లైనులో పెడతాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు చూసుకునే వీలుని కల్పిస్తాం. మీరు ఆన్‌లైనులో చూసిన తర్వాత మేము తీసుకున్న నిర్ణయాలలో ఏవైనా తప్పునిపిస్తే మళ్లీ మీరు మండలికి రండి, ఛైర్మన్ గారితో సమయం తీసుకోండి. తప్పుంటే దానికి తప్పకుండా సమాధానం చెబుతాం, ఎక్కడైనా పొరపాటుంటే దాన్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తాం. దీనికి ఏరకమైన హౌస్ కమిటీ అవసరం లేదని ప్రభుత్వ ఆలోచన .

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్‌: అధ్యక్షా, ఇది టోటల్‌గా పబ్లిక్‌కి, విద్యార్థులకు సంబంధించిన అంశం . గవర్నమెంటు పొరపాటు చేసిందని ఎవ్వరూ అనడం లేదు. ఆన్‌లైన్‌లో సమాచారం చూసుకోమని చెబితే ఎలా? మాకు ఆఫీసర్స్ అందుబాటులో ఉంటారా? వాళ్లు జవాబులు ఇస్తారా? మీరొక హౌస్ కమిటీ వేయండి. కూలంకషంగా చర్చిస్తారు, మీరు చేసింది వాస్తవమైతే గొడవ ఉండదు. విద్యార్థుల భవిష్యత్తుతో మనమెందుకు ఆడుకోవాలి? Let us give an impression to the students that the Government is very clear about it. దానికి ఎందుకు వెనక్కిపోతున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు వచ్చి రెప్రజెంటేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. మీ ఆఫీసర్స్ అందుబాటులో ఉంటారా? ఎవరికి సమాధానం ఇస్తారు? In the larger interests of the students, for the sake of transparency, please agree for a House Committee.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం, ప్రత్యేకించి ముఖ్యమంత్రి గారు – విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవాలని మాకు లేదు, గతంలో ఉన్న పాలకులు, ప్రభుత్వాలకు ఉందేమో గానీ మాకు లేదు. అందుకే ఇష్టారాజ్యంగా, ఇష్టమొచ్చినట్లుగా ఇంజినీరింగు కళాశాలలకు అనుమతులిచ్చారు. ఇంజినీరింగు విద్యని భ్రష్టు పట్టించారు. ఒక్క మాటలో చెప్పాలంటే గత ప్రభుత్వాలు ఇంజినీరింగు విద్యని భ్రష్టు పట్టించాయి. తెలంగాణాలో రిక్రూట్‌మెంటు లేకుండా పోయింది. తెలంగాణాలో రిక్రూట్‌మెంటు చేయడానికి కంపెనీలు ముందుకు రావడం లేదు. ఎందుకంటే ఇంజినీరింగు విద్యలో ప్రమాణాలు పాటించడం లేదని బహుళజాతి కంపెనీలు మన దగ్గరికి రావడం లేదు. అందుకే ఇంజినీరింగు విద్యలో ప్రమాణాలు పెంచాలనే కృత నిశ్చయంతో మేము ఉన్నాం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకుంటున్నాం. ఏ విద్యార్థికి కూడా ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో ఇంత ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నాం.

**11.00 ఉ.**

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ప్రొటెస్ట్ చేసే అవకాశం ఇవ్వండి, అది మా హక్కు.

శ్రీ టి.హరీష్‌రావు(సాగు నీటిపారుదల, శాసనసభ వ్యవహారాలు శాఖా మాత్యులు)ః అధ్యక్షా, ప్రశ్నా సమయంలో గంటసేపు మాట్లాడినా కూడా ఇంకా మాకు క్లారిఫికేషన్ రాలేదంటే, ఎలా మీరు వేరే ఫాంలో రండి. లఘు ప్రశ్న వేయండి.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు వేరే ఫాంలో రండి.

శ్రీ టి.హరీష్ రావు ః ప్రభుత్వం ఎంతసేపైనా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. మీరు ఇంకో ఫొరంలో రండి. ప్రశ్నా సమయం అంటే, మీఒక్క పార్టీదే కాదు, ఇక్కడుండేటువంటి అందరి సభ్యులది. 10 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి, ఇప్పటికే గం.11.00 అయిపోయింది.

మిస్టర్ ఛైర్మన్ః ఇది ప్రశ్నా సమయం, దయచేసి అందరూ కూర్చోండి. మిగతా సభ్యులందరికి కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

శ్రీ టి.హరీష్ రావుః దయచేసి అర్థం చేసుకోండి, ఒక్క ప్రశ్న మీద గంటసేపు చర్చ జరిగింది. మేము చెప్పినట్లే సభ నడవాలి, మేము చెప్పినట్లే మంత్రి గారు సమధానమివ్వాలి. అంటే ఏం సమాధానం చెప్పాలో వారే చెబుతారా అధ్యక్షా. అంటె, ప్రశ్నలు మీవే, సమాధానాలు మీవే. మీరు ఒక్కరు చెప్పినట్లు ఇక్కడ సభ నడుపడానికి మేము సిద్ధంగా లేము.

మిస్టర్ ఛైర్మన్ ః ఎల్ఓపి గారు, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ టి.హరీష్ రావుః మేము సభ నడపాల్సిన అవసరం ఉంది. మిగతా ప్రశ్నలకు కూడా మేము సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది. దయచేసి మీరు కూర్చోని సభ సజావుగా నడవడానికి సహకరించాల్సిందిగా మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ఎల్ఓపి గారిని కూర్చోవలసిందిగాకోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ః మేము ప్రభుత్వం మీద ఎటువంటి aspersions catch చేయలేదు. వీళ్లేదో తప్పుడు పని చేశారని మేము అనలేదు. మీరు విద్యార్థులకు వ్యతిరేకంగా చేస్తున్నారని మేము అనడం లేదు. కొన్ని అపోహలు వచ్చాయి, కొన్ని సమస్యలు వచ్చాయి, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఒక కరెక్ట్ మెసేజ్ పోవడానికి, విద్యార్థులకు ఒక విశ్వాసం కలగడానికి ఒక హౌజ్ కమిటీ వేయమంటే, పాత ప్రభుత్వం అట్ల చేసింది, ఇట్ల చేసింది అంటున్నారు. అసలు మిమ్మల్ని ఎవరైనా అంటె కదా. మీయొక్క నిజాయితీని, మీయొక్క చిత్తశుద్ధిని గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యార్థుల పట్ల చూపిస్తున్న సానుభూతిని తెలపే విధంగా మీకు అవకాశం ఇస్తుంటే, దానిని మీరు వాడుకోమని అంటున్నాను. Because of the indifferent attitude of the Education Minister, Congress party would like to walk out.

(Sri D. Srinivas, M.Ranga Reddy, Sri Mohd Ali Shabbir, Sri Arikela Narsa Reddy(TDP) staged walkout)

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు కూడా ప్రభుత్వ పరంగా పూర్తి సమాచారాన్ని సావధానంగా అందించడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలను పంచాలనే సంకల్పంతోని ఈ ప్రభుత్వం పని చేస్తున్నది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనే inspectionకు సంబంధించిన నిర్ణయం తీసుకొని ఆ inspection reports ఆధారంగానే కొన్ని కళాశాలలను disaffiliate చేయడం జరిగింది. అంతేకానీ, ఎక్కడా కూడా రాజకీయాలను చొప్పించడానికి ప్రయత్నం చేయలేదు, పక్షపాతం కూడా వహించలేదు. ఈరోజు ఏవైతే disaffiliate చేయబడిన కళాశాలల విద్యార్థుల గురించి, వారి భవిష్యత్తు గురించి ప్రశ్నకు కూడా చాలా సావధానంగా సమాధానం చెప్పాం. రెండు, మూడవ, నాలుగవ సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులందరికీ కూడా ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పాం.

( శ్రీ అరికెల నర్సారెడ్డి, శ్రీ పోట్ల నాగేశ్వర రావు, శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు వాకౌట్ చేసిన తరువాత మళ్లీ సభలోకి వచ్చి తమ, తమ సీట్లలో ఆసీనులయ్యారు)

అంటే వారికి కూడా వాకౌట్ చేయడానికి మనసు ఒప్పడం లేదు. ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాధానం సరిపోయింది కాబట్టి, మా ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రమాణాలను మెరుగుపరచడానికే ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడా కూడా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తమరిద్వారా తెలియజేసుకుంటున్నాము.

## ఇసుక అక్రమ త్రవ్వకం

ప్రశ్న నెం.456 (25) సర్వశ్రీ అరికెల నర్సారెడ్డి,
పోట్ల నాగేశ్వర్ రావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రవ్యాప్తంగా వివిధ నదులు, వాగుల క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన ఇసుక తవ్వకం రీచ్‌ల వివరాలేమిటి ;

(ఆ) మంజీర నదీ రీచ్‌ల క్రింద అక్రమ ఇసుక త్రవ్వకాలు చేప డుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

(ఇ) అయితే, అక్రమ ఇసుక త్రవ్వకాన్ని నివారించడానికి తీసు కున్న చర్యలేమిటి ;

(ఈ) ప్రభుత్వం రాష్ట్రంలో ఇసుక త్రవ్వక విధానాన్ని రూపొంది స్తుందా ?

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు))

(అ) గనుల కౌలు మంజూరు చేసినపుడు రాష్ట్రంలో నదులు, వాగుల క్రింద ఎటువంటి రీచ్‌లు లేవు. అయినప్పటికి, ప్రభుత్వం

12-12-2014 తేదీగల, పరిశ్రమలు, - వాణిజ్య శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.38 ద్వారా 2014, కొత్త ఇసుక త్రవ్వకం విధానాన్ని ప్రకటించిన మీదట, కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు, ఖమ్మం, వరంగల్ జిల్లాలలోని జిల్లాస్థాయి ఇసుక కమిటీలు ఇసుక త్రవ్వకం కోసం 35 రీచ్‌లను గుర్తించి, పర్యావరణ ఆమోదం పొందడానికి లోబడి నిర్వహణ కోసం తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థకు మూడు రీచ్‌లకు కేటాయించడం జరిగింది.

(ఆ) అవునండీ.

(ఇ) యంత్ర సామగ్రి, వాహనాలను జప్తు చేయడానికి చర్యను చేపట్టడమే కాకుండా జరిమానాలను విధించడమయింది.

(ఈ) ప్రభుత్వం, 12-12-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య శాఖ జిఓఎంఎస్ నెం.38 ద్వారా 2014 కొత్త ఇసుక త్రవ్వకం విధానాన్ని ప్రకటించి, జారీ చేసింది. రాష్ట్రంలో ఇసుక త్రవ్వకం, క్రమబద్ధీకరణ కోసం 19-02-2015 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.15లో తదుపరి సవరణలుగా 08-01-2015 తేదీగల, వాణిజ్య, పరిశ్రమల శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.3 ద్వారా 2015, తెలంగాణ రాష్ట్ర ఇసుక త్రవ్వకం నియమావళిని (టిఎస్ఎస్ఎంఆర్ 2015)ను తీసుకువచ్చింది.

శ్రీ అరికెల నర్సారెడ్డి (స్థానిక సంస్థలు, నిజామాబాద్) : అధ్యక్షా, మేము వేసినటువంటి ప్రశ్నలకు సరైన సమాధానాలు రాలేదని భావిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ నదులు, వాగుల క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన ఇసుక రీచ్‌ల వివరాలు ఏమిటీ అంటే? వివరాలు లేవని ఇచ్చారు. ఆరోజు కొలు మంజూరు చేసినవి ఉన్నవి కాబట్టి, ఇక్కడ రీచ్‌ల వివరాలు లేవని ఇచ్చారు. రెండవ ప్రశ్నకు సమాధానంగా, వచ్చింది ఇది వాస్తవమే అని చెప్పడం జరిగింది. ఇసుక క్వారీ మీద రూ.400/- టన్ను సప్లై చేస్తామన్నారు. మా ప్రభుత్వం పారదర్శకతతో ఉంటుంది. మీరు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నా ఇసుక మీ ఇంటికి పంపిస్తామని గౌరవ మంత్రి వర్యులు చెప్పడం జరిగింది. సంతోషం, ఎందుకంటే ఎన్నికల ముందుకూడా అదే చెప్పారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే ఇసుక ఇంటకి పంపించకుండా డబ్బులు ఇంటికి పంపించేటువంటి వ్యవస్థ కనిపిస్తోంది. మా నిజామాబాద్ జిల్లాలో రాజకీయ నాయకులమని చెప్పుకోడానికి తలవంచుకోవాల్సి వస్తుంది. ముఖ్యంగా మాదగ్గర మంజీర జీవనది ఉంది. అందులోనుండి రోజుకు వేల లారీలతో లక్షల టన్నుల ఇసుక తీసుకువెలుతున్నారు. పట్టా భూముల మీద అనుమతులు తీసుకుంటున్నారు. పట్టా భూముల మీద నుండి ఒక తట్టెడు మట్టి కూడా తీయడం లేదు. ఆ పట్టా భూములు అలానే ఉంటాయి. మంజీర నది నుండి తీస్తున్నారు. ఇంత పెద్ద వ్యవహారం నడుస్తుంటే ప్రభుత్వానికి కనిపీయడం లేదా? MRO, RDO, SI లు ఏం చేస్తున్నారు. అసలు ఇసుక మాఫియా చేయబట్టి ప్రతి ఒక్కరిని corruptedగా తయారు చేస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం మునిగే రోజు వస్తే, ఇసుకతోనే మునిగి పోయే రోజు వస్తుంది. ప్రజలు అన్నం తింటున్నారా? మన్ను బుక్కుతున్నారా అని అడుగుతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు మంజీర నది నుండి ఇసుక తీయడానికి కారణం ఎవరు? ఎవరిమీద మీరు చర్యలు తీసుకున్నారు? ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నారనేది చెప్పలేక పోతున్నారు. మీరు రూ.400/-లకు సప్లై చేస్తున్నామని అంటున్నారు. నిజంగా ఒకవేళ రూ.400/-లకు గనుక సప్లై చేస్తే, సామాన్యుడు ఇల్లు కట్టుకునే పరిస్థితిలో ఉన్నాడు. కానీ, ఇక్కడ ఇసుక మాఫియాలు తయారుచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈవిషయంలో వీళ్లే కాక, ప్రజలను కూడా అవినీతిపరులను తయారుచేస్తున్నారు. ఓటరు లిస్టు పట్టుకొని ప్రతి ఓటరుకు రూ.200/-, రూ.500/- వసూలు చేసె ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల మొత్తం వ్యవస్థని అవినీతిపరిచే ప్రయత్నం జరుగుతోంది. ఇంతవరకు తప్పులు చేసినటువంటి వ్యక్తులు ఎవరు? వారిమీద చర్యలేమి తీసుకున్నారనేది కూడా వివరాలు తెలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మీరు టెండర్లు పెట్టండి. టెండర్లు పెట్టకుండా పట్టాలమీద సర్టిఫికెట్లు ఇచ్చుకుంటూ ప్రజా ప్రతినిధులు, అధికారులు అవినీతిలో కూరుకుపోయి......

మిస్టర్ ఛైర్మన్ : మీరు ప్రశ్న అడగండి, మీరు ఏమి అడగదలచుకున్నారు. అది అడగండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : మంజీర నదీ నుండి ఇసుక తీసినప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తుంది? కాబట్టి తక్షణమే దానిమీద చర్యలు చేపట్టాలి. మంజీర నదిలో భూగర్భజలాలు పడిపోయాయి. రైతులంతా ఆవేదన చెందుతున్నారు. వార్తా పత్రికల్లో ఇంత పెద్దగా వచ్చినప్పటికీ కూడా, ప్రభుత్వం అరికడుతామని చెప్పినాక కూడా మళ్లీ ఇసుక తీయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందుకని తక్షణమే ఇటువంటి అక్రమ ఇసుక త్రవ్వకాలు ఆపేయాలి. ఈరోజు నిజామాబాద్‌లోనే కాకుండా, ప్రతి జిల్లాలో ఇసుకత్రవ్వకం మీదపెద్దుత్తునమాఫియా జరుగుతోంది. దానిని అరికట్టాలి. రూ.400-లకు టన్ను అంటున్నారు. కానీ దానిని తగ్గించాలి.

లేకుంటే కొన్ని రీచ్‌లను ఫైనల్‌చేసి, వాటిలో అంతా నిఘా పెట్టి మిగతా రీచ్‌లన్ని ఓపెన్‌చేస్తే సామాన్యుడికి ఇసుక వచ్చే అవకాశం ఉంటుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం బార్డర్‌లో ప్రక్క రాష్ట్రం వారు అనుమతి తీసుకొని గుమ్ము కొత్తగూడెం వద్ద ఇటీవల ఇసుక లారీలను పట్టుకోవడం జరిగింది. మన రాష్ట్రం ద్వారా భద్రాచలం నుండి విజయవాడ వెళుతుంటు ఆదాయ మార్గాలకు గండికొడుతున్నారు. యథేచ్ఛగా ఇసుక రవాణ జరుగుతోంది. గోదావరి నదికి గర్భశోకం అని అనేక విషయాలు పత్రికల్లో రావడం జరిగింది. అటువంటివి కొన్ని విషయాలను గౌరవ ముఖ్యమంత్రి మరియు గౌరవ మంత్రి వర్యుల స్థాయికి తీసుకువెళ్లడం జరిగింది. దాంతో ఆ అక్రమ ఇసుక రవాణాలన్ని ఆగిపోయాయి. కానీ, ఇటీవల మళ్లీ అక్రమ రవాణా మొదలయింది. భద్రాచలం ఆర్‌డిఓ మరియు ఎం.ఆర్.ఓ. వాళ్లిద్దరు కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. సారాపాక్ రీచ్ వద్ద పాత కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తు ఇంత రెవెన్యూ నష్టపోతున్నాము. మీరు కలల బడ్జెట్ పెట్టారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్నప్పుడు పట్టుకున్నప్పుడు పెనాల్టి లక్షవరకు పెంచండి. జివో నెం.3 మరియు జివో నెం.15ల కొత్త పాలసీల ప్రకారం ఏమి పెట్టారో చూసి దానిమీద రికవరీ పెద్దఎత్తున చేయాలి. దీనికి ఒక టోల్‌ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేయండి.

అలాగే అక్రమ ఇసుక రవాణా మీద ఒక విజిలెన్స్ కమీషన్ అపాయింట్‌చేయండి. మేము ఎప్పుడంటే అప్పుడు అక్కడకు వెళ్లి పట్టుకునే కార్యక్రమంగా ఉండాలి. విడియో రికార్డులు కూడా తీపించాము. త్వరలో వాటిని కూడా ప్రభుత్వానికి అందజేస్తాము. ఈ అక్రమ ఇసుక రవాణా ప్రభుత్వ రెవెన్యూకి గండికొట్టే కార్యక్రమం. కొందరు దీనిని ఉపాధిహామీ పథకంగా చేసుకుంటున్నట్లు చాలా మంది పేర్లు వినిపించాయి. ఎవరనేది వారి పేర్లను నేను చెప్పదలుచుకోలేదు. ఏదేమైన దీనిమీద ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా సమాధానం రావాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. మీరు కొద్దిగసమయం ఇస్తే, చాలా వివరంగా తెలియజేస్తాను. అట్లనే సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఇది రాజకీయ నాయకులకి ఉపాధి హామీ పథకంగా మారిందని అన్నట్లుగా. అవును వాస్తవమే, గత పదేళ్లుగా రాజకీయ నాయకులకు ఉపాధి హామీ పథకంగా మారిన మాట వాస్తమే. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఇది ఎట్టి పరిస్థితుల్లో జరగదు. అటువంటి దానికి మేము అవకాశం ఇవ్వము.

అలాగే ప్రశ్నకు గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పలేదని గౌరవ సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి గారు అన్నారు. ప్రశ్న ఏదుంటే, సమాధానం అది వస్తుంది. మీ మనసులో వేరే ఉండవచ్చు. ప్రశ్న వేసిన దానిని బట్టే సమాధానం వస్తుంది. ప్రశ్నలో వివిధ నదులు, వాగుల క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన ఇసుక తవ్వకం రీచ్‌ల వివ రాలేమిటి అని అన్నారు. వాస్తవానికి నదుల్లో, వాగుల్లో ఇప్పటివరకు మేము ఇసుక తవ్వకాలు మొదలు పెట్టలేదు. ఎందుకు మొదలు పెట్టలేదంటే, మనకు environmental committee ఒకటి ఉంటుంది. ఎక్కడ చేయాలన్నా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు environmental committee clearance తోనే ఈ నదుల్లో, వాగుల్లో చేయాల్సి ఉంటుంది. మన రాష్ట్రానికి సంబంధించిన environmental clearance విషయాలు ఇంకా కేంద్రం వద్దనే ఉన్నాయి. ఆ అనుమతులు రాగానే నదుల్లో, వాగుల్లో ఇసుక త్రవ్వకాలు ప్రారంభించడం జరుగుతుంది. నిజామాబాద్ జిల్లాలోని పట్టా భూములకు సంబంధించి రెండవ ప్రశ్నలో మంజీర నదీ రీచ్‌ల క్రింద అక్రమ ఇసుక త్రవ్వకాలు చేపడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని అడిగితే, అవునండీ అని చెప్పాము. నదులు, వాగులు వేరు పట్టా భూములు వేరు. మీరన్నట్లుగా పట్టా భూములు విషయానికి వస్తే, నిజామాబాద్ జిల్లాలో మొత్తం 38 పట్టా భూములకు గాను మాకు అప్లికేషన్స్ వచ్చాయి. దానిలో 16 పట్టా భూములకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఆ పట్టా భూముల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని పత్రికల ద్వారా ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు వెంటనే Revenue, Police, Mines శాఖల అధికారులను ఉదయాన్నే పర్యవేక్షణకు పంపించి అక్కడున్నటువంటి 14 ప్రొక్లెయిన్లు, లారీలు, తదితర మెషినరీ అంతా కాడా సీజ్‌చేయడం జరిగింది. దానిలో భాగంగా వాల్టా యాక్టు క్రింద మైనింగ్ శాఖ ద్వారా కూడా ఒక్కొక్కరి మీద కొంత పెనాల్టి విదించడం జరిగింది. అంతే కాకుండా ఆ ఆరు de-casting పట్టా భూములను suspend చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా, ఖమ్మం జిల్లాలో 21 పట్టా భూములుంటే, ఆ 21 పట్టా భూముల మీద చర్యలు తీసుకోని, రూ.4,18,000/- పెనాల్టీలు వేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రం మొత్తం మీద పట్టా భూమికి సంబంధించినవి 664 అప్లికేషన్లు వస్తే, వాటిలో 78 పట్టా భూములకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. కలెక్టర్లు 39కి operational orders ఇవ్వడం జరిగింది. దానిలో 37 రద్దయ్యాయి. రెండు మాత్రమే operation లో ఉన్నాయి. ఆ రెండు కూడా operationalలో లేవు. అవి కూడా

రంగారెడ్డి జిల్లాకు సంబంధించినవే. వీటన్నింటి గమనించిన తరువాత, పట్టా భూముల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని భావించి పట్టా భూముల అనుమతులు కూడా రద్దు చేశాము. ఇక ముందు పట్టా భూములు operation మొత్తం Telangana Mineral Development Corporation వారు మాత్రమే చేయాలని చెప్పి నిర్ణయం తీసుకున్నాము. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఇప్పటిదాక ఇసుక విధానం ఏదైతే ఉందో సమగ్రంగా లేదని, ప్రజలకు ఇబ్బంధికరంగా ఉందని, మీరన్నట్లుగా కొన్ని శాఖలకు కొంతమంది నాయకులకి మారిపోయింది గనుక దీనిలో ఒక ట్రాన్సపరెంట్ విధానం తేవాలని బాగా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**11.20 ఉ.** అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 రోజులకే ఈ ప్రోగ్రాం మొదలుపెట్టడం జరిగింది. తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి శ్రీ లోకేష్‌గారు MD గా అపాయింట్ అయితే, సరిగ్గా 15వ రోజున మేము operations start చేసాం. గౌరవ సభ్యులు శ్రీ నర్సారెడ్డిగారు చెప్పినట్లు ఇప్పటికిప్పుడు మేము మొత్తం చేయగలమని చెప్పడం లేదు. వాస్తవానికి మాకు ఇంకా రెండు,మూడు నెలలు పడుతుంది. మనకు పర్యావరణం వారి అనుమతులు అవసరం లేని చోట్ల, ప్రాజెక్టులలో desalting చేయగలిగిన చోట, అక్కడ మాత్రమే మేము చేయగలుగుతున్నాం. మిగతా 35 చోట్ల మేము పర్యావరణ అనుమతులు కోరడం జరిగింది. ఆ 35 క్వారీలు ఓపెనయితే, నిజంగా ప్రతి ఇంటి ముందుకు ఇసుక మేము పంపిస్తాం. నేను పాలసీ ప్రకటించిన రోజున కూడా స్పష్టంగా చెప్పాను పూర్తి స్థాయిలో అమలు కావాలంటే మూడు నెలల వ్యవధి అవసరం అని.

అధ్యక్షా, మీరు అనుమతిచ్చినట్లయితే ఇక్కడ ఒకరోజు ప్రజంటేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. 'టీ' విరామంలోనో, భోజన సమయంలోనో సమయం కేటాయించినట్లయితే మేము ఎంత పారదర్శకంగా చేసామో, ఎంత సీల్ ప్రూఫ్ గా చేసామో, కాన్ఫరెన్స్ హాల్‌లో నేను, మా ఎం.డి. గారు, సెక్రటరీ గారు వచ్చి ప్రజంటేషన్ ద్వారా వివరిస్తాము. తెలంగాణ ప్రభుత్వం ఎంత కమిటెడ్ గా ఉంది మీకు తెలిస్తే, మీ ద్వారా ప్రజలకు కూడా తెలుస్తుంది. కాబట్టి వర్కింగ్ లంచ్‌లో ఒక రోజు ఆ ప్రోగ్రాం పెట్టుకుందాం. ఇలా అవకాశం మాకు కల్పించవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా. అయితే ఇప్పటి వరకు మేము ఎనిమిది చోట్ల మొదలు పెట్టాం. కరీంనగర్ జిల్లా లో ఖాజీపూర్, కొత్తపల్లి, ఆదిలాబాద్ జిల్లా నీల్వాయి, వరంగల్ జిల్లా ఏటూర్ 1 – 2, ఖమ్మం జిల్లా కిన్నెరసాని, నల్గొండ జిల్లా వంగుర్తి, మహబూబ్ నగర్ జిల్లా సంగం బండ. ఈ ప్రాంతాలలో ఇప్పుడు ఇసుక అందుబాటులో ఉంది. ఎవ్వరైనా online లో ఇసుక బుక్ చేసుకోవచ్చు. e-Seva, Mee-Seva సెంటర్లలో వారు ఇసుక బుక్ చేసుకోవచ్చు. డి.డి. కట్టి, ఇసుక తీసుకుపోవచ్చు. Higher ceiling 400/. ఉదాహరణకు కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో రూ.380/ నిర్ణయించారు. జిల్లా కలెక్టర్లకే ఆ పవర్స్ ఇచ్చాము. ఇసుక క్వాలిటీని బట్టివారు ధర నిర్ణయిస్తారు. ఖాజీపూర్‌లో కూడా రూ.380, అలాగే రేపోమాపో మొదలయ్యే మిడ్ మానేర్‌లో మంచి క్వాలిటి ఉంది కాబట్టి రూ. నాలుగువందలుగా నిర్ణయించే అవకాశం ఉంది. ఎవరైనా ఇసుక కావాలనుకుంటే tsmdc.gov.in ద్వారా direct గా బుక్ చేసుకుంటే, దానిలోనే online booking system ఉంది. Online bankingలో amount book చేస్తే, ఎన్ని టన్నులకి ఎంత ఇసుక బుక్ చేసుకోవచ్చు అనేది స్పష్టంగా ఉంది. వారి వెహికల్ అక్కడికి వెళితే, రశీదు తీసుకుని, లోడ్ చేసి పంపిస్తారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి 45,000 cubic meters అవసరం.

ఈ రోజు మేము సరఫరా చెయ్యగలుగుతున్నది 9000 cubic meters. అంటే కొంత gap ఉన్నది. మొత్తం ఎప్పుడు సరఫరా చేయగలుగుతామంటే మొత్తం 35 రీచెస్‌కి పర్యావరణ అనుమతులు పొందిన తరువాత, ఈ రాష్ట్రానికి అవసరమయ్యే మొత్తం ఇసుకను కూడా మేము అందుబాటులోకి తెస్తాం. 35 రీచెస్ పూర్తయిన తరువాత, Transport Contractors నుండి టెండర్లు పిలిచి, వాటిని ఫైనలైజ్ చేసి, ఒక కిలోమీటరుకి ఇంత అని ధర నిర్ణయించిన తరువాత, మీరు online లో ఇసుక బుక్ చేస్తే, మన ఇంటి ముందు ఇసుక లారీ వచ్చి ఆగేటటువంటి పరిస్థితిని అతికొద్ది రోజులలోనే తీసుకువస్తాము. అయితే ఇందాక నేను చెప్పినట్లు ఇంతకాలం ఈ రాష్ట్రానికి ఇసుక మీద వచ్చిన ఆదాయ వివరాల గురించి చెప్పాలంటే 200910 లో రూ. ఒక కోటి ఏభై నాలుగు లక్షలు, 201011 లో రూ. రెండు కోట్ల ముప్పై ఏడు లక్షలు. 201112 లో రూ.నాలుగు కోట్ల ఇరవై లక్షలు, 201213 లో రూ. మూడు కోట్ల ఎనభై రెండు లక్షలు. 201314 లో కేవలం ఇరవై ఎనిమిది లక్షల రూపాయలు. ఇది మొత్తం పది జిల్లాలలో వచ్చిన ఆదాయ వివరాలు. 201415 లో మూడు కోట్ల ఇరవై ఆరు లక్షలు. ఇది penaltiesగా వచ్చిన ఆదాయం.

ఆదాయం విషయానికి వస్తే 200708 లో రూ. పన్నెండు కోట్లు, 200809 లో రూ. ఎనిమిది కోట్లు, 200910 లో ఏడు కోట్లు, 201011 లో ఇరవై నాలుగు కోట్లు, 201112 లో రూ. పన్నెండు కోట్లు, 201213 లో రూ. డెబ్బై ఏడు కోట్లు, 2013

14 లో రెండు కోట్ల అరవై ఐదు లక్షలు. ఒక సంవత్సరం మొత్తంలో పది జిల్లాలలో మనకు వచ్చిన ఆదాయం రెండు కోట్ల అరవై ఐదు లక్షలు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఈ ఇసుక మీద ఐదువందల కోట్ల రూపాయల ఆదాయాన్ని తీసుకువచ్చే విధంగా మేము ప్రణాళికను రూపొందిస్తున్నాము. (గౌరవ సభ్యులు బల్లలు చరిచి, హర్షం ప్రకటించారు) గతంలో కేవలం రెండుకోట్ల తొంభై నాలుగు లక్షలే వచ్చింది. మరి మిగతా ఆదాయం అంతా ఎటుపోయింది? ఎవరి జేబుల్లోకి పోయింది? ఇప్పుడు మేము తెచ్చిన పాలసీ ద్వారా ప్రభుత్వానికి ఐదువందల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. హైదరాబాద్‌లోని ప్రజలకు ఈ రోజున ఒక టన్ను ఇసుక రూ.1600 కొన్ని సందర్భాలలో రెండువేలకి దొరుకుతున్నది. మనం తెచ్చిన విధానం ద్వారా నాలుగువందల రూపాయలకు reach point లో ఇస్తున్నాము. హైదరాబాద్‌లో transportation కి ఆరువందలు, ఏడు వందలు కావచ్చు. అంటే దాదాపు పన్నెండు వందల రూపాయలకు దొరుకుతుంది. అదే మహబూబ్ నగర్‌లో అయితే, ఎనిమిది వందలకు, కరీంనగర్ అయితే తొమ్మిదివందలు. ఇది transport contractor ని బట్టి ఉంటుంది.

ఇప్పటికి ఇసుక కొరత వల్ల రేటు ఎక్కువగానే ఉంటున్నది. బిల్డర్స్, సొంత వెహికల్ ఉన్న వారు ఎనిమిది వందలకి తెచ్చుకోగలుగుతున్నారు. అదే ఒక మామూలు వ్యక్తికి 1400, 1500 వరకు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. ఇది ఎప్పుడు పూర్తి స్థాయిలో వస్తుంది? ఇంకో రెండు, మూడు నెలలు పోయి, 35 రీచెస్ పూర్తయినప్పుడు, transport system అయినప్పుడు, ఇంకా సీల్ ప్రూఫ్ చేయగలుగుతాం. అయితే ఈ విధానంలో ఇంకా ఏమి తీసుకువచ్చామంటే జిల్లాలోపల ఉన్న రీచెస్ కి పేదవాళ్ళు, ప్రభుత్వ కార్యక్రమాలకి గాను, కల్వర్టులు, బ్రిడ్జెస్ వంటి చిన్న పనులకి లోకల్ రీచెస్ నుంచి స్థానిక పంచాయతీ, MROల నుంచి అనుమతితో వారు free of cost తో తెచ్చుకుని, వినియోగించుకునే అవకాశం ఉంది. ఆ విధానం అలాగే కొనసాగుతుంది. అందులో మేము ఎటువంటి మార్పులు చేయలేదు. అదేవిధంగా penalties గురించి గౌరవ సభ్యులు అడిగారు. దీనిలో కూడా కొంత stringent action తెచ్చాము. ఇప్పుడు ట్రాక్టర్ల కయితే మొదటి రెండు సార్లు పెనాల్టిలు పెట్టాము, మూడోసారి సీజ్ చేసాము. మొదటిసారి ట్రాక్టర్‌కి రూ. 5,000/-, రెండవసారి రూ. 25,000/-, మూడవసారి సీజ్ అయిపోతుంది. లారీల విషయానికి వస్తే పది టన్నుల లారీకి మొదటిసారి రూ.25,000, రెండవసారి రూ.50,000, రెండవసారి సీజ్ చేస్తారు. అదే విధంగా పది టన్నుల పైన ఉండే లారీల విషయానికి వస్తే, మొదటిసారి రూ..50,000/, రెండవసారి రూ.లక్ష మరియు మూడోసారి సీజ్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ప్రొక్లెయినర్‌ల వంటి ఇతర మెషినరీలు, JCB లు ఉంటే, మొదటిసారి రూ. 50,000, రెండవసారి రూ. లక్ష మరియు మూడోసారి మెషినరీ సీజ్ చేసి, కోర్టుకి సరెండర్ చేయడం జరుగుతుంది. అలాగే రాబోయే రోజులలో బార్ కోడ్ కూడా ఇవ్వబోతున్నాం.GPS system ప్రవేశపెట్ట బోతున్నాం. ఈ చర్యల వల్ల ఏ వాహనం ఎక్కడ ఉన్నది తెలుసుకోవచ్చు. అలాగే వెహికల్ రిపీట్ అయ్యే అవకాశమూ ఉండదు.

ఇవన్నీ చెయడానికి ఇంకో రెండుమూడు మాసాలు పడుతుంది. ఇప్పుడు బిల్డర్లు కాంట్రాక్టర్లు ఎనిమిది వందల రూపాయలకి ఇసుక తెచ్చుకోగలుగుతున్నారు. కరీంనగర్ పట్టణంలో నాలుగువందలకి అందుబాటులో ఉంది. దగ్గరలో క్వారీ ఉండడం వల్ల నాలుగైదు వందలకే ఒక టన్ను ఇసుకు దొరుకుతుంది. అదే విధంగా మేము ఒక నెంబర్ కూడా పెట్టాం. మీడియా ద్వారా ప్రజలకు కూడా తెలియపరిచాం. ఎవరికి ఎలాంటి అనుమానాలున్నా, website పెట్టాం. Phone Number కూడా ఇచ్చాం. 23393156. ఈ నెంబరుకి ఎవరైనా ఈ విధానం గురించి గాని, లేదా లోటుపాట్లు, సూచనలుగాని లేదా అక్రమంగా జరుగుతున్నటువంటివి గాని మా దృష్టికి తీసుకువస్తే మేము చర్య తీసుకోవడమే కాకుండా, వారికి ఏవైనా సూచనలు, సలహాలు, లేదా అవసరమైన సహకారాన్ని అందించే విధంగా చేయడం జరిగింది. వీటన్నిటికంటే ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటంటే Rock Sand Policy. మన తెలంగాణలో ఇసుక తక్కువగా ఉంటుంది, భవిష్యత్తులో ఇబ్బంది కాకూడదని, మనకు గుట్టలు చాలా ఉన్నాయి. వాటి ద్వారా ఇసుక తయారు చేసుకుంటే మనకు ఇంతకంటే తక్కువ ధరకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పుడు హైదరాబాద్‌లో L&T వారు Metro Rail కొరకు వాడే ఇసుకలో 75% Rock Sand అని మనవి చేస్తున్నాను. రిజల్ట్ అద్భుతంగా ఉంది. దానిని Robo Sand అని కూడా అంటారు. encourage చెయ్యాలని industrial status కూడా ఇచ్చాం. ఎవరైనా Rock sand తయారుచేసే పరిశ్రమ పెట్టడానికి ముందుకు వచ్చినట్లయితే, వారికి priority క్రింద క్వారీ కేటాయించడం జరుగుతుంది. Industrial input subsidy, విద్యుచ్ఛక్తి సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. పరిశ్రమ హోదా కల్పించాము కనుక పరిశ్రమలకు ఇచ్చే అన్ని సదుపాయాలు ఈ Rock sand industry ఎట్టే వారికి కల్పించడం జరుగుతుంది. తద్వారా ఏం జరుగుతుందంటే, హైదరాబాద్ చుట్టూ ఈ rock sand ఎక్కువ రాగలిగితే, తక్కువ ధరకు ప్రజలకు ఇసుక అందించ

గలుగుతాం, కొరతను నివారించ గలుగుతాం. ప్రభుత్వం ఇంజనీరింగ్ శాఖలకు కూడా చెప్పాం. కనీసం 50% ఈ rock sand వాడండి, ప్రజలకు కూడా నమ్మకం కలుగుతుంది. భవిష్యత్తులో ఎక్కువగా వాడుకునే అవకాశం ఉంటుందని All Engineering Departments ని rock sand వాడకానికి ప్రాముఖ్యతను ఇవ్వమని చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఇంకొక మంచి నిర్ణయం కూడా తీసుకున్నది.

గతంలో ప్రజలు బాధపడేవారు మా రోడ్లు పాడైపోతున్నాయి, మా ఊరికి ఒక్క పైసా రావడం లేదని. అందుకని తెలంగాణ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. ఖచ్చితంగా సీనరేజి చార్జెస్‌లో local bodiesకి చెందవలసిన వాటాను ఎప్పటికప్పుడు వారికి అందచేయడం జరుగుతుంది. గ్రామపంచాయతీకి 25%, మండల పరిషత్తుకి 50%, జిల్లా పరిషత్తుకి 25%. నలభై రూపాయల సీనరేజి చార్జి ఏదయితే ఉందో, ఆ డబ్బును ఆయా గ్రామాల, మండలాల అభివృద్ధి కోసం ఈ నిధులను quarterly release చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా గ్రామాలు, మండలాలు అభివృద్ధి చెందుతాయి. గత పదేళ్ల నుంచి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా గత ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఈ సీనరేజి చార్జిలను విడుదల చేయలేదు. ఇప్పుడు ఇసుక పాలసీ కింద మనం అడ్వాన్సు కడుతున్నాము. తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ముందు సీనరేజ్ చార్జెస్ కట్టి, ఇసుక తెచ్చుకుంటున్నది. అలా ఆ డబ్బు ప్రభుత్వం నుంచి మళ్లీ లోకల్ బాడీస్‌కు రిలీజ్ చేసే విధంగా మేము నిర్ణయం తీసుకున్నాం. ఒక కొత్త పాలసీ వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఏవైనా మంచి సూచనలు అందచేస్తే, తప్పకుండా వాటిని స్వీకరిస్తాం. లోటుపాట్లు ఉంటే వాటిని సవరించుకుంటాం. పట్టా లాండ్ విషయంలో మా దృష్టికి వచ్చిన వెంటనే అన్నీ రద్దు చేసాం. తెలంగాణలో కేవలం రెండు చోట్ల తప్ప, ఎక్కడా పట్టా లాండ్ లేదు. అధ్యక్షా, మీరు అనుమతిస్తే, ఒక అరగంట సమయం కేటాయిస్తే, మొత్తం అంతా Video presentation ఇస్తా. మీరు ఇంకేమైనా సూచనలిస్తే కూడా వాటిని స్వీకరిస్తాం.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా విశదీకరించి సమాధానం చెప్పారు. నిన్నటి వరకు జరిగిన మాట వాస్తవమే. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పేపర్లలో కథనాలు వెలువడ్డాయి. అలాగే ప్రైవేట్ పట్టా లాండ్ ఇకనుంచి ఇవ్వడం లేదని చెప్పారు. పెద్దపెద్ద నదీ ప్రాంతాల దగ్గర కూడా కఠినంగా చర్యలు తీసుకోవాలి. కొత్త పాలసీలో మీరు నాలుగు వందల రూపాయలు పెట్టారు. దాని వల్ల ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందనేది వేరే విషయం. నేను చెప్పేది ఏమిటంటే టన్నుకి నాలుగు వందలు పెట్టి కొనాలనుకున్నా, ఇరవై టన్నుల లారీకి ఎనిమిది వేల రూపాయలు ఒక లారీకి అవుతుంది. అంటే కేవలం డి.డి. కట్టడానికి ఎనిమిది వేల రూపాయలు ఖర్చవుతుంటే, transportation కలిపితే ఇరవై వేలు అవుతుంది. కాబట్టి టన్ను విషయానికి వస్తే మళ్లీ దీనిలో అవినీతి జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ఒక రశీదుని మళ్లీ, మళ్లీ ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఒకటే రిసీట్‌తో పొద్దుటినుంచి పది లారీలు కొడుతుంటారు. అందులో బోగస్ జరిగే అవకాశం ఉందని నా భావన.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇందులో అలాంటి అక్రమాలకు తావు లేకుండా బార్ కోడ్ పద్ధతి ప్రవేశ పెడుతున్నాం. GPS System కూడా పెడుతున్నాం. CC కెమేరాలు పెడుతున్నాం, online విధానం తీసుకువచ్చాం. రిపిటీషన్ జరిగే అవకాశం ఎంతమాత్రం ఉండదు. వారు అన్నట్లు ఇసుకకి ఎనిమిది వేలు, transportationకి ఇంకొక ఎనిమిది వేలు. లేదు పది వేలు అనుకున్నా, మొత్తం పద్దెనిమిది వేలు. ఈ రోజు హైదరాబాద్‌లో ఇసుక లారీ ఇరవై ఐదు వేల రూపాయలు ఉన్నది. కాని మనం పద్దెనిమిది వేలకే ఇస్తున్నాం. కొన్ని చోట్ల ఇసుకలారీ నలభై వేల రూపాయలు కూడా ఉన్నది. మనం ఈ రోజున ఉన్న ధర కంటే చాలా తక్కువ ధరకు ప్రజలకు అందిస్తున్నాం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతున్నాము. ఈ రోజున తెలంగాణ ప్రభుత్వం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందో మీకు తెలుసు. కేవలం పెన్షన్లకే నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నది. బీడీ కార్మికులకు నాలుగు వందల కోట్లు ఇస్తున్నాం, ఆహార భద్రత పథకంలో బియ్యం ఆరు కేజీలకు పెంచి, మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం. కళ్యాణ లక్ష్మికి మూడు వందల కోట్లు పెడుతున్నాం, ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి, పేదల సొమ్ము పేదలకే ఉపయోగపడే విధంగా , ప్రభుత్వ ఆధాయాన్ని పెంచే విధంగా మేము ఈ పద్ధతి తీసుకువచ్చాం. ధర తగ్గిస్తే, పక్క రాష్ట్రం ఆరు వందల రూపాయలు పెట్టింది. ఖమ్మంలో ఇంకా ధర తగ్గించినట్లయితే, మన ఇసుక ఆంధ్రప్రదేశ్ పోతుంది. సరిహద్దు జిల్లాలకి మనం వెళ్లి చెక్ చేయలేము. మన ఇసుక మనకి దొరకకుండా, నష్టం జరిగే ప్రమాదం ఉంది. పర్మిట్స్ విషయంలో కూడా, రీసైకిలింగ్ ఉండకుండా, మేము అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: అధ్యక్షా, చాలా చెప్పారు. రాత్రి సమయాలలో మీ కళ్లు కప్పి, అక్రమంగా తరలిస్తున్నారు. దానిని అరి

కట్టడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు. Shadow Teams ని పంపుతారా? ఎందుకంటే రెవెన్యూ వాళ్లు, పోలీసు, మైనింగు ముగ్గురి ప్రమేయంతో జరుగుతున్నది. అలాంటి వారిపైన ఏ చర్యలు తీసుకుంటారు? ఇప్పటి వరకు అసలు ఎందుకు తీసుకోలేదు? ఇక మీదట ఏమి తీసుకోబోతున్నారు? వారిమీద Vigilance పెట్టండి. Announce చెయ్యండి. Shadow teams ని పంపి, night time partrolling చెయ్యమనండి. నేను పట్టిస్తా. నేను రికార్డెడ్ ఎవిడెన్స చూపిస్తా.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ సుధాకర రెడ్డి గారు మొదటినుంచి కూడా ఈ విషయంలో చాలా గట్టిగా ఉన్నారు. గతంలో కూడా నా దృష్టికి తీసుకువచ్చినప్పుడు నేను చర్య తీసుకున్నాను. అయితే వారు చెప్పినట్లు Vigilance Teams ని బలపరచాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన Vigilance Teams ని ఏర్పాటు చేస్తున్నాం. ఈ Vigilance Teams పనిచేయడానికి అవసరమైన వాహనాలు, వారికి అవసరమైన equipment కూడా ఉండాలి. కేవలం టీమ్ ఏర్పాటు చేయగానే సరిపోదు. వారికి వాహనం, fuel, equipment లాంటివి సమకూర్చవలసి ఉంటుంది. అందుకని TSMDC కి వచ్చే ఆదాయంలో మూడు శాతం జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన వారికి డిస్ట్రిక్ట్ మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ అని ఒకటి ఏర్పాటు చేసాం. ఆ ఫండ్ నుంచి ఈ Vigilance monitor చేయడానికి ఉపయోగించుకుంటారు. ఇంకా ఎక్కువ మిగిలితే జిల్లా అభివృద్ధికి ఉపయోగించుకుంటారు. We are providing a fund of 3% per ton to DMDC. దీనిని ఆ జిల్లాలో monitoring చేయడానికి, అవసరమైన వాహనాలు, పరికరాలు కొనుక్కోడానికి ఉపయోగించుకుంటారు.

11.40
ఉ.

## ప్రత్యేక ప్రస్తావన

SRI KAPILAVAI DILEEP KUMAR: Chairman Sir, I thank you for the opportunity given to me.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించమని గత ఎన్నికల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయడం జరిగింది. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ క్రింద 580 మంది వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. అదే విధంగా తెలంగాణ IKP, VAO ఉద్యోగులు ఇంకా కస్తూర్బా స్కీం క్రింద టీచర్లు వేలాది మంది కంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. Centrally Sponsored Schemes క్రింద కేంద్రం కుదించబోయే స్కీంలలో ఇవి కూడా ఉన్నాయి. ఈ ఉద్యోగులంతా మన రాష్ట్రంలో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కావున కంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వీరికి కూడా వర్తించే విధంగా చర్య తీసుకోవాలని, వారి పిటిషన్‌ని మీకు పంపుతూ, ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఉన్న స్కీముని తీయకుండా దత్తాత్రేయ గారి ద్వారా ఒక రెప్రజెంటేషన్ ఇస్తున్నాం. వాళ్ల జీతాలు ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో సమానంగా ఉండడానికి అదనంగా నిధులు కేటాయించాలని కోరుతూ రెప్రజెంటేషన్ చేస్తున్నాం. ప్రభుత్వాన్ని కోరేదేమంటే – మీరు ఇతర ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్న సందర్భంగా వీళ్లని కూడా రెగ్యులరైజ్ చేయడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? దానికి మీరేమైనా మ్యాచింగ్ గ్రాంటు ఇస్తూ, కేంద్రాన్ని అదనంగా నిధులు ఇవ్వాలని అడుగుతూ ఆవిధమైన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఈ మెన్షన్‌ని మీకు పంపిస్తున్నాను. మీరు దయచేసి తగు ఆదేశాలు ఇస్తూ దీన్ని మన విద్యా శాఖామంత్రి గారికి forward చేయవలసిందిగా కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ని గౌరవ ఛైర్మన్‌కి సమర్పించారు)

Special Mention (2)

جناب فاروق حسین (Janab Farooq Hussain): چیرمین صاحب! میں شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے بولنے کا وقت دیا۔ میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ ہزاروں لوگ جو حج و عمرہ کی سعادت حاصل کرنے کے لئے خانگی ٹورس اینڈ ٹراویلس سے اس اعتماد کے ساتھ رجوع ہوتے ہیں کہ شاید ان کو اسلام کے اہم فریضہ کی ادائیگی نصیب ہو، جو کسی بھی مسلمان کے لئے زندگی میں ادا کرنا فرض ہے۔ چیرمین صاحب! اسی طرح بہت سے غریب بھی اپنے خاندان کو افلاس سے نجات دلانے کے لئے ایسی ٹراویل ایجنسیوں سے رجوع ہوتے ہیں اس کے لئے وہ اپنی زندگی کی عمر کی کمائی ہوئی پونجی اس امید کے ساتھ ان کے حوالے کرتے ہیں کہ شاید ان کا کام بن جائے گا۔ مگر اکثر ایسا دیکھنے میں اور سننے میں آتا ہے کہ فلاں ایجنسی و فلاں ایجنٹ نے دھوکہ دیا ہے۔ ہماری ریاست میں یہ شکایت بھی عام ہوگئی ہے کہ فلاں ٹراویل ایجنسی نے اپنا شٹر ڈال دیا اور فلاں ایجنسی نے اپنی دوکان بند کردی اور فلاں ایجنٹ اپنا بوریا بستر لپیٹ کر فرار ہوگیا۔ ایسا ہونے سے بہت سے لوگ الجھن کا شکار اور ذہنی کوفت کے ساتھ ساتھ مالی طور پر پریشان ہو جاتے ہیں۔ چیرمین صاحب! یہ سب کچھ ہمارے قانون اور عہدیداروں کی لاپرواہی کی وجہ سے ہو رہا ہے جو شاید تھوڑی بہت لالچ یا پھر کسی اور آس میں ایسی دھوکہ باز ایجنسیوں کی غیر قانونی سرگرمیوں کو دیکھتے ہوئے بھی خاموش ہو رہے ہیں یا پھر ایسا کوئی قانون نہیں کہ وہ ان کے خلاف سخت یا ضروری کاروائی کر سکے۔ چیرمین صاحب! میں آپ کے توسط سے حکومت سے مطالبہ کرتا ہوں کہ ایسی ٹراویل ایجنسیوں اور ایسے ایجنٹس کے خلاف سخت سے سخت کاروائی ہو جنہوں نے معصوم عوام کو دھوکہ دینے کو اپنا مشغلہ بنا لیا ہے۔ شکریہ۔

హజ్‌కి వెళ్లడానికి అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాలని, పాస్‌పోర్టులు ఇవ్వాలని ట్రావెల్ ఏజన్సీ వాళ్లు అడుగుతున్నారు. ఆవిధంగా చేసుకున్న తర్వాత హజ్‌కి వెళ్లాల్సిన వాళ్లను పంపకుండా ఈ ట్రావెల్ ఏజన్సీ వాళ్లు బోర్డులు తిప్పేస్తున్నారు. లక్షల, కోట్ల రూపాయల మేరకు అమాయక ముస్లిం ప్రజలను ఈ ట్రావెల్ ఏజన్సీ వాళ్లు మోసం చేస్తున్నారు. ప్రతి ముస్లిం తన జీవితంలో ఒకసారైనా హజ్ యాత్ర చేయాలనే నియమం ముస్లిం మతంలో ఉంది. కానీ ట్రావెల్ ఏజన్సీ వాళ్లు చేసే మోసాల వల్ల ఆవిధంగా చేయలేకపోతున్నారు కాబట్టి ఈ బోగస్ ట్రావెల్ ఏజన్సీలు పెట్టిన వాళ్ల మీద పోలీసు (ఇంటెలిజెన్స్)లు నిఘా పెట్టి, మోసాలకు పాల్పడుతున్న వారి మీద చర్యలు తీసుకుని కఠినమైన శిక్ష వేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి(రవాణా శాఖా మాత్యులు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తగిన విధంగా న్యాయం చేస్తాం .

మిస్టర్ ఛైర్మన్ః టీ విరామం కొరకు సభను 15 నిముషాల పాటు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.45 a.m. for tea break for 15 minutes)

12.00
మ.

(After tea break, the House reassembled at 12.05 p.m. with the Hon'ble Chairman in the Chair)

## 2015-16 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ

మిస్టర్ ఛైర్మన్ ః 2015-16 గాను వార్షిక ఆదాయ వ్యయ పట్టికపై మొదటిరోజు సాధారణ చర్చపై శ్రీ యం. రంగారెడ్డి గారిని చర్చను ప్రారంభించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ యం.రంగారెడ్డిః అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు, మా నాయకునికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ pro-rich and anti poor budgt లాగా ఉంది. ఉదాహరణకు 70శాతం పాపులేషన్ తెలంగాణ ప్రాంతంలో below poverty lineలో ఉన్నమాట వాస్తవమే. 51 per cent literacy ఉన్నమాట వాస్తవం. Overallగా చూస్తే 74 per cent population is below poverty line దేశంలో గాని, విదేశాల్లో గాని ఉన్నది.

మొట్టమొదటగా 1969లో తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసిన వారి గురించి తప్పకుండా మాట్లాడుకోవాలి. 1969లో 500 మంది (martyrs) అసువులు బాసారు. ఇప్పటికన్నా, అప్పటి ఉద్యమం, 100 రేట్లు ఎక్కువగా జరిగింది.నేను చిన్నప్పుడు చదువుకు వెళుతుంటే నేరుగా ఫైరింగ్ జరుగుతున్నటువంటి ఉద్యమాన్ని చూడడం జరిగింది. ఫైరింగ్ జరుగుతుంటే, విద్యార్థులు వెనుకకు వెళ్లకుండా ఫైరింగ్‌కి ఎదురుగా ముందుకుపోవడం జరిగింది. 1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారి గురించి మన బడ్జెట్‌లో ఏమీ చెప్పలేదు. అప్పుడు ఉద్యమం చేసిన వారిలో ఒక్కొక్కరు దాదాపు 6 నెలలు, యాడాది, రెండు సంవత్సరాలు జైళ్లలోన మగ్గిపోయారు. ఇప్పుడు జరిగినటువంటి ఉద్యమంలో కూడా అప్పుడు జరిగిన ఉద్యమాన్ని తీసుకొనే 60 సంవత్సరాల పోరాడామని చెప్పాం.

గౌరవ మంత్రి వర్యులు మాట్లాడుతూ, 1200 నుండి 1400 మంది చనిపోయారని అన్నారు. ఉద్యమం జరుగుతున్న సమయంలో మీలాంటి నాయకులు మాట్లాడుతున్నప్పుడు కనీసం రెండువేల మంది చనిపోయారని అన్నారు. మీ స్పీచ్‌లల్లో కూడా చాలా మట్టుకు అది ఉంది. మనమేమో 480 మందికి ఇచ్చి, మిగతా ఎవరన్నా ఉంటే అప్లికేషన్స్ పెట్టుకోమని అంటున్నారు. మొట్టమొదలు త్యాగాలు చేసిన వారినే మనం ప్రక్కకు పెట్టాము.

మనది భారతదేశంలో రెండవ రిచ్ స్టేట్ అని ఉంది గనుక, 60 సంవత్సరాలు పోరాటం చేసిన వారందరికి వచ్చేవిధంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను. ప్రపంచంలో ఏ రాష్ట్రాన్ని తీసుకున్నా కూడా మన దగ్గరి కన్నా ఎక్కడా కూడా ఇంతకన్నా మంచిగా climatic conditions గాని, geographical conditions గాని, ఏ కండీషన్స్ తీసుకున్నా ఇంతకన్నా మంచిగా ఎక్కడా ఉండదు. మన రాజధాని నుండి దాదాపుగా అన్ని జిల్లాల వైపు highways develop అయ్యాయి. దీనిని ఒక planned cityగా చేసి, రైతులను అడ్రస్ చేసే విధంగా బడ్జెట్‌లో ఏమీ పెట్టలేదు. ఇంతకుముందు ఇదే సభలో హైదరాబాద్‌లో వస్తున్నటువంటి చెత్త నుండి 20వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని తెలిపాను. ఆ టెక్నాలజీ ఎక్కడుంది అన్నారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు స్వీడన్ పరిశ్రమల వారిని పిలిచారు. 15, 16, 17 తేదీల్లో మూడు రోజులపాటు వారు ప్రెజెంటేషన్ ఇస్తున్నారు. నేను ఏ పేరైతే రెఫర్ చేశానో, అతను కూడా ఈ ప్రెజెంటేషన్‌కి వస్తున్నాడు.

అదేవిధంగా ప్రాణహిత-చేవెళ్లను గోదావరి జలాలకు అనుసంధానం చేయాలి. ఎందుకంటే మనకు గోదావరి నుండి లిఫ్టు తప్పితే వేరే మార్గం లేదు. వ్యవసాయ రంగాన్ని మొత్తం నెగ్లెక్ట్ చేశాం. ప్రభుత్వం రాకముందు రైతులకు లక్ష రూపాయలు ఉచితంగా ఇస్తామని చెప్పాం. రూ.17వేల కోట్లతో వ్యవసాయదారులకు లక్ష రూపాయల చొప్పున 35లక్షల మందికి లోన్ మాఫీ చేస్తామని చెప్పాం. కానీ మనం 25శాతం మాత్రమే చేశాం. కానీ, ఇంతకుముందు ప్రభుత్వంలో లక్ష రూపాయలు లోను చెల్లిస్తే, ఇంట్రెస్టు ఉచితమని చెప్పారు. మనం డిలే చేయడం వల్ల మీరిచ్చిన అమౌంటు ఈ లోను ఇంట్రెస్టు క్రింద పోయింది. బ్యాంకు వారు మన మాట వినరు.

రైతులకు 2,200మెగావాట్ల విద్యుత్తు కావాలి. 2,200మెగావాట్ల విద్యుత్తును ఇవ్వకపోవడం వల్ల దాదాపుగా 1700 మంది చనిపోయారు. ఫిగర్ కొంచెం ఎక్కువ ఉండవచ్చు, కొద్దిగా తక్కువగా ఉండవచ్చు. వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా ఈ ప్రభుత్వం ప్రకటించలేదు.

బడ్జెట్‌లో అన్నింటికంటే ఎక్కువగా నీటిపారుదల శాఖకు, విద్యా, వైద్యం నిరుద్యోగులపైన నిధులు కేటాయించేది ఉండే. కానీ, ఈ మొత్తం బడ్జెట్‌లో ఈ నాలుగింటిలో ఏ ఒక్క దానిమీద ప్రాపర్‌గా అడ్రస్ చేయలేదు. ఉదాహరణకు కేజి నుండి పీజి విద్య అన్నాము. 70% పిల్లలు ఎవరైతే ఉన్నారో వారందరు మిగతా పిల్లల్లాగా ఇంగ్లీష్ మీడియంలో చదువుకొని మిగతా పిల్లలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఏవిధంగా అవకాశాలు పొందుతున్నారో వారిలాగా ఈపిల్లలు కూడా ఎదగడానికి ఇదొక వేదిక అవుతుండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు కేజీ నుండి పీజీ విద్య ప్రాజెక్టు నా డ్రీమ్ ప్రాజెక్ట్ అన్నారు. అది మీ డ్రీమ్ ప్రాజెక్ట్ అయినప్పటికీ అది లాంగ్‌రేంజిలో చేసి, ప్రస్తుతం ఎస్సీ/ఎస్టీ, మైనారిటీలకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇవ్వండి, హాస్టల్ వసతి కల్పించండి. ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎలాగైతే మనం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇచ్చామో, అదేవిధంగా గరీబోళ్ల పిల్లల ఫీజ్ అంతా కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది, ఏ పిల్లలైనా చదువుకోవాలంటే మేము హాస్టల్ వసతి కల్పిస్తున్నామని చెప్పండి. అలా కేజీ నుండి పీజీ వరకు అన్న పథకాన్ని అడ్రస్ చేయలేదు.

బియ్యం ఇచ్చిన దానికి సన్న బియ్యం ఇచ్చాం, సన్న బియ్యం ఇచ్చాం అంటే ఎలా. ఒకరికి అవకాశం వచ్చిన దానికి ఇంకొద్దిగా మెరుగు చేసి 24గంటలు చెప్పేదానికన్నా, విద్యార్థులకు సరిగా అడ్రస్ చేస్తే బాగుండేది. వారిని సరిగా అడ్రస్ చేయలేదు.

మీరేచెప్పారు minority

[illegible]

12 శాతం రిజర్వేషన్ మైనారిటీలకు ఇవ్వకున్నా, కనీసం వారికి ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇవ్వాలి కదా. ఎస్సీ/ఎస్టీ పిల్లలను అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. కనీసం ఈ బడ్జెట్‌లో ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ పిల్లలకు దారిద్ర్య రేఖకు క్రింద ఉన్నటువంటి పిల్లలకు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇస్తామనేదే లేదు.

ఈ బడ్జెట్‌ను మొత్తంగా చూస్తే, హైదరాబాద్ నుండి వరంగల్ వరకు ఉన్నటువంటి కారిడార్‌ని ఏవిధంగా మార్కెట్ చేయాలనే తప్ప, ఏకోశాన కూడా సామాన్యుల పక్షాన లేదు.

రీఇంబర్స్‌మెంట్ మీద ప్రొద్దున మంత్రి గారిని కొన్ని ప్రశ్నలడగడం జరిగింది. ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ లేకపోతే దాదాపు 60 శాతం మంది పిల్లలు ఇంజనీరింగ్ చదువలేరు. ఇది ఎవరికీ తెలియంది కాదు. ఏదో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు ఎక్కువగా వచ్చాయి. అప్పుడు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ వచ్చింది, దానివల్ల ఎక్కువ పిల్లలు చదువుకున్నారు.

మీరొక statistics తీయండి. మేము హౌజ్ కమిటీ ఉత్తగా వేయమనలేదు. ఈ పది సంవత్సరాల్లో ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ, బిసి పిల్లలు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్‌తో ఎంతమంది చదివారు? ఇప్పుడు ఎందుకు చదవలేకపోతున్నారు? అదొక్కటి చాలు. మీరు final conclusionకి వచ్చేందుకు. మా నాయకుడు అదొక్క కారణంతోటే హౌజ్ కమిటీ అడిగారు. దానిలో scam అయింది, దానిలో రెండు వేల కోట్లు ఇస్తే, ఇంకోటయింది, ఇంకోటయింది అన్నదానిలోకి నేను పోలేదు. ఎందుకంటే దానివల్ల ఉత్తగా గొడవ జరుగుతది గాని solution రాదు. ఎక్కడైతే ఆర్థికంగా బాగుండి, social security ఉన్నటువంటి కళాశాలలు అన్ని బందు చేశారు. ఇప్పటికైనా దీనిని పొలిటికల్ డిబేట్ చేయకుండా ఆ కళాశాల యాజమాన్యాలను పిలిపించి ఇదిగో ఈ infrastructure, computers, buildings లేదని చెప్పి ఇన్ని రోజుల్లో ఇవన్నీ పూర్తి చేయాలని చెప్పవచ్చు కదా. మేము 150 కళాశాలలు బంద్ చాశాం, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇవ్వము, ఫాస్ట్ ట్రాక్ ఇస్తము. ఫాస్ట్ ట్రాక్ లేదు, పాత పద్ధతే. ఇదెట్ల సాధ్యం అవుతుంది.

దాదాపుగా ఇప్పుడు నీటిపారుదల శాఖ బడ్జెట్‌ను తీసుకుంటే మొత్తం వాటర్ గ్రిడ్, చెర్ల పూడికకు కేటాయిస్తున్నామని చెబుతున్నారు. మీరు ఇప్పటికైనా అవే నిధులను ప్రాణహిత-చేవెళ్లకు వాటర్ గ్రిడ్ పనులను అనుసంధానం చేయడానికి ఉపయోగించండి. అలా చేస్తే దాదాపుగా 200టిఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చు.

అధ్యక్షా, ఒక చెరువు 12 నెలలు నీటితో కూడిన పూడిక ఉందని అంటే, అది బంగారం కన్నా ఎక్కువ. పైసలు పెట్టి కొనుక్కొని పోతారు. లొట్టపిట్ట చెట్లు కొట్టేందుకు మా ప్రభుత్వం ఉందని అంటే ఇదేమి అధ్యక్షా. ఒక టెక్నాలజీ ఇంప్రూవ్ అయింది, ఒక డోజర్‌తోని ప్రొద్దున నుండి సాయంత్రం వరకు మొత్తం తెలంగాణ చెరువుల్లో ఉన్నటువంటి లొట్టపిట చెట్లు కొట్టవచ్చు. దానికి ఎమ్మెల్యేలు పోయి లొట్టపిట చెట్లు కొట్టండి, మీరు ఇక్కడ నిలబడి కొట్టివ్వండి అంటే ఇది ఏం పద్ధతి అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః బడ్జెట్, బడ్జెట్ పైన మాట్లాడండి.

శ్రీ యం. రంగారెడ్డిః అధ్యక్షా, ఈ బడ్జెట్ అంతా లొట్టపిట్ట చెట్లు కొట్టేందుకే పెట్టారనే కదా నా బాధంతా.

మిస్టర్ ఛైర్మన్ః లొట్టపిట చెట్ల గురించి చెప్పుకుంటూ పోతే, ఇచ్చిన అర్థగంట సమయం పూర్తవుతుందని చెబుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి (వ్యవసాయ శాఖా మాత్యులు)ః అధ్యక్షా, రంగారెడ్డి గారు తాను స్వయంగా వ్యవసాయదారుడు

కావచ్చు, అనుభవజ్ఞులు. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మా జిల్లాలో మిషన్ కాకతీయ ప్రారంభించిన సందర్భంలో వారి ఉపన్యాసంలో సదాశివ మండలంలోని పాత చెరువులో గత అనేక సంవత్సరాల నుండి పూడికపోయినటువంటి soil ని తీయాలంటే, ఆ చెరువులో కొన్ని బేషరమ్ చెట్లని ఉంటాయి, వాటినే లొట్టపీట చెట్లని కూడా అంటారు. ఆ లొట్టపిట చెట్లు పైన ఉన్నాయి. అవి మిషన్‌తో తీసేయండి, తీసిన తరువాత క్రింద ఉన్నటువంటి మట్టిని రైతుల్లోని పొలాలకు తీసుకువెళ్లేవిధంగా ప్రోత్సహించండి. ఈ నాలుగు మాసాలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, గౌరవ ప్రజాప్రతినిధులందరూ కూడా పార్టీలకు అతీతంగా వారి, వారి ప్రాంతాల్లో అవసరమైతే రైతులతో మమేకమై ఈ కార్యక్రమం విజయవంతం చేయమని చెప్పిన సందర్భం. అవసరమైతే తిని అక్కడే పడుకుంటాం, తప్పేమి లేదు దానిలో. అదేమి నేరం కాదు.

12.20 ఆ మట్టిని కూడా మిషన్‌తో తీస్తారు. మన రాష్ట్రంలో ఉన్నన్ని
మ. చెరువులు దేశంలో ఎక్కడా లేవు. కాని అవన్నీ అన్యాక్రాంతమయి, అక్రమాలకు గురి అవుతున్నాయి. బచావత్ ట్రిబ్యునల్‌లో మనకు గోదావరి బేసిన్ నుండి 170 TMCల నీరు కేటాయించారు. కృష్ణా బేసిన్ నుంచి 95 TMC లు కేటాయించారు. రెండూ కలుపుకుంటే 265 TMC ల నీరు మనకు రావలసి ఉంది కాని వివిధ కారణాల వల్ల, ఆ చెరువులలో పూడిక తీయకపోవడం వల్ల, తూములు, అలుగులకి రిపేర్లు లేకపోవడం వల్ల, నీరు లీకేజి అవుతుండడం వల్ల, మనకు అనుమతి ఉన్న నీటిని ఆపుకోలేక పోతున్నాము. 265 TMC ల నీరంటే, నాగార్జున సాగర్ జలాశయంతో సమానం. అంత నీటిని నిలువ చేయగలిగే శక్తి మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న చెరువులకి ఉన్నది. ఆ ఒరిజినల్ కెపాసిటిని మనం తీసుకోగలిగితే, అలుగు, తూములు రిపేరు చేసుకుని, చెరువు యొక్క పాత కెపాసిటిని తీసుకురాగలిగితే, మట్టిని తొలగించి పొలాలకి తరలించితే, మంచి ఫలితాలు ఉంటాయి. అవసరమైతే గౌరవ సభ్యులందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తాం. రైతులతో కలిసి పని చేస్తూ, వారితో తిని, పడుకుంటే తప్పేం లేదు అధ్యక్షా.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, అక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారి భాషా విన్నా, ఇక్కడ గౌరవ మంత్రిగారు చెప్పిందీ విన్నా. ఎంతకీ శాసన సభ్యులే అని చెబుతున్నారే తప్పితే, శాసన మండలిని కూడా కలిపి చెబితే బాగుంటుంది.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, క్షమించాలి. గౌరవ సభ్యులు అన్నాను. అంటే శాసన మండలి సభ్యులు అని కూడా.

శ్రీ ఎం. రంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారితో నేను ఏకీభవిస్తాను. దాంట్లో తప్పేం లేదు. మనము ప్రపంచంలో టెక్నాలజీ ఎంత పెరిగిందనేది గుర్తించాలి. ఈ రోజు వర్షపాతానికి కారణాలు గురించి చెప్పుకుంటే గొలుసు చెరువుల గురించి ముఖ్యంగా చెప్పుకోవాలి. ఒక్క షామీర్‌పేట చెరువు నిండితే, 150 చెరువులు నిండుతాయి. ఆ షామీర్‌పేట చెరువు నిండాలంటే గోదావరిని దీనికి అనుసంధానం చేయాలి. మనం ప్రాణహితని డిజైన్ చేసాము. మంచినీళ్లకోసం పైపు లైన్లు వేస్తామంటున్నాము. ప్రాణహితని కాసేపు పక్కకు పెట్టి, ఆలోచిద్దాం. నేను అనేది చెరువులు నింపవద్దని కాదు. ఒకసారి మనం ప్రాణహితను చెరువులకి అనుసంధానం చేస్తే, ఫ్లడ్ కెనాల్ కట్టడానికి మనం జి.ఓ ఏమి ఇచ్చాం అధ్యక్షా. కెనాల్‌లో ఏ లిఫ్ట్ నుంచి కూడా నీరు తీసుకోవడానికి అవకాశం లేదు. ఫ్లడ్‌లో నీరు పోయేటప్పుడు, ఏ చెరువైనా నింపుకోవచ్చు. కరీంనగర్, వరంగల్ ఇంకా నిజామాబాద్‌లో కొంత భాగం ఆ ప్రాంతాలలో ఉన్న చెరువులన్నీ నిండుతాయి. మహబూబాబాద్ దగ్గర ఒక చెరువు ఉన్నది. ఆ చెరువుకి నీరు రావడానికి ఒక అరకిలోమీటరు తవ్వితే గాని, నీరు రాదు. ఛీఫ్ ఇంజనీరుకి అలా తవ్వమని చెప్పే అధికారం తనకు లేకపోయినా, కంట్రాక్టరుకి చెప్పి ఒక కిలోమీటరు దాకా తవ్వమని, దానికి పేమెంటు ఇవ్వము, వేరే దాంట్లో సర్దుబాటు చేస్తామని చెప్పారు. కొరివి చెరువుని పూర్తి స్థాయిలో నింపగలిగితే, దానివల్ల, చెరువు కింద ఉండే 500, 600 ఎకరాల భూమి పండుతుంది. ఆ విధంగా చేయాలని అంటున్నాను. లొట్టపిట్ట చెట్లు తియ్యొద్దని నేను అనడం లేదు. కాకపోతే మనం చేయవలసింది చెయ్యడం లేదు. వారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు, మెదక్): అధ్యక్షా, ఆ నాడు గౌరవ డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు శంఖుస్థాపన చేసారు. తరువాత కిరణ్‌కుమార్ రెడ్డిగారు వచ్చారు. నాలుగు సంవత్సరాలు కాలంలో ఏమి చేసారు ?

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: అధ్యక్షా, ఒక అంశం మీద మాట్లాడుతున్నప్పుడు ఓపికగా వినండి. ప్రతిదానికి అడ్డు తగులుతూ పోతే ఎలా?

శ్రీ ఎం.రంగారెడ్డి : అధ్యక్షా, ఎంతో పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము. ముఖ్యంగా మేజర్ కెనాల్స్ అన్నీ పూర్తయ్యేలా చూడాలి. దానిపైన బడ్జెట్‌లో శ్రద్ధ చూపినట్లు ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించడం లేదు. రైతులకి లక్ష రూపాయలు ఋణమాఫీ చేస్తామని చెప్పాం. ఇందుకోసం ఒక పాలసీ తయారు చేయాలి. పది లక్షల రూపాయల వరకు ఋణం తీసుకుంటే, వారికి 3,4 ఏళ్ల దాకా వడ్డీ

లేని ఋణం ఇవ్వాలి. ఐదు ఎకరాలలోపు ఉన్న నిరుపేదలకు 25 శాతము, పర్మనెంటు సబ్సిడీ ఇచ్చే విధంగా చేయగలిగితే, మన తెలంగాణ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు ఎప్పటికీ ఉండవు. గౌరవ మంత్రి శ్రీ టి. హరీష్‌రావు గారు ఒక్క ఇసుకలోనే రూ.500 కోట్లు మిగులుతాయని ఈరోజే చెప్పడం జరిగింది. ఆ మొత్తాన్ని ఈ రైతులకి ఇస్తే సరిపోతుంది. జరుగుతుంది. హైదరాబాద్ నుంచి ప్రపంచంలో ఏ ప్రాంతానికైనా ఉత్పత్తులను పంపే అవకాశం ఉన్నది. ఆ రకంగా మార్కెటింగ్‌ని అభివృద్ధి చేసే ఆలోచన ఈ బడ్జెట్‌లో చేసినట్లు ఎక్కడా కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు పోరాటం చేసి, ప్రపంచంలో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉద్యోగస్తులకి జీతాలు పెంచారు. వ్యవసాయ రంగంలో 65 లక్షల మంది ఉన్నారు అధ్యక్షా. వారికి సంబంధించి ఈ బడ్జెట్‌లో ఏ ఒక్క కోణాన ప్రస్తావన లేదు. ఒక కోటి ఇరవై ఐదు లక్షల కూలీలు ఉన్నారు. గృహ నిర్మాణంలో గాని, ఇళ్లలో పనిచేసేవారుగాని, ఇతర రంగాలలో గాని, వారి సంక్షేమం గురించిన ఆలోచన చేయలేదు. మంత్రివర్గంలో అంటే మహిళలకి చోటు దక్కలేదు. ఫరవాలేదు. మీరు మహిళలకు వ్యతిరేకంగా ఉన్నారు. ఒప్పుకుంటాం. కనీసం ఈ బడ్జెటులో వారికోసం ఒక స్పెషల్ స్కీం ఏదైనా పెట్టారా?

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, కొన్ని రాజకీయ సమీకరణాల వలన స్త్రీలకు మంత్రివర్గంలో చోటు కల్పించలేక పోయాము. ఈ విషయం శాసన సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే చెప్పడం జరిగింది. మహిళలంటే గౌరవం గురించి చెప్పాలంటే, గత ప్రభుత్వాల మాదిరిగా మహిళా మంత్రులు మా ప్రభుత్వంలో CBI కేసుల్లో ఇరుక్కోలేదు. మహిళా అధికారులు జైలుకు కూడా వెళ్లలేదు. రెండో విషయం కేంద్ర ప్రభుత్వం ఈ సారి ICDS పథకంలో నిధులు సగానికి పైగా తగ్గించి వేసింది. అయినా మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి పూర్తి మద్దతుగా ఉండాలని బడ్జెట్‌లో రూ.880 కోట్ల రూపాయలను ప్రవేశపెట్టుకున్నాము. మహిళలకు సంబంధించి, వారు ప్రస్తావించారు కాబట్టి చెప్పకతప్పడం లేదు. డిప్యూటి స్పీకర్‌గా మహిళ ఉన్నారు, పార్లమెంటరీ కార్యదర్శిగా మహిళనే ఉన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. అంతేకాకుండా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొత్తం పది జిల్లాలకు గాను, నాలుగు జిల్లాలలో మహిళా కలెక్టర్లను నియమించడం జరిగింది. అలాగే మహిళల భద్రత కోసం She Teamsని ఏర్పాటు చేయడం జరిగింది. మీరు అవకాశం ఇస్తే ఒక చర్చ పెట్టండి అధ్యక్షా. గత ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసింది, ఈ ప్రభుత్వం ఏమి చేసింది అనేది చెప్పడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: అధ్యక్షా, స్పిరిట్ అర్థం చేసుకోండి. ఏం మెస్సేజ్ ఇస్తున్నారో తెలుసుకోండి. మీరు మంచి స్కీంలు పెట్టి ఉండొచ్చు, She Teamsని పెట్టి ఉండొచ్చు, కాని వ్యంగ్యంగా అన్నారు. నాకు తెలిసి ఏ మహిళా మంత్రి జైలుకి పోలేదు. దయచేసి రికార్డులనుంచి తీసివేయండి. ఒక కేసు కోర్టులో ఉన్న నేపథ్యంలో గౌరవ మంత్రిగారు ఈ శాసనమండలి రికార్డుల్లో జైలుకి పోయారనే పదం ఉపసంహరించుకోవాలి.

శ్రీ కె. తారకరామారావు: అధ్యక్షా, కోర్టులో ఉన్న విషయానికి సంబంధించి నేను ఎక్కడా ప్రస్తావించలేదు. జరిగిన ఒక వాస్తవమే చెప్పాను. గతంలో కేబినెట్‌లో ఉన్న ఒక మహిళ CBI కేసులో ఇరుక్కున్నదని చెప్పాను తప్ప, ఆ విచారణను ప్రభావితం చేసేలా అనలేదు. వారికి వేరే ఉద్దేశాలు ఆపాదించేలా మాట్లాడలేదు. గత ప్రభుత్వంలో మహిళా మంత్రులు వారికి తెలవకుండానే CBI కేసుల్లో ఇరుక్కుపోయారని చెప్పాను. రెండవది శ్రీమతి శ్రీలక్ష్మి అనే మహిళా అధికారిణి ఎన్ని నెలలు జైలులో ఉన్నారో మనకు తెలుసు. గత ప్రభుత్వం చేసిన తప్పుడు కార్యక్రమాల వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఆ నాటి పెద్దలు, పాలకుల విధానాల వలన మంత్రులు కూడా ఇలాఇ కేసుల్లో ఇరుక్కుపోయిన విషయం, అలాగే గతంలో ప్రధానమంత్రిగా పనిచేసిన వారు కూడా ఈ రోజు న్యాయవిచారణ ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. వారి పాలన ఏ రకంగా ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. నేను ఉద్దేశాలు ఆపాదించలేదు. గతంలో జరిగిన తప్పిదాలు ఎత్తిచూపాను. అవి ఎందుకు జరిగాయో ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. మమ్మల్ని విమర్శించేముందు నాలుగు వేళ్లు వారివైపు చూపుతాయని గ్రహించాలి. ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ డి శ్రీనివాస్ : అధ్యక్షా, మనం దారితప్పుతున్నాం. సభ హుందాతనాన్ని నిలబెట్టాలి. గౌరవాన్ని కాపాడాలి. మహిళా మంత్రులు పోయి, విషయం ప్రధాని వరకు వచ్చింది. తప్పుచేసిన వారు ఆరోపణలు ఎదుర్కోవాలి, జైలుకి కూడా పోవలసి ఉంటుంది. మీరు కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చారు. ఆ పరిస్థితిని మీరు తెచ్చుకోరనే ఆశిస్తాను. కాని ప్రభుత్వ పరిపాలన అనేది సామాన్యమైన విషయం కాదు. ఆ ప్రక్రియలో కొన్ని పొరపాట్లు జరుగుతాయి, ఆరోపణలు వస్తాయి, అయినా పొలిటికల్ సిస్టమ్ అనేదానిని మనం గౌరవించాలి. మనని మనం కించపరుచుకునే వ్యవహారం కరెక్టుకాదు. మీరు మహిళలకి

వ్యతిరేకం అని మేము అనడం లేదు. మీమీ రాజకీయ సమీకరణలు మీకు ఉండొచ్చు. అది మీ పార్టీకి సంబంధించిన విషయం. దయచేసి సిస్టమ్స్ గురించి దిగజారిపోయి మాట్లాడకండి. Let us not do that. ఇందులో ఉద్దేశం ఏమిటంటే ఒక సెక్షన్ని పరిగణించలేదని మాత్రమే. మరొకటి కాదు. సభని సజావుగా నడవనివ్వండి. వారిని బడ్జెట్పైన మాట్లాడనివ్వండి.

శ్రీ కె.తారకరామారావు : అధ్యక్షా, వారి వ్యాఖ్యలకి ప్రతి వ్యాఖ్యని చేసాను తప్ప, మా వైపునుంచి ఎటువంటి ప్రవొకేషన్ లేదు. నిన్న మేము ప్రవేశ పెట్టిన బడ్జెట్ మాకు మహిళల పట్ల ఏ పాటి గౌరవం ఉన్నాదో చెబుతుంది. గతంలో ఉన్న ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ని గుర్రాలతో తొక్కిస్తే, ఇంకో ప్రభుత్వం లాఠీ చార్జి చేయిస్తే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారి వేతనాలను రూ.4,600 నుంచి రూ.7,000 లకి పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిది. అదే రకంగా బీడీ కార్మికులైన సోదరీమణులు తమ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటూ, వారి కుటుంబాలని పోషించుకుంటున్నారు. వారికి అండగా నిలబడటానికి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక పెద్దన్నలాగా బీడీ కార్మికులకు వెయ్యిరూపాయల నెల భృతి ఇస్తున్న ప్రభుత్వం ఇది. LOP గారి సొంత జిల్లాలో కూడా ఈ పథకం అమలులోకి వచ్చిందని మీకు మనవి చేసుకుంటున్నాను అధ్యక్షా. కాబట్టి మహిళల పట్ల మాకు గౌరవమే కాదు, భక్తి కూడా ఉన్నదని తెలియ చేసుకుంటున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి : అధ్యక్షా, ఈ సభలో కాక, మరెక్కడ మాట్లాడతాము అధ్యక్షా. ఇతర కారణాల వల్ల మహిళలను కేబినెట్లోకి తీసుకోలేక పోయాం అని చెప్పారు.

మిస్టర్ ఛైర్మెన్: బడ్జెట్లోకి వెళ్లండి. LOP గారు చెప్పినట్లు సంయమనంతో వ్యవహరించండి. ఆ టాపిక్ పై ఇక మాట్లాడకండి.

12.40 మ. శ్రీ యం. రంగారెడ్డి: వాళ్లు విమర్శ చేసి ప్రతి విమర్శ చేయ కూడదంటే ఎలా? తెలంగాణ కోసం స్త్రీలు ప్రతి గ్రామంలో బతుకమ్మ ఆడారు. ఇప్పుడు వాళ్లని మరచిపోయాం. విమలక్క తెలంగాణ కోసం వాడ వాడ, ఊరూరా తిరిగి బతుకమ్మ ఆడింది. మీతో కూడా ఆడింది. ఇప్పుడు మనం ఆ మహిళా వర్గాన్ని అడ్రస్ చేయడం లేదని మాత్రమే అంటున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో అది అయింది, ఇదయింది అని మాట్లాడుతున్నారు, అవన్నీ అయ్యాయి కాబట్టే కదా మనం నేడు వేరే రాష్ట్రంగా ఏర్పడ్డాం. సరే, వాళ్లు విమర్శలు చేసినంత మాత్రాన వాస్తవాలు వాస్తవాలు కాకుండా పోవు. తెలంగాణ కోసం పోరాటాలు చేసిన నిరుద్యోగులు, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల త్యాగాలపై ఈ బడ్జెటులో ఏమీ లేదు. ఇంతకు ముందు కెటిఆర్ గారు మాట్లాడుతూ, ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలను తప్పకుండా పరిగణన లోకి తీసుకుంటామన్నారు. మేము ఏమంటున్నామంటే – ఈ తెలంగాణ ప్రాంతంలో ఇండస్ట్రీస్కి పనికొచ్చే ఒక కోటి ఎకరాల భూములున్నాయి, కనీసం ఐదు ఎకరాల ఈక్విటీ సెక్యూరిటీ క్రింద పెట్టి దాన్ని మన యస్సీ, యస్టీ, మైనారిటీలకు ఇస్తే కనీసం 25 లక్షల మందిని అడ్రస్ చేసే అవకాశం వస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో మన భూములన్నీ నాగార్జున ఫెర్టిలైజర్స్ నుంచి ప్రారంభించి, ఇండస్ట్రీకి ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా, మన భూములతో ఈక్విటీ సెక్యూరిటీ పెట్టి వేల కోట్ల రూపాయలు సంపాదించారు. ఇదే కెటిఆర్ గారు సభలో అన్నారు కదా ప్రతిపక్షాలు చెప్పిన విషయాలను పరిగణనలోకి తీసుకుంటామని. మరి అది ఈ బడ్జెటులో ఉన్నదా? ఎక్కడైనా ఉద్యోగాల అంశం, దళితుల ఇండస్ట్రీస్ విషయం ఈ బడ్జెటులో ఉందా? నిజంగా ఆవిధంగా దళితులకు ఐదు ఎకరాల ఈక్విటీ సెక్యూరిటీ అంశాన్ని బడ్జెటులో పెట్టి ఉంటే ఏ పేజీలో ఉందో చెప్పమనండి, నాకు కనబడకపోతే చూపించమనండి, నాకేమీ అభ్యంతరం లేదు, నేను సంతోషపడతాను. మంచి ఉంటే అది ఉందని చెప్పే స్వభావం మాకుంది.

ప్రపంచంలో హైదరాబాదు పెద్ద నగరం. మేము రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుని కట్టాం, ఔటర్ రింగు రోడ్డుని నిర్మించాం. కృష్ణా ఫేజు-1, 2, 3 తెచ్చాం. ఈరోజు హైదరాబాదు అవుటర్ రింగు రోడ్డుని నిర్మించాలంటే రూ.50వేల కోట్లు కావాలి. మన రాష్ట్రానికి ప్రాముఖ్యత వచ్చిందంటే అది కేవలం హైదరాబాదు వల్లే. అటువంటి హైదరాబాదు నగరానికి రూ.500కోట్లు, రూ.600కోట్లు పెడితే ఎలా డెవలప్ అవుతుంది? ఈ హైదరాబాదులో నివసించే పేదల అంశాన్ని ఈ బడ్జెటులో అడ్రస్ చేశారా? అధ్యక్షా, మీరూ హైదరాబాదు వాసులే. పది, పదిహేను సంవత్సరాల నుంచి మేము హైదరాబాదుని ఎంతో డెవలప్ చేశాం. తెలంగాణాకి చెందిన 30శాతం జనాభా హైదరాబాదు చుట్టు ప్రక్కలే ఉంది. ఈ హైదరాబాదుని డెవలప్ చేస్తే మొత్తం రాష్ట్రానికి నాలుగింతల బడ్జెట్ వచ్చే అవకాశం ఉంది.

ఎ.పి. ఇండస్ట్రియల్ కార్పోరేషన్ పోయింది, షుగర్ ఫ్యాక్టరీ పోయింది. పబ్లిక్ సెక్టారులో ఉండే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలన్నీ పోయాయి. ఉమ్మడి రాష్ట్రంలో బంద్ అయిన ఇండస్ట్రీస్ గురించి ఈ బడ్జెటులో ఏ కోశానైనా చెప్పిన మాట ఉందా? కనీసం ఈ బడ్జెటులో పాఠశాలల్లో చదివే యస్సీ, యస్టీ, మైనారిటీ పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంటు ఇస్తారేమో చెప్పమనండి. ఎందుకంటే కేజీ నుంచి పీజీ వరకు ఉచిత

విద్యనందిస్తామని చెప్పారు. క్రింది నుంచి పై వరకు మాట్లాడుతున్నారు.

ఇక హౌసింగు విషయానికి వస్తే – మేము 38లక్షల ఇళ్లు కట్టాం.

(ఈదశలో అధికార పక్షసభ్యులు–అందులో బోగస్ ఇళ్లున్నాయన్నారు.)

బోగస్ ఉంటే .. ప్రభుత్వం ఇప్పుడు మీ చేతుల్లో ఉంది, తప్పు చేసిన వాళ్లను చార్మినార్ దగ్గర నిలబెట్టి ఉరి తీయమనండి. మీదగ్గర పోలీసులున్నారు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది.

(అంతరాయం)

డబుల్ బెడ్ రూము అంటిమి, అల్లునికి ఇళ్లంటిమి, మేక ఎక్కడ పడుకుంటదని అంటిమి, బర్రె ఎక్కడ పడుకుంటదని అంటిమి. ఇప్పుడు చెప్పండి, మేకను ఎక్కడ కట్టేయాలి, బర్రెను ఎక్కడ కట్టేయాలి, అల్లుణ్ణి ఎక్కడ పెట్టాలి? అది చెప్పకుండా అది బోగస్, ఇది బోగస్, మీ మంత్రి బోగస్ అంటే ఎలా? ఈ బడ్జెటులో అది లేదని అంటున్నాం. డబుల్ బెడ్ రూము కట్టడానికి మేము వ్యతిరేకం కాదు. అప్పుడు మేము కట్టినపుడు కాన్సెప్ట్ ఏమంటే.. పేదవాళ్లు గుడిసెల్లో నివశిస్తున్నారు, వాళ్లకు ఒక పర్మనెంటు రూము ఉండాలనే ఉద్దేశ్యంతో కట్టాం. మీరొచ్చిన తర్వాత ఏమన్నారు, ఇళ్లు సరిపోవడం లేదు, డబుల్ బెడ్ రూము కడతామని చెప్పారు. ఆ విషయం ఈ బడ్జెటులో లేదని అంటున్నాను. బడ్జెటులో పెట్టకుండా గాలిలో కట్టే టెక్నాలజీ ఏదైనా ఉంటే రూములో పెట్టి చూపిస్తే చూస్తాం, మాకేమీ అభ్యంతరం లేదు. మా తెలంగాణ దళిత వాసులకు ముఖ్యమంత్రి పదవి వద్దు, ఉప ముఖ్యమంత్రి పదవి వద్దు, మూడెకరాలు ఇస్తామన్నారు . మాకు వెయ్యి కోట్లు పెడతారా? వెయ్యి కోట్లు పెట్టి నాలుగు లక్షల మందికి ఎలా భూములు కొనిస్తారు?

(అంతరాయం)

వెయ్యి కోట్లు పెడితే ఎంత భూమి వస్తుంది? మన తెలంగాణలో ఎకరం పది లక్షల రూపాయలు. వెయ్యి, రెండు వేల మందికి ఇచ్చి ఈ నాలుగు లక్షల మందికి నాలుగు లక్షల ఏళ్లకి ఇస్తారా? ఎందుకు ఇవ్వడం లేదు? మార్గమేమిటో నన్ను అడగమని చెప్పండి, చెబుతాను. రంగారెడ్డి జిల్లాలో more than 20000 acres of forest lands ఉన్నాయి. వాడూ వీడూ కబ్జా పెడుతున్నారు. ఆభూమిని కన్వర్షన్ చేసి దానికి బదులుగా వేరే చోట వాళ్లకి ఇవ్వడానికి అవకాశం ఉంది. మీరంటున్నారు కదా రియల్ ఎస్టేట్ కింగ్స్ వచ్చారు, వాడొచ్చాడు, వీడొచ్చాడు, పళ్లతో పీకుతామని అంటున్నారు కదా, వాళ్లను కొనుక్కోమని చెప్పండి. ఆ ఎమౌంటును మొత్తం ఒక సంవత్సరంలో ఇవ్వవచ్చు. ఒక రూ.50వేల కోట్లో, లక్ష కోట్లో పెట్టి దళితులకు ఇవ్వండి. అప్పుడు మేమంటాం, మీరు అనవలసిన అవసరం లేదు, ఇక్కడి నుంచి అక్కడికి పోయి ఓహో కెసిఆర్ అనడం కాదు. మేమే తలొంచి చెబుతాం, KCR is the leader అని చెబుతాం. అది చేయకుండా మాట వరసకని మమ్మల్ని మెచ్చుకోమనంటే ఎలా? వనరులను సంపాదించే పాలసీ మీకు లేదు. వాటర్ గ్రిడ్ పథకాన్ని వాటర్ పైపుల కాంట్రాక్టర్ల కోసం పెట్టారు. అనుసంధానం చేయరు, మళ్లీ మాపైన విమర్శలు చేస్తే ఎలా?

శ్రీ కె.టి.రామారావు : అధ్యక్షా, ఇప్పుడే యల్‌ఓపి గారు చెప్పారు. చాలా సంయమనంతో మాట్లాడమని మేము కూడా చెప్పాం. మళ్లీ వారొక కొత్త మాట అంటున్నారు. వాటర్ గ్రిడ్ పథకాన్ని కేవలం వాటర్ పైపుల కాంట్రాక్టర్ల కోసం పెట్టారని అంటున్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్లపైచిలుకు అయింది, అందులో ఈదేశాన్ని, ఈ రాష్ట్రాన్ని దశాబ్దాల తరబడి పాలించింది వారు ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీనే. వాళ్లే కనుక సరైన కార్యక్రమాలు చేసి ఉంటే, వాళ్లే కనుక సవ్యమైన దిశలో నడుచుకుని ఉంటే, ఈరోజు ఇంకా నల్గొండ జిల్లాలో రెండు లక్షల మంది ఫ్లోరోసిస్‌తో నడుములు వంకరపోయి, మొత్తం బొక్కల్లో మూలుగ లేకుండా పోయి ఎందుకు అవస్థలు పడుతున్నారు? అది తెలుసుకోకుండా ఈరోజు మళ్లీ పెద్ద గొంతుకతో మాట్లాడుతున్నారు. అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు అన్నట్లుగా ఉంది వాళ్ల వ్యవహారం. వాళ్లు అవకాశం ఉన్నపుడు చేయరు. ఈరోజు కొత్తగా వచ్చిన ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు రక్షిత మంచినీటిని తెలంగాణ ప్రజలకు ఇవ్వబోతున్నాం. ఏవిధంగానైతే Right to Education, Right to Information ఉందో అలాగే Right to Safe Drinking Water ఉండాలనే ఆలోచనతో అందరు ఇంజినీరింగు నిపుణులు కలిపి రూపొందించిన ప్రాజెక్టు సార్ ఇది. ఈరోజు గుజరాతులో ఈవిధంగా చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలలో చేస్తున్నారు. అలాంటి కార్యక్రమాన్ని మేము చేయాలనుకుంటుంటే.... గొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరినట్లు, ఈ ప్రాజెక్టును కేవలం కాంట్రాక్టర్ల కోసమో చేపట్టారని మాట్లాడడం ఏ రకంగా న్యాయమని అడుగుతున్నాను. వారు ఈ విధంగా మాట్లాడితే మేము గతాన్ని ప్రస్తావించవలసి ఉంటుంది. గతంలో వాళ్ల వైఫల్యాల గురించి గట్టిగా చెప్పవలసి వస్తుంది. గతంలో ఆ జిల్లాకి సంబంధించిన వ్యక్తి పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా ఉన్నా ఇప్పటికీ రెండు లక్షల మంది ఫ్లోరోసిస్‌తో బాధ పడుతున్నారు. కానీ వాళ్లు చేయలేకపోయారు. సరే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రా వాళ్ల పెత్తనం, ఆంధ్రా నాయ

కుల కనుసన్నలలో నడుచుకోవలసిన పరిస్థితి, చేయలేకపోయారు. మేము అర్థం చేసుకోగలం. కానీ కొత్త రాష్ట్రం ఏర్పడి, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక మంచి కార్యక్రమం తీసుకుంటే దాంట్లో కూడా రంధ్రాన్వేషణ చేయడం వారికి మంచిది కాదు. అధ్యక్షా, వాటర్ గ్రిడ్ మీద వారికి అనుమానం ఉంటే ఒక చర్చకి అవకాశం ఇవ్వండి, సావధానంగా సానుకూలంగా రెండు గంటలైనా సరే చర్చించి, వారి అనుమానాలను నివృత్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇటువంటి మంచి కార్యక్రమాలకు దురుద్దేశ్యాలను ఆపాదించడం వారికి మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యం.రంగారెడ్డి: వారికి నేను మొదలే చెప్పాను. ప్రాణహిత-చేవెళ్లతో అనుసంధానం చేయమని చెప్పాను. మీరు కాంట్రాక్టర్లకి ఇచ్చారు, వాళ్లు దొబ్బుకపోయారని అనడం లేదు. పదివేల టర్నోవర్ ఉన్నా ఫర్వాలేదు, నీవు పైపులకు ఓనరుగా ఉంటేనే టెండరు వేయాలనే రూలు పెడతారని నేను అనడం లేదు. ఆ మాట అనక ముందే మీరు అలా మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుని ప్రక్కన పెట్టే ప్రోగ్రాము ఏమైనా ఉంటే చెప్పమనండి. ఏడు వేల మెగావాట్లుంటే మనకి 160 టియంసిలు వస్తాయి, హైదరాబాదుకి 40టియంసిలు వస్తాయి, అందులో పది టియంసిలు మనం వాడుకోవచ్చు, 20టియంసిలు పరిశ్రమలకి ఇవ్వవచ్చు. వాటర్ గ్రిడ్ కంటే పెద్ద గ్రిడ్ అవుతుందని చెబితే వాళ్లు ఆవిధంగా మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

ఏదైనా నేను మాట్లాడిన దాంట్లో వారికి అనుకూలంగా లేకుంటే తలొంచి క్షమాపణ చెబుతాను. దళితులకు ఈ బడ్జెటులో కనీసం రూ.20 వేల కోట్లు ఈ సంవత్సరం పెట్టాలని, ఇంకా వేరే మార్గాలలోనైనా తెచ్చి పెట్టాలని, పాఠశాలల్లో చదివే యస్సీ, యస్టీ, మైనారిటీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను. రూ.100కోట్లు యాదగిరిగుట్టకి కేటాయించారు, చాలా సంతోషం. అలాగే మక్కా మసీదు, చార్మినార్‌కి, ఆ ప్రాంతంలో ఉండే ప్రజలకి, మెదక్ చర్చికి వంద కోట్ల చొప్పున ఇవ్వాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులకు ఒక మనవి. నా అనుమతితో ముఖ్యమంత్రి గారి తరపున పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె.టి. రామారావు గారు ఒక ప్రకటన చేయవలసిందిగా వాళ్లుకోరారు. ఆ ప్రకటన చేయవలసిందిగా శ్రీ కె.టి. రామారావు గారిని కోరుతున్నాను.

శ్రీ కె.టి. రామారావు: అధ్యక్షా, ఈ ప్రకటన నేను ముఖ్యమంత్రి గారి తరపున చాలా సంతోషంగా, సగర్వంగా చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలోని పంచాయీ రాజ్, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిదులను గౌరవ వేతనాల పంపునకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారి వివరణ.

(గౌరవ ముఖ్య మంత్రి గారి తరపున పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ కె.టి. రామారావు గారి వివరణ)

మన ప్రజాస్వామ్యపు, క్షేత్ర స్థాయిలో పంచాయితీ రాజ్, పట్టణ స్థానిక సంస్థలు కీలక పాత్రను పోషిస్తాయి. ఈ స్థానిక సంస్థలలోని ఎన్నికైన ప్రతినిధుల నుండి డిమాండ్ సుదీర్ఘంగా పెండింగ్ లో న్నప్పటికి. వరి అభ్యర్థనలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవాన్ని పెంచడానికి క్షేత్ర స్థాయిలో ప్రజలకు వారి సేవలను మెరుగుపరచే ఉద్దేశంతో దిగువ పేర్కోన్న విధంగా వారికి చెల్లించే గౌవర వేతనాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పంచాయితీ రాజ్ ప్రతినిధులకు సవరించిన గౌరవ వేతన రేట్లను తెలియపరిచే పట్టిక

| వరుస సంఖ్య | కేటగిరి | ప్రస్తుతం ఉన్న నెలవారీ గౌరవ వేతనం | సవరించిన నెలవారీ గౌరవ వేతనం |
|---|---|---|---|
| 1. | జిల్లా పరిషత్ చైర్ పర్సన్ | రూ. 7,500/- | రూ.1,00,000/- |
| 2. | జెడ్.పి.టి.సి సభ్యులు | రూ.2,250/- | రూ.10,000/- |
| 3. | మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు | రూ.1,500/- | రూ.10,000/- |
| 4. | ఎం.పి.టి.సి సభ్యులు | రూ.750/- | రూ.5,000/- |
| 5. | గ్రామ పంచాయితీ సర్పంచ్ | రూ.1000-1500/- | రూ.5,000/- |

పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులకు సవరించిన గౌరవ వేతన రేట్లను తెలియపరిచే పట్టిక

| వరుస సంఖ్య | కేటగిరి | ప్రస్తుతం ఉన్న నెలవారీ గౌరవ వేతనం | సవరించిన నెలవారీ గౌరవ వేతనం |
|---|---|---|---|
| 1 | మేయర్ | రూ.14000.00 | రూ.50,000.00 |
| 2 | డిప్యూటీ మేయర్ | రూ.8000.00 | రూ. 25,000.00 |
| 3 | కార్పొరేటర్లు | రూ.4000.00 | రూ.6000.00 |
| 4 | చైర్ పర్సన్ (ప్రత్యేక గ్రేడు) | రూ.10,000.00 | రూ.15,000.00 |
| 5 | ఇతర చైర్ పర్సన్లు అందరు | రూ.8000.00 | రూ.12,000.00 |
| 6 | వైస్ చైర్ పర్సన్ (ప్రత్యేక గ్రేడు) | రూ.5000.00 | రూ.7,500.00 |
| 7 | ఇతర వైస్ చైర్ పర్సన్లు అందరు | రూ.3,200.00 | రూ.5,000.00 |
| 8 | కౌన్సిలర్లు (ప్రత్యేక గ్రేడు) | రూ.2,200.00 | రూ.3,500.00 |
| 9 | ఇతర కౌన్సిలర్లు అందరు | రూ.1,800.00 | రూ.2,500.00 |

ఇందుకు సంబంధించి, రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి పెరిగిన రేట్లను అమలు చేయడానికి ప్రభుత్వం అవసరమైన ఆదేశాన్ని జారీ చేయబడుతుంది.

కె.చంద్రశేఖర్ రావు

1.00 మ. శ్రీ పోట్ల నాగేశ్వర రావు(స్థానికసంస్థలు-ఖమ్మం) : అధ్యక్షా, ఏ ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్ననూ మన రాష్ట్రంలో low growth రేటు పెరిగి పోతూ ఉంటుంది. బడ్జెట్‌లో ప్రాధాన్యతలను చూడాల్సిన అవసరం ఉంది. ఈ బడ్జెట్‌లో అంకెలు చాలా గణనీయంగా ఉన్నాయి. కానీ, ఆర్థికమంత్రి గారి గల్లా పెట్టె మాత్రం గళ, గళలాడడం లేదు. ఈ బడ్జెట్‌లో రూ.53వేల కోట్ల రూపాయలు ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కి చూపించారు. Asset creation కోసం చూపించినటువంటి నిధులు ఇక్కడ కేవలం రూ.15వేల కోట్లు మాత్రమే ప్లాన్ బడ్జెట్‌లో కనబడుతోంది. నేను గత బడ్జెట్ సమావేశంలో తెలియజేయడం జరిగింది. కానీ ఆర్థిక మంత్రి గారు ప్రతిపక్ష సభ్యుల సూచనలు లెక్కలోకి తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. మీరు అప్పులు తెచ్చుకోవాలంటే FRBM అడ్డు వస్తుందని చెప్పాను. ఈ నిధులు ఎలా వస్తాయి, ఏం చేయబోతున్నారని ప్రశ్నిస్తే, సమాధానం చెప్పలేదు. లేదు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు ఇస్తుందని తెలపారు. కానీ, నిన్న ఉపన్యాసంలో కేంద్రం నుండి మనకు రావాల్సిన నిధులు రాలేదని తెలిపుతున్నారు. మిగిలింది ఎవరంటే, నిధులు కావాలంటే ఆటోమెటిక్‌గా జనాన్ని బాదాలి. మీరు జనం నెత్తి కొట్టబోతున్నారా? అని అడిగితే సమాధానం చెప్పలేదు. ఏదీ చెప్పకుండా నిధులు ఎలా వస్తాయి. ఈరోజు కూడా అదే జరిగింది. పోయిన సంవత్సరం వ్యాట్ రూ.35వేల కోట్లు వసూలైతే, ఈ సంవత్సరం రూ.46,300కోట్లుగా మీరు పెట్టుకున్నారు. అంటే, రూ.11వేల కోట్లు పన్నుల ద్వారా ప్రజలమీద వేయబోతున్నారని ఈ బడ్జెట్ ద్వారా అర్థం అవుతుంది. పోనీ పెంచబోమని మీరు ఏమైనా హామీ ఇస్తారా? ఆ పరిస్థితి లేదు. రావాల్సినటువంటి పెరుగుదల అయినటువంటి రూ.11వేల నిధులు ఎలాగైతే వ్యాట్‌లో చూపించారో, దానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలని రూ.3,950కోట్ల ఆదాయ పెరిగే విధంగా మద్యం తాగించబోతున్నారని తెలిస్తోంది. రూ.3,950కోట్ల ఆదాయాన్ని అదనంగా మద్యం ద్వారా పొందాలని చెప్పి బడ్జెట్ లెక్కల్లో చూపిస్తున్నారు. ఇంతకంటే ప్రభుత్వ నీతి బాహ్యమేదైనా ఉంటుందా? ఇది Excise శాఖా? లేదా Excise and Prohibition శాఖా? కానీ ఇక్కడ Prohibition కనిపించడం లేదు. కేవలం Excise శాఖ మాత్రమే కనిపిస్తోంది. అధనంగా పెరిగిన ఆదాయం మందం కూడా ప్రజల ఆరోగ్యం మీద ఖర్చు పెట్టేటువంటి పరిస్థితిలో లేదు ఈ ప్రభుత్వం. కనీసం మీరు ఈ డబ్బుని తీసుకువచ్చి ఆరోగ్యం మీద కూడా ఖర్చు పెట్టడం లేదంటే ప్రభుత్వం సిగ్గుపడాల్సిన పరిస్థితి ఉంది.

టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి పెద్దల మాటలతో మాత్రం మేము ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేము. గౌరవ ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగ తీర్మానం మీద ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో మాట్లాడిన తీరు చూసి నన్ను నేను మరిచిపోయి, టిఆర్ఎస్ పార్టీ వాడినేమోననే భ్రమలో పడిపోయాను.

టిఆర్ఎస్ ఔచిత్యం గురించి, తెలంగాణ పొగడ్త గురించి బడ్జెట్ ప్రసంగంలో పది పేజీలు పెట్టారు. 2013-14లో పడిన వర్షాలకి, ఈ ప్రభుత్వం చెప్పే మాటలకి వ్యవసాయం మీద వారికి ఉన్నటువంటి శ్రద్ధ రెండు, మూడు ముక్కల్లో చెబుతాను. 2004-05లో వ్యవసాయ రంగం నుండి ఈ రాష్ట్రస్థూల ఉత్పత్తికి 25 నుండి 26శాతం Contribution ఉంటే, నిన్న 12శాతానికి వచ్చింది. అంటే -10.47శాతం తగ్గిపోయింది. మీరు రైతు ప్రాధాన్యతా ప్రభుత్వమని పరిశ్రమలు, సర్వీసెస్ మరియు వ్యవసాయమని మూడు రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. జిఎస్‌డిపికి 12శాతం వ్యవసాయం కాంట్రిబ్యూషన్ ఉంటే, 63శాతం పేద రైతులు గ్రామాల్లో నివసిస్తూ ఉంటే, రూ.1,03,000/- మీ per capita income? గ్రామాల్లో కల్లి పర్ క్యాపిటా ఇన్‌కమ్ ప్రకారం ఒక్కరికి ఆదాయం వచ్చిందా అనేది చూపిస్తారా? అని నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. హైదరాబాద్ నగరంలో లక్షా మూడువేల పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఉంటే ఆదిలాబాద్‌లో రూ.62వేలు ఉంది. అంటే అంత అసమానత ఉంది. ఈ అసమానతలని ప్రభుత్వం తగ్గించడానికి గ్రామాల్లో వ్యవసాయం మీద ఆధారపడినటువంటి 55శాతం వర్క్ ఫోర్స్‌ని ఆ లక్షా మూడువేలకు తీసుకుపోతున్నటువంటి చర్య ఒక్కటి కూడా ఈ బడ్జెట్‌లో లేదు. మీరు ఈ గ్రామాల్ని బంగారు తెలంగాణాగా ఎలా చేయబోతున్నారు అనేటువంటిది తెలియడం లేదు. గ్రామీణ తెలంగాణ గురించి మాట్లాడండి.

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 67ఏళ్లు దాటిపోతున్నప్పటికీ, గ్రామాల్లోని ఎస్సీ/ఎస్టీలు 50శాతం కూడా చదువుకున్నటువంటి పరిస్థితి లేదు. కనీసం వ్యవసాయం చేయలేనటువంటి పరిస్థితులున్నాయి. చదువుకొని ఎక్కడికైనా వెళ్లిపోదామని అనుకునే పరిస్థితి వస్తే కూడా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగా లేరు. ఇంగ్లీష్ మాధ్యమం ప్రవేశపెడుతున్నామని చెప్పారు మీరు. కానీ, అక్కడ ఇంగ్లీషు మాధ్యమం బోధించేవారు ఉన్నారా? ఒక్కరున్నారని చెప్పమనండి ఈ ప్రభుత్వాన్ని.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి (మైకు లేకుండా): సుమారు ఎనిమిది వేల మందిని ఉపాధ్యాయులను రిక్రూట్‌మెంట్ చేసిన విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా, ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలు చేశారు. కానీ, అక్కడున్నటువంటి ఉపాధ్యాయులనే ఇంగ్లీషు బోధించమని అన్నారు. అంటే, గ్రామాల్లో లిటరసీ పెరగడం లేదని

మీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే తెలియజేస్తున్నాను. వ్యవసాయానికి అనుబంధమైన వాటిల్లో బ్రహ్మాండమైన గ్రోత్ వచ్చింది. చేపల పెంపకంలో 11.4 శాతం పెరిగింది. విద్యుత్ రాయితీ ఇవ్వడం వల్ల కోళ్ల పెంపకం వెలిగిపోతుందని తెలియజేస్తున్నాను.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు బాగున్నప్పటికీ, వ్యవసాయం (-)గ్రోత్‌లోకి పోయిందని తెలియజేస్తున్నాను. పోయినసారి బడ్జెట్‌లో రూ.400కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అని కేటాయింపులు చేస్తే, ఇప్పుడు రూ.75కోట్లు చేయడం జరిగింది. అంటే, వ్యవసాయాన్ని ఎంత బాగుచేయబోతున్నారో, ఎంత పైకి తేబోతున్నారో ఒక్కసారి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈవేళ వ్యవసాయానికి సంబంధించిన పరిస్థితి ఇలా ఉంటే, భవిష్యత్తు తెలంగాణ బంగారు తెలంగాణ అవ్వదేమో అని అనిపిస్తుంది.

Food Security ఉంది, FCI Levy తీసేసింది. FCI Levy కేంద్ర ప్రభుత్వం వారు ఏదైతే తీసుకోవాలో అది కేంద్రం ఎత్తేస్తున్నట్లుగా ప్రకటించింది. FCI Levy అనేది లేకపోతే, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కాకపోతే, ప్యాడి కొనేవారే ఉండరు. MSP రాదు. కాంపిటీటర్ ఎవరు లేరు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ప్రభుత్వానికి రాకపోతే, మీరు రూ.75కోట్లు ఇచ్చి మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కి వస్తామని చెప్పేది ఏదైతే ఉందో ఇది సరిపోదు. మీరు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కాకపోతే, మార్కెట్‌లో ఇంకొక పోటీదారు ఎవరు ఉండరు. మరి వ్యాపారస్థులు ఏ ధర చెబితే ఆ ధరకు అమ్ముకోవాల్సిన అగత్యం రేపు రైతాంగానికి రాబోతోంది. దానిమీద ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే, నాకు తెలిసి గౌరవ ముఖ్యమంత్రి గారు FCI Levy కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసినట్లుగా ఏదో పత్రికల్లో చదివాను. కానీ, ఇంత చిన్న చర్యతో సరిపోదు. కేంద్ర ప్రభుత్వం లేవీని ఎత్తేయడమనేది మన రైతాంగం పాలిట శాపంగా మారబోతుంది. తక్షణమే మళ్లీ వచ్చే 6 నెలల క్రాప్ సీజన్ కల్లా ఈ సమస్య పరిష్కారం చేసుకోకపోతే ఈ ప్రభుత్వానికి చాలా ఇబ్బందులు వస్తాయని తెలియజేస్తున్నాను.

అట్లాగే ఈ గ్రామీణ ప్రాంతాలకి, పట్టణాలకి ఆదాయ మార్గాల్లో అసమానతలు తొలగించడానికి ఈ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, డబ్బు ఉన్నవాళ్ల మధ్య, పేదవారి మధ్య తారతమ్యం బాగా పెరిగిపోతుందని అనిపిస్తోంది. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో వ్యవసాయానికి సంబంధించి ఏమి చర్యలు తీసుకోవాలో నాకు కూడా తెలియడం లేదు. కానీ, సూచనలు ఇవ్వడానికి కూడా ఏమీ తెలియడం లేదు. 62శాతం మంది రైతులు ఒక హెక్టారు లోపు సేద్యం చేస్తున్నారు. 25శాతం లోపు రైతులు రెండు హెక్టార్లో సేద్యం చేస్తున్నారు. ఇది Un-Economical, ఎంతవరకు ఏదో వర్షం పడితే పత్తి విత్తనాలు పెట్టి వస్తున్నారు తప్ప, viable వ్యవసాయం చేయడం లేదు. viable వ్యవసాయానికి సరిపడా భూమి కాదు, భూమి సరిపోనందువల్ల ఫామ్ మెకానైజేషన్‌కి వెళ్లలేకపోతున్నాడు. మీరు ఇచ్చేటువంటి పాలీ హౌజ్ గానీ, డ్రిప్ ఇరిగేషన్ గాని తీసుకోవాలంటే అతనికి శక్తి చాలడం లేదు. నిజామాబాద్ జిల్లాలో అంకాపూర్ అనే గ్రామం ఉంది. వ్యవసాయ విత్తనం కోసం అక్కడున్నటువంటి వ్యవసాయదారులకి ఎంత సపోర్టు దొరుకుతుందో ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయంపై ప్రతిపక్ష సభ్యులు చిన్న, సన్నకారు రైతులు డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోగలుగుతారా అని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వం ఆలోచన చేసి ఏవిధంగానైతే ఇదివరకు ఒక హెక్టారుకు సబ్సిడీ ఇచ్చేవారో ఇప్పుడు దాని రేటు పెంచినప్పటికీ కూడా మేము ఎస్సీ/ఎస్టీలకు వందశాతం, బిసీలకు 90శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. అదే క్రమంలో చిన్న, సన్నకారు రైతులకు కూడా 90శాతం సబ్సిడీ ఇస్తున్నాము. కాబట్టి చిన్న, సన్నకారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌లో చాలా రాయితీలు ఇస్తున్నాము. ఆ రాయితీని ఉపయోగించుకొని రైతు బాగుపడే అవకాశం ఉంటుంది. వారన్నట్లుగా తెలంగాణ ప్రాంతమంతా బోరు బావులు వెలిసినవి కాబట్టి చిన్న, సన్నకారు రైతులు కూడా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే అవకాశం కలుగుతుంది.

జిఎస్‌డిపిలో వ్యవసాయ పాత్ర ఏమిటని వారన్నారు. వారికి తెలుసు ప్రభుత్వం వచ్చింది మొన్న, మొన్ననే. క్రితంసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిస్థాయి బడ్జెట్ కాదు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్ వచ్చింది. వర్షాభావం కాస్త తోడయింది. అయినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతును అన్నివిధాల ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటుంది. డ్రిప్ ఇరిగేషన్‌లో గాని, స్ప్రింక్లర్‌లో గాని, పాలీ హౌజ్‌లో గాని ఉద్యానవనంలోగాని, వ్యవసాయంలో గాని, ఫాం మెకనైజేషన్‌లో గాని అన్నివిధాల చర్యలు తీసుకుంటాం. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ మీద కూడా అంత బయపడాల్సిన అవసరం లేదు. తప్పని సరిగా రైతుకు మినిమమ్ సపోర్టు ప్రైస్ ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తాం. ఎక్కడా కూడా రైతు తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి రాకుండా అన్ని విధాల గట్టి చర్యలు తీసుకుంటాం.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా, ప్రభుత్వం ఇవ్వడం లేదు, చేయడం లేదని అనడం లేదు. viable అయ్యేటువంటి చర్యలు

కావు అని చెబుతున్నాను. 85శాతం మంది రెండెకరాల హెక్టార్ల లోపు వ్యవసాయం చేస్తున్నారు. Un-Economical గా ఉంటుందనే విషయాన్ని సభ దృష్టికి, మీద్వారా మంత్రి గారి దృష్టికి తెచ్చాను తప్ప, నేను మీరేమి చేయడం లేదని అనడం లేదు. సరిపడా చేయడం లేదనేది అంటున్నాను.

తెలంగాణాలో హైదరాబాద్, రంగారెడ్డి మరియు మెదక్ మూడు జిల్లాలది కలిపి జిఎస్‌డిపి క్రింద 48శాతం అయితే, మిగిలిన ఏడు జిల్లాలది 52శాతం ఉంది. అంటే సంపద ఎట్లా పంపిణీ చేయబడుతోంది. ఈ మూడు జిల్లాల్లోని ప్రజలు 48శాతాన్ని సంపదను పంచుకుంటుంటే, మిగతా ఏడు జిల్లాలు 52శాతం సంపదను పంచుకునేటువంటి పేదరిక పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయని చెప్పదలచుకున్నాను. ఎలాగైతే వెనుకబడిన జిల్లాలకు BRGF impose చేసిందో, అలాంటి పథకాలు ఆ ఏడు జిల్లాల్లో పెట్టడానికి మీదగ్గర ఏమైనా పథకాలు ఉన్నాయా? లేదంటే మీరు చెబుతున్నటువంటి పర్ క్యాపిటా ఇన్‌కమ్ లక్షా మూడు వేలల్లో సగం లేనటువంటి ఆదిలాబాద్ జిల్లాను ఆదుకోడానికి మీదగ్గర ఏమైనా పథకాలున్నాయా అని నేను అడుగుతున్నాను. అంటే, ప్రభుత్వ లెక్కలు గాని, ఆర్థికాభివృద్ధి సూచీలు గాని, ఈ ప్రభుత్వం లెక్కల్లోకి తీసుకోవడం లేదా? అనేటువంటి అనుమానం కలుగుతుంది. అంటే, వాటిని కాన్‌సంట్రేషన్ చేసి ఎలా తీసుకుపోవాలి, ఆ జిల్లాలని ఏవిధంగా అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలనే దానిలో ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలుస్తోంది.

1.20 మ. అధ్యక్షా, పారిశ్రామిక రంగంలో మీరు చేపట్టిన చర్యలు బాగానే కనబడుతున్నాయి. కాని ఇక్కడ ఒక కీలకమైన ఆటంకం ఏర్పడుతున్నది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ పెద్ద ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. ఇక్కడినుంచి అటు మహారాష్ట్రకు, ఇటు కర్నాటకకు, అవశేష ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఉత్పత్తులు పంపించడం జరిగింది. ఇప్పుడు హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి పంపడానికి వయబిలిటీ లేదు. డబుల్ టాక్సేషన్ వస్తుంది. కాబట్టి హైదరాబాద్‌లో ఇకమీదట వస్తు తయారీ ప్రక్రియ కొనసాగడం కష్టమవుతుంది. ఇప్పటికే కొనసాగుతున్న పరిశ్రమలే ఇబ్బందులకి గురవుతున్నాయి. ఒక ఉదాహరణ చెప్పుకోవాలంటే హైదరాబాద్ నుంచి మైదా, గోధుమ పిండి లారీ లోడ్ యానాంకి వెళుతుంటే తెలంగాణాలో 5% VAT చెల్లించి యానాంకి వెళ్లాలి. కాని ఆంధ్రా చెక్‌పోస్టు లారీని ఆపి, అక్కడ మరొక 5% VAT చెల్లించమంటారు. ఇలా అయితే వ్యాపారం ఎలా కొనసాగుతుంది? హైదరాబాద్ కేంద్రంగా వస్తువులు తయారయ్యే పరిస్థితులు ఇకమీదట కనిపించవు. అందుకని దీనికి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. ఇక్కడ నెలకొని ఉన్న పరిశ్రముల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉంది. పరిశ్రమలకు మంచి రాయితీలే ప్రకటించారు. కాని పరిశ్రమలు ఇప్పటికే సిక్ అయి ఉన్నాయి. విద్యుత్ కోతలు ప్రకటించారు. అలాగే పరిశ్రమలకు పవర్ హాలిడేస్ అన్నారు. వారంలో ఇన్ని రోజులు మాత్రమే నడవాలి, నెలలో ఇన్ని రోజులు నడవాలి అని ఆంక్షలు విధించారు. ఈ షరతుల వల్ల రాష్ట్రంలో చాలా పరిశ్రమలు కుంటుపడిపోయాయి. వాటిని పునరుద్ధరించడానికి ఏవైనా చర్యలు తీసుకుంటున్నారా? వారు చెల్లించవలసిన బ్యాంకు బకాయిలు NPA లు అంటే Non-Performing Assetsగా మారిపోయి, వ్యాపారస్తులంతా విలవిల్లాడి పోయారు. వారికి అవసరమైన సెక్యూరిటైజేషన్ విషయంలో ప్రభుత్వం ముందుకి రావాలని కోరడం కూడా జరిగింది. కానీ రాలేదు. దాని కారణంగా అనేక పరిశ్రమలు మూతబడినాయి. ఈ పరిస్థితుల వల్ల పారిశ్రామిక వృద్ధి ఎలా కొనసాగుతుందని మీరు ఆశించారు అని నేను అడుగుతున్నాను.

ఇక మిగిలింది సర్వీసెస్ రంగం. మీరు ఏమి చేసినా, చేయకపోయినా అది జరుగుతూనే ఉంటుంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో పనిలేని రంగం అది. 62% కంట్రిబ్యూషన్ ఇస్తున్నటువం టి రంగం సర్వీసెస్ సెక్టర్ అధ్యక్షా. ఆ సెక్టారు మీద మీరు పెద్ద నమ్మకాలు పెట్టుకొని, ఎక్కువ ఆశపడి ముందుకు పోతున్నారు. దానివల్ల భవిష్యత్తులో మీకు వచ్చే ప్రమాదాలు ఏమిటంటే ఏ సివిలైజ్డ్ సొసైటీ అయినా సరే, వ్యవసాయం సరిగా లేనప్పుడు మనుగడ ప్రశ్నార్థకంగానే మిగులుతుంది. అందుకని మీరు పట్టించుకోవలసిన రంగాన్ని పట్టించుకోవడం లేదు అని ఈ ప్రభుత్వానికి నేను గుర్తుచేస్తున్నాను. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం గురించి చెప్పాలంటే, ఎవరికి పడితే వారికి ఇళ్లు కట్టిస్తున్నారు. కులాల వారిగా ఇళ్లు ఇస్తున్నారు, స్థలం ఇస్తున్నారు, డబ్బులు కూడా ఇస్తున్నారు. ఇల్లు లేని పేదవాడికి ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చి, తప్పుతున్నారని నేను అంటున్నాను. పోయిన సారి గృహ నిర్మాణ రంగానికి వెయ్యి కోట్లు పెట్టారు, కాని ఈ సంవత్సరం కేవలం రూ.390 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంకా పాత బకాయిలు కూడా ఉన్నాయి. ఈ రూ.391 కోట్లతో మీరు ఎవరికి ఇళ్లు కట్టిస్తారు సార్ ?

మిషన్ కాకతీయ మన గౌరవ ముఖ్యమంత్రిగారి brain child అనవచ్చు. ఇప్పుడు ఎవరు మాట్లాడుకున్నా మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్ ఈ రెండిటి గురించి మాట్లాడుకోవలసిందే. మిగతా పథకాలు ఎలాగూ లేవు కాబట్టి. రూ.1835 కోట్లు కేటాయించారు. కాని ప్లాన్ బడ్జె ట్‌లో చూపించింది మాత్రము రూ.1173 కోట్లు మాత్రమే.

మిగతా మొత్తాలు RIDF, AIBP క్రింద వస్తాయని చెప్పారు. ఏడాది ముగిసే సమయానికి రాలేదు అని చెబితే, చెరువుల పరిస్థితి ఏమిటి సార్? ఇన్ని వేల చెరువుల పునరుద్ధరణ అని చెబుతూ, మీరు రూ. 1835 కోట్లు చూపించి, చివరికి రూ.1173 కోట్లు కేటాయించారు. 260 TMCల నీరు ఆపాలి. ఇక వాటర్ గ్రిడ్ గురించి మాట్లాడుకుంటే, నాలుగు ఏళ్లలో రూ.26,000 కోట్లు ఖర్చు పెట్టాలి. కాని ఈ సంవత్సరం కేటాయించింది మాత్రం రూ.4000 కోట్లు మాత్రమే. ప్రజలకు నీళ్ల ఇవ్వకపోతే ఓట్లు అడగమని చాలా మాటలు చెప్పారు. రూ.26,000 కోట్లు ఎప్పుడు వస్తాయి? ఈ సంవత్సరానికి రూ.4000 కోట్లు ఇస్తే, పూర్తిగా ఖర్చు పెట్టడానికి ఇంకా మీకు నాలుగేళ్ల సమయం ఉంది. ఇలా ప్రతి ఏడూ నాలుగువేల లెక్కన పెడితే, ఎప్పటివరకు పూర్తి చేస్తారు? ఈ లోపు సిమెంటు, ఇతర పదార్థాల ధరలు పెరిగి, రూ.26,000 కోట్ల ప్రాజెక్టు రూ.30,000 లేక రూ.36,000 కోట్లకు చేరుకుంటుంది. ఆ రకంగా చూస్తే మీరు ఓట్లు అడగకుండా ఉండే పరిస్థితి వచ్చేలా ఉంది. మాట నిలబెట్టుకుంటారనే నేను చెబుతున్నాను. ఇలా నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయించు కుంటూపోతే మీరు గమ్యం ఎప్పటికి చేరుకుంటారు?

VAT గురించి చెప్పాలంటే పోయిన సారి రూ.35,000 కోట్లు వచ్చింది, మరి ఈ సంవత్సరం రూ.46,000 కోట్లు అన్నారు. ఎలా వస్తుంది సార్? అంటే ఒక్క VAT మీదనే మీరు రూ.11,000 కోట్ల రూపాయలు చూపుతున్నారంటే, ఖచ్చితంగా ప్రజల మీద భారం వేయబోతున్నట్లే అని తెలుస్తోంది. ఎందుకంటే సాధారణ పరిస్థితులలో రూ.11,000 వేల కోట్ల రూపాయల పెరుగుదల సాధించడం సాధ్యం కాదు. VAT తో బాటు, రిజిస్ట్రేషన్ చార్జీల మీద భారం రూ. 3,500 కోట్లు వేసే ఆలోచన కనిపిస్తోంది. ఇలా అయితే ప్రజల పరిస్థితి ఏమిటి సార్? వారి ఆదాయం పెరగకుండా, పన్నులు పెంచితే ఎలా? ప్రభుత్వం కాస్త ఆలోచించాలి. కరువు ఒకవైపు, మరొకపక్క వర్షాభావ పరిస్థితులు. వీటి మధ్య మూలిగే నక్క మీద తాటికాయ కాదు, ఈతకాయ పడినా వారు భరించే స్థితిలో లేరు. అందుకని ఈ రూ. 11,000 వేల కోట్ల రూపాయల భారం ప్రజల మీద వేయవద్దని నేను కోరుకుంటున్నాను. మీ సొంత వనరులనుంచి ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. ఇకపోతే ఎక్సైజ్ రంగం. ప్రభుత్వం ప్రజలను తాగమని ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తోంది. లోటు బడ్జెట్ రూ. 17,000 కోట్లు ఉన్నట్లు కనిపిస్తోంది. VAT లో రూ.11,000 కోట్ల లోటు కలుపు కుంటే, మీ దగ్గర రూ.28,000 కోట్ల రూపాయలు లేనట్లే లెక్క. దానికి రూ.4,000 కోట్లు ఎక్సైజ్‌ది కలిపితే మొత్తం రూ.32,000 కోట్లు మీ దగ్గర లేవని తెలుస్తుంది. మీరు ఇచ్చిన ప్లాన్ బడ్జెట్ రూ.53,000 కోట్ల రూపాయలలో, రూ.1617 వేల కోట్ల రూపాయలు మాత్రమే కనిపిస్తోంది. ఆ డబ్బులే తెలంగాణలో సంపదని సృష్టించడానికి ఉపయోగపడే పరిస్థితి కనబడుతోంది. మనకి ఇంకా FRBM సవరణలు రాలేదు. ప్లానింగ్ కమిషన్ హాఫ్ పర్సెంటు బారో చేసుకోవచ్చు అని చెప్పినా, ఇప్పుడున్న 3% లెక్కన చూస్తే తెలంగాణ రాష్ట్రం రూ. 2,000 కోట్లు అప్పు చేసే పరిస్థితి కనబడుతుంది.

మరి హైదరాబాద్‌ని విశ్వ నగరం అంటున్నాం. GHMCవారు రూ. 1650 కోట్లు అడిగితే, మీరు రూ. 250 కోట్లు ఇచ్చారు. మరి దీనితో అభివృద్ధి ఎలా సాధ్యం? అలాగే పవర్ సెక్టార్. రూ.7,400 కోట్లు ఇచ్చారు. వ్యవసాయ సబ్సిడి ఎంత, పవర్ కొనుగోలు కోసం ఎంతవుతుంది చెప్పండి? సంపద సృష్టికోసం ఎంత మిగులుతుంది? కేపిటల్ ఇన్వెస్ట్‌మెంటు, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసం డబ్బు మిగలదనిపిస్తోంది. కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసం రూ.7,400 కోట్లు ఇచ్చామని చెప్పారు. కాని దీంట్లో రూ.7,000 కోట్ల వరకు పవర్ పర్చేజ్ మరియు పవర్ సబ్సిడీ కోసమే ఖర్చవుతుంది. రాబోయే నాలుగేళ్లలో మీరు పవర్ కట్ లేని రాష్ట్రంగా ఎలా తీర్చుదిద్దుతారు? ఎలా పూర్తి చేయగలుగుతారు? విద్యా రంగంలో చూస్తే, గౌరవ మంత్రిగారు చాలా అనుభవజ్ఞులు. ప్రభుత్వం భేషజానికి పోయింది. అధికారులు తప్పుదారి పట్టించారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో కూడా తప్పటడుగు వేశారు. అయినా దానిని సరిదిద్దుకోవడానికి చర్యలు తీసుకోవడం లేదు. గౌరవ ముఖ్య మంత్రిగారి ఉపన్యాసంలో చూస్తే, వీరు కోర్టులకి పోతారని ఆక్షేపించారు. కోర్టులకి ఎందుకు వెళ్లకూడదు? మీరు చెప్పింది వినాలా? రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ మీ కనుసన్నల్లోనే నడవాలని మీరు కోరుకుంటున్నారా? ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టి కోర్టులకి పోయారు. మీరు చెప్పిన కోళ్ల ఫారాలలో ఉన్న కాలేజీలు మీరు చెప్పిన 125 కాలేజీల్లో ఉన్నాయి. చూసుకోండి ఒకసారి. వైస్ ఛాన్సలర్ ఎంత అవినీతికి పాల్పడ్డాడో తెలుస్తుంది. ఒకసారి 125 కాలేజీలు తప్పులులేవని ఇచ్చేసిన తరువాత, అందులోకి వెళ్లి పరిశీలిస్తే, మన ప్రభుత్వం తప్పు చేసిందని ఫీలింగ్ వస్తుందని చెప్పి, మీరు ఒక్క అడుగు కూడా వేయడం లేదు. ఎన్ని తప్పులు జరిగాయో నేను చెప్పగలను. మీరు కోళ్ల ఫారాలు అని చెప్పిన కాలేజీలకు పర్మిషన్లు ఉన్నాయి. ఎక్కడైతే మీరు బిల్డింగులు లేవని చెప్పారో వాటికి కూడా పర్మిషన్లు ఇచ్చారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ యొక్క పర్మిషన్ ఉన్న కాలేజీలు కూడా మూతపడే పరిస్థితి తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం సక్రమంగా ఎక్కడ నడుస్తున్నది?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఈ రోజు ఉదయమే ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన ఒక ప్రశ్న పైన సభకు పూర్తి సమాచారం ఇవ్వడమే కాకుండా, గౌరవసభ్యులు లేవనెత్తిన అనేక అంశాలకు నేను జవాబు చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి ఏ రకమైన భేషజం లేదు. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలు పెంచాలనే ఆలోచనతో ఉంది. తెలంగాణలో చదువుకున్న ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి రాష్ట్రంలోనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇతర విద్యార్థులతో పోటీపడాలని, ఆ పోటీలో నిలదొక్కుకునే అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నదే మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. వారు పదేపదే ఒక మాట అంటున్నారు. మేము 163 కాలేజీలను disaffiliation చేసాము మీరు అనుమతి ఇచ్చిన 125 కాలేజీలలో కూడా అనేక అవకతవకలు జరిగాయి అనే మాట వారు లేవనెత్తడం జరుగుతున్నది. ఆ విషయంలో వారితో నేను ఏకీభవిస్తున్నాను.

1.40 ప. ఆ విషయంలో నేను వారితో ఏకీభవిస్తున్నాను. మేము 125 కళాశాలల యొక్క ఇన్‌స్పెక్షన్ చేశాము. 163 కళాశాలలకు సంబంధించిన disaffiliation కాబడిన కళాశాలల యొక్క సమాచారంతో పాటు, 125 కళాశాలలు మొత్తం కలిపి 288 కళాశాలల యొక్క పూర్తి సమాచారాన్ని నేను ప్రభుత్వపరంగా ఆన్‌లైన్‌లో పెట్టబోతున్నాను. ప్రభుత్వం ఎక్కడా తప్పు చేసినట్లుగా మీరు గమనిస్తే, ఆ సమాచారాన్ని మాకు ఇవ్వండి. మేము తప్పకుండా భేషజానికి పోకుండా సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తాము కానీ, మాటి మాటికీ ప్రభుత్వాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేయడం సరైనది కాదు. సభ్యులు శ్రీ నాగేశ్వరరావు గారికి ఈ విషయం తెలియనిది కాదు. ఆయన కూడా ఒక ఇంజనీరింగ్ కళాశాలకు ఓనరే. వారికి కొంత బ్యాక్‌గ్రౌండ్ ఉంది. నాకంటే ఎక్కువ సమాచారం ఆ ఇంజనీరింగ్ కళాశాలల పైన వారికి ఉంది కానీ, మేము ఏదో తప్పు చేస్తున్నామన్నట్లుగా సభను తప్పుదోవ పట్టించడం సమంజసం కాదు. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని మాకు ఇవ్వండి. తప్పకుండా దానిని క్రాస్ వెరిఫై చేసి, సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తాము కానీ, కాంప్రమైజ్ కామని ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, రెండు, మూడు అంశాలు గౌరవ మంత్రిగారికి గుర్తు చేసి, ముందుకు వెడతాను. నేనేమి విమర్శించను. అధ్యక్షా, ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల సుమారు 22,000 మంది ఫ్యాకల్టీ మెంబర్లు రోడ్డున పడే పరిస్థితి ఉంది. అంటే, క్రొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక గొరిల్లా దాడి చేశారు. నేను చెప్పి చెక్ చేయమని అనడం లేదు. అంటే, ప్రయారిటీలు మారాయి.

(అంతరాయం)

నేను చెపుతున్నాను వినండి సార్. మీరేమీ అంత ఉలికి పాటు పడకండి. అంతకు ముందు కూడా...

శ్రీ కడియం శ్రీహరి : నేను గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మీరు రెండు ఇంజనీరింగు కళాశాలలను నడుపుతున్న అధిపతిగా మీ ఇంజనీరింగ్ కళాశాలలకు ఉన్న పేరు ప్రఖ్యాతులు తెలిసిన వ్యక్తిగా, నేను గతంలో వారి కళాశాలలకు వెళ్ళిన సందర్భాలు కూడా ఉన్నాయి. మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యార్థులు ఎవరైతే ఉత్తీర్ణులై బయటకు వస్తున్నారో, వారికి ఈ రోజున క్యాంపస్ రిక్రూట్‌మెంట్ తెలంగాణ రాష్ట్రంలో లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో క్యాంపస్ సెలెక్షన్స్ లేకుండా పోయాయి. కారణం ఏమిటో మీకు తెలియదా? ఒక ఇంజనీరింగ్ కళాశాల నడుపుతున్న యజమానిగా ఎందుకు మన రాష్ట్రంలో క్యాంపస్ సెలెక్షన్స్ తగ్గాయి? చివరికి ఇంజనీరింగ్ ఉత్తీర్ణులైన పిల్లలు ఉద్యోగాలు లేక వాచ్‌మెన్, హోంగార్డు, కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ప్రతి చిన్న ఉద్యోగానికి కూడా ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకుంటున్న తీరు చూస్తుంటే, మనకు చాలా బాధ కలుగుతుంది. మా ఉద్దేశం అంతా ఇంజనీరింగ్ చదివిన ప్రతి విద్యార్థి దేశంలో ఎక్కడైనా ఒక ఉద్యోగం సంపాదించుకునే విధంగా క్రెడిబులిటీ ఉండాలన్న ఉద్దేశమే తప్ప, మరొకటి లేదు. మీరు ఎంతసేపు మేనేజ్‌మెంటు యాంగిల్ నుంచి మాట్లాడవద్దు. ఒకసారి ఆ కోణం నుంచి బయటకు వచ్చి, ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రమాణాలు ఏ రకంగా ఉన్నాయి, ఫ్యాకల్టీ ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయి? మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏ రకంగా ఉందో ఒకసారి మీరు పరిశీలించి, మనకు ఎక్కడ అన్యాయం జరిగిందో మీరు మాకు గైడ్ చేస్తే తప్ప, యాజమాన్యం తరఫున వకాల్తా పుచ్చుకుంటే నేను చేసేది ఏమీ లేదు.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : సార్, నేను ఇంక మాట్లాడను లెండి. ఎందుకంటే, బాగా ఉలిక్కి పడుతున్నారు. నా కళాశాలను మూసివేయడానికి నిర్ణయం తీసుకున్నాను. రాబోయే సంవత్సరానికి అప్రూవల్ ఇవ్వకపోతే, నేను నా కళాశాలను మూసి వేయాలని నిర్ణయించుకున్నానని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. దాని గురించి నేను బాధపడడం లేదు.

అధ్యక్షా, ఈరోజున వెల్ఫేర్‌కు సంబంధించి చూసినట్లయితే, ఈ రాష్ట్రంలో బి.సి.లు 60 శాతం ఉన్నారు. రూ.2,172కోట్లు బి.సి.ల సంక్షేమానికి కేటాయించారు. ఇది గొప్పగా అనుకుందామా సార్? అధ్యక్షా, రూ.1100కోట్లు 12 శాతం జనాభా కలిగినటువంటి మైనారిటీ వెల్ఫేర్‌కి మనం కేటాయించినప్పుడు 60 శాతం జనాభా కలిగిన వారికి రూ.2,172కోట్లు ఇస్తే బాగా చేసినట్లా సార్?

శ్రీ కడియం శ్రీహరి : బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ఇచ్చే కేటాయింపులు మనం ఆయా వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, వెనుకబాటుతనాన్ని ఆధారంగా చేసుకుని చేశాము కానీ, జనాభా ప్రాతిపదికన కాదు. దయచేసి మీరు ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మనది ఒక రకంగా సోషలిస్టిక్ అప్రోచ్. పేదవారు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఎవరైతే ఉన్నారో, వారిని ఇతర వర్గాలు ఎవరైతే ఉన్నారో, వారితో సమానంగా పైకి తీసుకురావడానికి బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి తప్ప జనాభా ప్రాతిపదిక పైన ఉండవు.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో 1956వ సంవత్సరం ప్రాతిపదిక పెట్టుకున్నారు. కోర్టులో పరిస్థితి బావుండలేదని చెప్పి తెలిసిన తరువాత చేశారు. మీరు చేసిందే చెప్పాలి. మీరు మంచి చేస్తే మంచి చెపుతాము, చెడు చేస్తే చెడు చెపుతాము. మీరు అంగన్‌వాడీకి ఇచ్చారు, జీతాలు పెంచారు మంచి జరిగింది. ఇది ఒక పొలిటికల్ నిర్ణయం అనుకోండి, దీనిని నేను ఏమీ అప్రిషియేట్ చేయడం లేదు. ఈరోజు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిల ఆక్రన్షణ, విక్రన్షణ పథకాలు చాలా ఉంటాయి. మీరు ఖచ్చితంగా మంచి పనులు చేశారు, నేను దానిని అప్రిషియేట్ చేస్తున్నాను.

శ్రీ కె.టి. రామారావు: గౌరవ సభ్యులు ఈ రోజు సర్పంచులకు సంబంధించి గౌరవ ఎంపిటిసిలకు, జెడ్‌పిటిసిలకు, సర్పంచులకు సంబంధించి మాట్లాడారు. వారు ఎంతో కాలంగా పోరాటాలు చేసి, వేతనాలు పెంచాలని ఏదైతే కోరిక కోరుతున్నారో, దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సానుకూల నిర్ణయం తీసుకుని, వారి గౌరవాన్ని, బాధ్యతని పెంచే దిశగా ఒక నిర్ణయం తీసుకున్నారు. నేను గౌరవ సభ్యులను సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మేము సానుకూల నిర్ణయాలు తీసుకుంటే, మాకు మద్దతు పలుకుతామని ఆయన ఇప్పుడే చెప్పారు. మరి ఇంత మంచి నిర్ణయం తీసుకుని, ఈరోజు గౌరవ ప్రజా ప్రతినిధులందరికీ గౌరవం పెంచే విధంగా ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తే, ఆక్షణ, విక్షణ అంటూ మాట్లాడడం మంచిది కాదు. ఎందుకంటే, అది హుందాగా లేదు.

ఇక రెండవ అంశం ఏమిటంటే, వారి పార్టీ ఏమైనా ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నదా అని తమ ద్వారా నేను గౌరవ సభ్యులను సూటిగా అడుగుతున్నాను. వారి పార్టీ ప్రతినిధిగా మాట్లాడితే, మరి ఈ ప్రతిపాదన పట్ల వారికి ఏమైనా విముఖత ఉందా, లేక వారి నాయకుడు ఏమైనా ఆ రకంగా చెప్పమన్నారా? లేదంటే, ఈ రకంగా ఒకరిని అవమానించడం మంచిది కాదు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడి ఇంత దూరం వచ్చాము. వారందరూ కూడా ప్రజల చేత స్థానిక సంస్థలు అన్న పేరు మీద ఎన్నుకోబడిన వారే. ఈరోజు ఈ రకంగా ఆకర్షణ, వికర్షణ అనే మాటలతో వారిని అవమానించడం మంచిది కాదు. పెద్దలు నాగేశ్వర రావు గారు ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని నేను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఫీజు రీయింబర్సుమెంటు విషయంలో 1956వ సంవత్సరాన్ని వదులుకుని, మళ్ళీ పాత పద్ధతిలో 371-డి కి వచ్చారు. భారతదేశానికి ఒక రాజ్యాంగం ఉంది. దానికి కట్టుబడి ప్రభుత్వ పరిపాలన సాగాలని పాలకులకు తెలియదా అని తమ ద్వారా అడుగుతున్నాను. కోర్టులో 1956 ప్రాతిపదిక అని పెట్టుకుని, ఆ తరువాత సొరకాయ అంటే – తెలంగాణ ప్రజలని, ఆనపకాయ అంటే ఆంధ్రాప్రాంతం వారు అనే పద్ధతికి వచ్చేశారు. అందుకని, అధ్యక్షా, ఈ ప్రభుత్వం భేషజాలకు పోకుండా, చట్టం, రాజ్యాంగం ప్రకారం వెళ్ళండి. ఎవరిని డైరెక్టు చేసే పరిస్థితి అయినా రాజ్యాంగం ప్రకారం జరగాలి. అందుకని, స్వచ్ఛ భారత్ అనేది భారతదేశంలో నినాదంగా ఉంది. తెలంగాణలో సుమారు 52 లక్షల నివాసాలు ఉన్నాయి. అందులో సుమారు 15 లక్షల మరుగుదొడ్లు ఉన్నాయి. 37 లక్షల మందికి మరుగుదొడ్లు లేవు. అవి ఎక్కడైనా చూపించారా? అందరూ చీపుర్లు పట్టుకుని, బజార్లో ఫోటోలు తీయించుకున్నాం. పత్రికలలో స్వచ్ఛభారత్ పేరుతో పాల్గొన్న శాసన మండలి సభ్యులు అని వచ్చాయి. చీపురు పట్టుకుని ఫోటో దిగి, స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న శాసన మండలి సభ్యులు అని స్పష్టంగా పత్రికలలో వార్త వచ్చింది. ఆదే చెప్పుకుంటున్నాను.

అధ్యక్షా, హరిత హారం అనే పెద్ద పథకం పెట్టారు. అసలు మొక్కలు ఎక్కడ వేస్తారు? అటవీ హక్కుల క్రింద మనం గిరిజనులకు భూములు ఇచ్చాము. డీ-ఫారెస్టేషన్ ఏదైతే జరిగిందో, అందులో మొత్తం అటవీ హక్కుల క్రింద ఆ నాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు అటవీ హక్కుల పట్టాలు ఇచ్చిన తరువాత, ఇప్పుడు మనం ఆ భూములను లాక్కుని మొక్కలు వేయబోతున్నామా? లేక ఏ భూములలో వేయబోతున్నాం. ఒక్కొక్క మొక్కకి రూ.7.93 పైసల చొప్పున నాలుగు సంవత్సరాలలో 230కోట్ల మొక్కలు వేస్తామని మీ ప్రభుత్వం చెపుతోందే, ఏటా సుమారు రూ.600 కోట్లు ఇస్తే, తప్ప మీరు నాలుగు సంవత్సరాలలో అన్ని మొక్కలు నాటలేరు. ఇందులో మీరు ఇచ్చింది కేవలం రూ.300 కోట్లు మాత్రమే. ఏ విధంగా పూర్తి చేస్తారు? ఈ మాటలు ఎంతవరకు పోతాయి? మాటలని కొద్దిగా అన్నా కంట్రోలు చేసుకోండి. చేతలలో మన ప్రభుత్వం ఫలితాలు చూపించే దిశగా అడుగులు వేసేటట్లుగా ఈ బడ్జెటులో సవరింపులు చేసుకోమని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, ఒకసారి గౌరవ సభ్యులు 230 కోట్ల మొక్కలను మూడు సంవత్సరాలలో సంవత్సరానికి మేము ఒక టార్గెట్ తీసుకోవడం జరిగింది. ప్రతి నియోజక వర్గంలో సుమారు 40 లక్షల మొక్కలు నాటాలనేది ప్రతి ఒక్కరికి తెలుసు. ఇక రెండవ విషయం ఫారెస్టు ఏరియాలు, నాన్ ఫారెస్టు ఏరియాలు ఉన్నాయి. ఫారెస్ట్ ఏరియాలో డీ-గ్రేడ్ అయినటువంటివి మొదటగా గుర్తించి, మూడు సంవత్సరాలలో వందకోట్ల మొక్కలు పెట్టాలని, ఫారెస్టేతర ప్రాంతాలను కూడా గుర్తించి, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారి దగ్గర నుంచి కూడా నివేదికలు తెప్పించుకుని, అక్కడ మూడు సంవత్సరాలలో సుమారు 120 కోట్ల మొక్కలు పెట్టడం, జిహెచ్ఎంసిలో కూడా 20 కోట్ల మొక్కలు పెట్టాలని ఒక ప్రణాళిక తయారు చేసుకున్నాం. ఈరోజు బడ్జెట్‌లో సుమారు రూ.320కోట్లు పెట్టినా, ఇంకా ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా నిధులు తీసుకోవడానికి మాకు అవకాశం ఉందని గతంలో కూడా చెప్పడం జరిగింది. అందుకొరకే హరిత హారం అనే కార్యక్రమంలో ఎక్కడా కూడా అనుకున్న దానికంటే ఇంకా ఎక్కువగా రీచ్ అవుతాం తప్ప, అందులో ఎటువంటి అనుమానం లేదు. ఆ సందేహం కూడా ఉంచుకోవలసిన అవసరం లేదని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, సుదీర్ఘమైనటువంటి పోరాటానంతరం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అనేక సవాళ్ళు, అనేక సమస్యల మధ్య ఈ రాష్ట్రం ఏర్పడింది. నిజానికి ఈ సభలో నేను సభ్యుడినే కాక, ఒక సామాన్యుడిగా మాట్లాడుకుంటే, ఒక పేద మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వాడిని. నేను ఒక ఉపాధ్యాయ కుటుంబంలో పుట్టినటువంటి వాడిని. ఈరోజు సామాన్యుడు ప్రభుత్వాన్ని గురించి ఏ రకమైన ఆలోచన చేసి, మాట్లాడుతున్నాడో, అది మాత్రమే చేసే ప్రయత్నం చేస్తాను. నిజానికి 58 సంవత్సరముల సమైక్య రాష్ట్రంలో కలిసి ఉన్నప్పుడు ఏ విధమైన పరిస్థితి ఉందో, విడిపోయిన తరువాత సమస్యలతో ఈరాష్ట్రాన్ని చేతికి ఇచ్చారు తప్ప, సంపదతో కాదు. సంపద ఉంది. ధనిక రాష్ట్రం. ధనిక రాష్ట్రం అన్నట్లుగా 14వ ఆర్థిక సంఘం కూడా చాలా స్పష్టంగా చెప్పింది. గుజరాత్ రాష్ట్రంతోపాటు, తెలంగాణ రాష్ట్రం కూడా ధనిక రాష్ట్రం అని చెప్పింది. ఇది మనం చెప్పిన మాట కాదు. ఈ మాట 14 సంవత్సరములుగా చెప్పిందే చెప్పి గొంతు పోయేటట్లు చెప్పినా కానీ, రాష్ట్రం విడిపోతున్న సందర్భంలో చేసిన గందరగోళాలు చూశాము. మీరు పేదవాళ్ళు, ఎలా పరిపాలించుకుంటారు? పరిపాలించుకోవడానికి మీ దగ్గర శక్తి, సామర్థ్యం, వ్యూహం, నాయకుడు లేరని మాట్లాడారు. ఈ 9 నెలల కాలంలోనే 4.8 నుంచి 5.3 ఆర్థికవృద్ధి రేటుకు పోవడం అంటేనే ఈ రాష్ట్రనాయకుడు ఏ విధంగా పరిపాలిస్తున్నాడో ఆ నాయకుడి నాయకత్వంలో పనిచేస్తున్న మంత్రివర్గం, సహకరిస్తున్న ప్రజానీకం చాలా స్పష్టంగా ఇది అభివృద్ధికి చిహ్నంగా కనిపిస్తున్న పరిస్థితి.

అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో ఏ ఒక్కరోజు, ఏ ఒక్క సంవత్సరం దాదాపు 58 సంవత్సరాలలో రూ.18,000కోట్లకు మించి, ఈ రాష్ట్ర బడ్జెట్‌ని ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఇంత బడ్జెట్ ఈ అంకె దాచలేదు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో స్వంతంగా ఏర్పడినటువంటి, ఆత్మాభిమానంతో ఏర్పడిన రాష్ట్రంలో ప్రజల ఆశీస్సులు, కోరికల మేరకు ఏర్పడ్డ ఈ ప్రభుత్వంలో పెద్దలైన కేసిఆర్ గారి నాయకత్వంలో గత పాక్షిక బడ్జెట్టే రూ.1,00,637 కోట్ల మొదటి బడ్జెట్ పెడితే, ఈసారి పూర్తిస్థాయి బడ్జెట్, 1,15,608 కోట్లు పెట్టడం అంటేనే ఇది పరిపుష్టితో, తెలంగాణలో ఉన్న పేద, బడుగు, బలహీన, గిరిజన, మైనారిటీ, దళిత, ట్రైబల్ వర్గాలని అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పడానికి ఈ బడ్జెట్ చూస్తేనే అర్థమయిపోతోంది. ఇంతగొప్ప బడ్జెట్ ప్రవేశపెట్టినటువంటి ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పే అవకాశాన్ని కల్పించిన మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈరాష్ట్ర ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఏర్పడ్డ క్రొత్త రాష్ట్రంలో 14 సంవత్సరములు అవిశ్రాంత పోరాటం చేసి, ఈ రాష్ట్ర ప్రజల దారిద్ర్యం పోవాలని ఆదిలాబాద్ నుండి ఆలంపూర్ వరకు కోదాడ నుంచి జహీరాబాద్ వరకు ఆయన తిరగని గ్రామం లేదు. రాష్ట్రముఖ్యమంత్రిగారికి ప్రతి గ్రామంలోను, అన్ని రంగాలలోను ఉన్న సమస్యలను అన్ని వర్గాల సమస్యలను తెలిసినటువంటి ముఖ్యమంత్రిగా వారి నేతృత్వంలో బడ్జెట్ ప్రవేశపెట్టారో పేదోళ్ళ పెద్ద బిడ్డ ఈటల రాజేందర్ గారు పెట్టారు. ఆయన గురించి ఒకసారి ఆలోచిస్తే, వారు పేదింటి బిడ్డ. అనేక కష్టనష్టాలను చూసినటువంటి వ్యక్తి. అదేకాకుండా, సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో చదివి, ముతక బియ్యం తిని, ఆ కష్టాలని చూశాడు. ఈ 50 సంవత్సరముల కాంగ్రెస్ పార్టీకి, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ప్రభుత్వాలు పెట్టిన దొడ్డు బియ్యం తిని వచ్చినటువంటి ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు ఇది. ఇన్ని కష్టాలను అనుభవించిన ఈటల రాజేందర్ గారు మంచి బడ్జెట్టే పెడతారు కదా అధ్యక్షా! ప్రజల కష్టాలను చూసినటువంటి వాళ్ళం. ప్రజల కన్నీళ్ళు, కడగండ్లు, కష్టాలను తుడవడానికి వచ్చిన ప్రభుత్వం కాబట్టి, చేసేది చెబుతుంది, చెప్పిందే చేస్తుంది ఈ ప్రభుత్వం అని చెప్పడానికి ఈబడ్జెట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెటులో ప్రథమంగా, 481మంది అమరులకు, రూ.48.10కోట్లు విడుదల చేయడమే పెద్ద నిదర్శనం.

2.00 మ. అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ యం. రంగన్న గారు 1969లో జరిగిన ఉద్యమాన్ని ఇప్పుడు జరిగిన ఉద్యమాన్ని పోల్చుతూ మాట్లాడారు. ఉద్యమాలకి పోలికలుండవు. గత ఉద్యమం పెద్దది, ఈనాటి ఉద్యమం చిన్నదని, లేదూ ఈనాటి ఉద్యమం పెద్దది, గత ఉద్యమం చిన్నదని పోల్చుకోవడమంటేనే అవమానకరం. అలా అంటే ఏ ఉద్యమాన్నైనా అవమానపరచినట్లు అవుతుంది. ఎందుకంటే 14ఏండ్లలో పడ్డ కష్టం చూశాం. ఒక్కొక్క బిడ్డ చనిపోతూ ఉంటే వారి శవాలను ఎత్తుకొని వారియొక్క తల్లిదండ్రులకు ఇచ్చిరావడం అయింది. ఆ బాధ ఉన్నవాళ్లం కాబట్టి, మీరు గత ఉద్యమాన్ని ఈ ఉద్యమాన్ని పోలిస్తే, బాధ అనిపించింది. అయినప్పటికీ ఈ ప్రభుత్వం యొక్క బాధ్యతగా గత ఉద్యమంలో ఇచ్చినటువంటి హామీ కాదు ఇది. ఎందుకంటే ఈ సమాజాన్ని నిస్పృహలోకి నెట్టద్దని, ఎటువంటి నైరాశ్యంలోకి నెట్టొద్దని ఉద్యమం జరుగుతున్నటువంటి సందర్భంలో డబ్బుల ప్రస్తావన తీసుకువచ్చినటువంటి సందర్భాలు లేవు. ఉద్యమకారులు చనిపోతున్నటువంటి సందర్భంలో అనేక రాజకీయ పార్టీలు రాజకీయం చేసేటువంటి ప్రయత్నాలు చేశాయి. డబ్బులిస్తామని చెప్పి మాట్లాడినటువంటి సందర్భాలున్నాయి. అనేక సందర్భాల్లో మాలాంటి వారిని కూడా వ్యక్తిగతంగా చాలెంజ్ చేసినటువంటి సందర్భాలున్నాయి. అయినా ఆనాడు మేము డబ్బుల గురించి మాట్లాడలేదు. మా పార్టీ అధ్యక్షులు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు కూడా ఆనాడు ప్రస్తావన తీసుకురాలేదు. కారణం ఏమిటంటే డబ్బులకు, ఉద్యమకారుడి త్యాగానికి ముడిపెట్టొద్దనే ఏకైక ఉద్దేశ్యం. కానీ ఈనాడు ఎందుకు 481మందికి ఇవ్వడం జరిగిందంటే, తప్పకుండా కుటుంబాల్ని రక్షించుకోవాల్సినటువంటి బాధ్యత ఉందని తెలియజేస్తున్నాను. ఒకవేళ సమయం లేదనుకుంటే, అధ్యక్షుల వారు అనుమతిస్తే, రేపు మళ్లీ మాట్లాడుతాను.

ఛైర్మన్ : 2015, మార్చి 14వ తేదీ ఉదయం 10 గంటలకు సభను వాయిదా వేయడం అయినది

(The House then adjourned at 02.02 p.m. to meet again at 10.00 a.m. on Saturday, the 14th March, 2015.)

*****

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and printed at the Assembly Press, Public Garden’s, Hyderabad.”**